సూర్య 19వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మంగళవారం | 18 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 28

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం త్రయోదశి ఉ.6.35, స్వాతి పూర్తి, వర్జ్యం ఉ.11.41 నుంచి 1.26 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.20 నుంచి 9.05 వరకు తిరిగి రా.10.29 నుంచి 11.19 వరకు

## సీఎం పదవికి నితీశ్ రాజీనామా

- 20న కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం
- ఐదో పర్యాయం ముఖ్యమంత్రి పీఠంపై నితీష్
- 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం

బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు నీతీశ్ సీఎం పదవికి రాజీనామా చేశారు. నవంబరు 20న నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆ రోజున నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నారు. 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం ఉందని కేంద్ర మంత్రి, హిందుస్తాన్ అవామీ మోర్చా-ఎస్ అధిపతి జితన్ రామ్ మాఝీ చెప్పారు.




6 లో

## మారకపోతే చర్యలు తప్పవు

- నా చుట్టూ తిరగకుండా నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉండండి
- తమ్ముళ్లను దారిలో పెట్టే యత్నంలో అధినేత చంద్రబాబు
- కలసి పనిచేయని వారిపై ఆగ్రహం
- 48 మంది తెదేపా ఎమ్మెల్యేలకు నోటీసులు
- శాసన సభ్యుల్లో అలజడి



పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న శాసన సభ్యులపై చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపక్రమించారు. అందరి లెక్కలు, నియోజకవర్గాల్లోని వారి వ్యవహార శైలిని నిఘా వర్గాల ద్వారా తెలుసుకున్న సీఎం కొందరి శాసన సభ్యులపై సీరియస్ గా ఉన్నారు. తన చుట్టూ తిరగకుండా నియోజకవర్గాల్లోని ప్రజలతో మమేకం కావాలని, ప్రభుత్వ విధానాలు, పద్దతులను, అమలవుతున్న పథకాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని హెచ్చరించారు. అందుకు భిన్నంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సీఎం తనయుడు, మంత్రి నారా లోకేష్ కూడా కొందరితో ముఖాముఖి చర్చించినట్టు తెలుస్తుంది. పార్టీ అండ, జెండా లేకుండా నియోజక వర్గాల్లో కొందరికి లేవని విస్పష్టంగా అయన చెప్పినట్టు సమాచారం. కలసి పనిచేయకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని లోకేష్ కూడా చెప్పడంతో శాసన సభ్యుల్లో అలజడి ప్రారంభమైంది. రోజుకో విధంగా నియోజకవర్గాల్లో చోటుచేసుకుంటున్న పరిస్థితులను గమనించిన సీఎం 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని హుకుం జారీ చేశారు.



2 లో

## 19న అన్నదాత సుఖీభవ

- పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరకి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి
- రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ఆదేశం
- రెండో విడత 5 వేలు.. పీఎం కిసాన్ 2 వేలుతో కలిపి మొత్తం 7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



2 లో

అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదు

### స్పష్టం చేసిన ఏపీ ప్రభుత్వం - కేంద్రం నుంచి మరింత సాయం

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం మొదలుపెట్టిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం పలు మలుపులు తీసుకుంటూ ఇప్పటికీ రాజకీయంగా చర్చనీయాంశమవుతూనే ఉంది. అయితే కొంతకాలంగా కార్మికులు ఉద్యమాలు చేస్తుండటంతో ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం పరోక్షంగా మాత్రమే అడుగులు వేస్తోంది.

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు




5 లో

- వరుసగా ఆరో సెషన్‌లోనూ లాభపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్లు
- 388 పాయింట్లు పెరిగి 84,950 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 26,013 వద్ద ముగిసిన నిఫ్టీ
- మిడ్‌క్యాప్ కంపెనీల త్రైమాసికం ఫలితాలతో బలపడిన ఇన్వెస్టర్ల సెంటిమెంట్

## భారత తయారీ రంగానికి ఊతం

- పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని బలోపేతం చేయాలి
- 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్‌ను ప్రారంభించిన మంత్రి
- ఏపీ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు




2 లో

తయారీ రంగ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ద్వారా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్‌ను మంత్రి ప్రారంభించారు.

## దొరికిపోతామనే భయంతో సతీష్ హత్య

- దోషులను ప్రజల ముందు నిలబెట్టాలి
- వారికి టీటీడీపై భక్తి భావం లేదు
- మంత్రి కొలుసు పార్థసారథి



2 లో

తిరుమల ఏడుకొండల వారిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తమ కష్టాలు తీరుతాయని స్వామి ఆశీస్సులు లభిస్తాయని నమ్మి భక్తులు కోట్లాది రూపాయల కానుకలను సమర్పిస్తారు. ఈ కానుకలు హిందూ ధర్మ వ్యాప్తికి, పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అందరూ భావిస్తారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు మరణ శిక్ష



6 లో

- దోషిగా తేల్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్
- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలు
- తీర్పు గురించి ఎవరు భయపడవద్దని షేక్ హసీనా సందేశం
- అయినా ఆగని హింస - దేశ వ్యాప్తంగా పలు చోట్ల ప్రభుత్వ ఆస్తులు దగ్ధం

## అంతా ఇంతే!




ఐ బొమ్మ రవికి క్రైమ్ హర్రర్ సినిమా చూపిద్దాం సార్ !

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం



- 45 మంది హైదరాబాద్ వాసులు మృతి
- ఒకే కుటుంబంలో 18 మంది దుర్మరణం
- ప్రమాదం నుంచి బయటపడ్డ ఒకే ఒక వ్యక్తి షోయబ్
- ఘటన వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్
- ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులతో సహా పలువురు దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు సంతాపం




సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటు చేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి చెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.




6 లో


## హాస్టళ్లలో ఎందుకిలా జరుగుతోంది

- వార్డెన్లు ఏం చేస్తున్నారు
- రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు
- ఇలాంటి సంఘటనలు ఇకపై జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రధాన కార్యదర్శి అసంతృప్తి
- పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




2 లో


సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు.



"రెండు విషయాలు అనంతం: విశ్వం మరియు మానవ మూర్ఖత్వం! మరియు విశ్వం గురించి నాకు ఖచ్చితంగా తెలియదు."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"పుస్తకాలు లేని గది ఆత్మ లేని శరీరం లాంటిది."
- మార్కస్ తుల్లియస్ సిసిరో



"మీరు ఎవరో ఉండండి మరియు మీకు ఏమి అనిపిస్తుందో చెప్పండి, ఎందుకంటే మనసున్న వారు పట్టించుకోరు మరియు ముఖ్యం అయిన వారు పట్టించుకోరు."
- బెర్నార్డ్ ఎం. బారుచ్

# మారకపోతే చర్యలు తప్పవు

● నా చుట్టూ తిరగకుండా నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉండండి ● తమ్ముళ్లను దారిలో పెట్టే యత్నంలో అధినేత చంద్రబాబు ● కలసి పనిచేయని వారిపై ఆగ్రహం ● 48 మంది తెదేపా ఎమ్మెల్యేలకు నోటీసులు ● శాసన సభ్యుల్లో అలజడి



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న శాసన సభ్యులపై చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపక్రమించారు. అందరి లెక్కలు, నియోజకవర్గాల్లోని వారి వ్యవహార శైలిని నిఘా వర్గాల ద్వారా తెలుసుకున్న సీఎం కొందరి శాసన సభ్యులపై సీరియస్ గా ఉన్నారు. తన చుట్టూ తిరగకుండా నియోజకవర్గాల్లోని ప్రజలతో మమేకం కావాలని, ప్రభుత్వ విధానాలు, పద్ధతులను, అమలవుతున్న పథకాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని హెచ్చరించారు. అందుకు భిన్నంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సీఎం తనయుడు, మంత్రి నారా లోకేష్ కూడా కొందరితో ముఖాముఖి చర్చించినట్టు తెలుస్తుంది. పార్టీ అండ, జెండా లేకుండా నియోజక వర్గాల్లో కొందరికి లేవని విస్పష్టంగా అయన చెప్పినట్టు సమాచారం. కలసి పనిచేయకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని లోకేష్ కూడా చెప్పడంతో శాసన సభ్యుల్లో అలజడి ప్రారంభమైంది. రోజుకో విధంగా నియోజకవర్గాల్లో చోటుచేసుకుంటున్న పరిస్థితులను గమనించిన సీఎం 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని హుకుం జారీ చేశారు. ఇది పెద్ద సంచలనంగా మారింది. తాజా సమాచారం ప్రకారం కొంతమంది ఎమ్మెల్యేలు కనీసం ప్రతినెల 1వ తేదీ ఇచ్చే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా పాల్గొనడం లేదు. మరికొందరు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి కార్యక్రమాలలో కూడా పాల్గొనడం లేదు. ఇంత తీరిక లేకుండా ఎమ్మెల్యేలు ఉన్నారా? అని సీఎం చంద్రబాబు ఘాటుగా ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఒక ప్రక్క మంగళగిరి!రాష్ట్ర తెదేపా కార్యాలయంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున సమస్యల పరిష్కారం కోసం జనం తరలిరావడం చూసి మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యేలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని సూచించినప్పటికీ ఎమ్మెల్యేలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కొంతమందికి ఇటీవల.క్లాస్ తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను చుట్టేసి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించే పనిలో తాముంటే ఎమ్మెల్యేలు నియోజకవర్గ స్థాయిలో కూడా ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తనకు చెప్పాలని కొంతమందిని మంత్రి లోకేష్ నిలదీయడం విశేషం. అయితే లోకేష్ ఇటీవల నిర్వహించిన 70వ ప్రజా దర్బార్ కార్యక్రమానికి 4.వేల మందికి పైగా ప్రజలు తరలిరావడంతో లోకేష్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లోనే సమస్యల పరిష్కారమైతే ఇక్కడ దాకా ప్రజలు ఎందుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. అయితే కాదు పార్టీ టికెట్ లేకుండా ఇండిపెండెంట్గా గెలవండి. అప్పుడు తెలుస్తుంది మీ బలం అంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యలను నిజంగా అభినందించాల్సిందే.ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు రోడ్డెక్కి విమర్శలు చేసుకుంటున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కోలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికీ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. క్రమశిక్షణ సంఘం నుంచి నివేదిక తప్పించుకున్నారు. ఈ నివేదిక సీఎం పరిశీలనలో ఉంది. ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలు, ఎంపీలకు కొత్త టాస్క్ ఇచ్చే ఆలోచనలు ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించాల్సిందే. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందే. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ప్రజల్లోనే ఉండాలని చంద్రబాబు చెబుతున్నారు. అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్న వారి జాబితాను తయారు చేశారు. దీనిలో కొంతమంది సీనియర్లు ఉండటం కూడా విశేషమే. 2029లో అసెంబ్లీ టికెట్ వస్తుందో రాదో తెలియదు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ధోరణిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు అధిష్టాన వర్గం దగ్గర సమాచారం కూడా ఉంది. ఎమ్మెల్యేల తీరుపై ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు కోపం కట్టలు తెంచుకుంది. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా నడుచుకుంటున్న వారి జాబితాను తయారు చేశారు. ఇందులో 48 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వ వ్యవహారాలను సరిగా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, పెన్షన్ల అందజేత సమయంలో ఎమ్మెల్యేలు దూరంగా ఉండటాన్ని సీఎం సీరియసుగా తీసుకున్నట్లు చెబుతున్నారు. శనివారం టీడీపీ కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు పార్టీ సీనియర్లతో సమావేశమయ్యారు. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీతోనూ చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై చంద్రబాబు సమీక్షించారు. తన ఆదేశాలతోపాటు పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి వారి వివరణ తీసుకోవాలని ఆదేశించారు. పార్టీ పనులకన్నా ఇతర వ్యవహారాలలో ఎమ్మెల్యేలు బిజీగా ఉండటంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యవహారాలు, పార్టీ పనులను వెనక్కి పెట్టిన ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్ అయ్యారు. పేదల సేవలో భాగంగా ఫించన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాల్సిందేనని సీఎం హుకుం జారీ చేశారు. పెన్షన్ల పంపిణీలో పాల్గొనని ఎమ్మెల్యేలకు నోటీసులిచ్చి వివరణ తీసుకున్న తర్వాత చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోనని హెచ్చరించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు భాగస్వామ్యం కవాలని సూచించారు. ఎమ్మెల్యే నచ్చిన వారినే కాకుండా పార్టీకి సిన్సియర్ గా సేవలు అందించిన కార్యకర్తలను కూడా కలుపుకుని వెళ్లాలని సీఎం ఆదేశించారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏ నియోజకవర్గంలో అయినా గ్రీవెన్స్ నిర్వహించకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వివరణ తీసుకోవాలని సూచించారు.


# 19న 'అన్నదాత సుఖీభవ'

● పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం ● అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి ● రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ఆదేశం ● రెండో విడత 5 వేలు.. పీఎం కిసాన్ 2 వేలుతో కలిపి మొత్తం 7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ● అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచనలు అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతు కూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. %ఫీఆగా% ఇక యాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సమ్మయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యుటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్ రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధుల విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుకు సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి" అని తెలిపారు. తొలి విడతలో ఆయుకాని రైతులు నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదు కానివి, అర్హత ఉన్నప్పటికీ అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. రింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# హాస్టళ్లలో ఎందుకిలా జరుగుతోంది



● వార్డెన్లు ఏం చేస్తున్నారు ● రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు ● ఇలాంటి సంఘటనలు ఇకపై జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు ● సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రధాన కార్యదర్శి అసంతృప్తి ● పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం పబ్లిక్ హెల్త్ సెషన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శుచికరమైన భోజనం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరు? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు. నీటి పరీక్షలు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. హాస్టళ్ల పనితీరు ఇలాగే ఉంటే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హాస్టళ్ల పనితీరు మెరుగుపడాలని, స్వచ్ఛంద నిధులతో అన్ని హాస్టళ్లలో ఎక్కడా కూడా మరుగుదొడ్లు, బాత్‌రూములు కొరత అనేదే లేకుండా చూడాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలన్నారు.

**డేటాలేక్ పూర్తికావడంపై సంతృప్తి :** ఆర్టీజీఎస్‌లో నిర్మిత గడువులోపే డేటా లేక్ పనులు పూర్తి చేయడంపై విజయానంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలుంటాయని, శాఖల పనితీరు మరింత సులభతరమవుతుందన్నారు. పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సమీక్షించారు. ప్రభుత్వ శాఖలు ఓవరాల్‌గా బాగానే కొన్ని శాఖలు ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరముందన్నారు. ఏపీ జిల్లాల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏపీ అంశాల్లో సంతృప్తి శాతం తక్కువ ఉంది చూసి, దానికిగల కారణాలను విశ్లేషించి సంతృప్తి శాతం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సెక్రటరీ మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత తయారీ రంగానికి ఊతం

● పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని బలోపేతం చేయాలి ● 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్‌ను ప్రారంభించిన మంత్రి ● ఏపీ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తయారీ రంగ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత %ఆ% సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో భారత పరిశ్రమ సమాఖ్య ద్వారా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవల రంగంలో సంప్రదాయంగా బలంగా ఉన్న భారతదేశం ఇప్పుడు ప్రపంచ తయారీ విలువల గొలుసుకట్టులో తన ఉనికిని విస్తరించాలని నొక్కి చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రజాస్వామ్య వినియోగదారు మార్కెట్‌లో ఒకటి అని మంత్రి పేర్కొన్నారు. "పరిశ్రమ భారత్‌లోని వినియోగదారుల అవసరాలను తీర్చగలిగితే, అది స్వయంచాలకంగా ప్రపంచానికి సేవ చేయడానికి ఒక వేదికను పొందినట్లేనని అన్నారు. ఎంఎస్ఎంఈలు చిన్న స్థాయి నుండి మధ్య స్థాయికి, చివరికి పెద్ద సంస్థలుగా ఎదగడానికి వీలుగా ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే మా లక్ష్యం" అని ఆయన తెలిపారు.

**కీలక సహకార రంగాలపై దృష్టి**

ఎంఎస్ఎంఈ వృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించడానికి ప్రభుత్వ సంస్థలతో మరింత సన్నిహితంగా పని చేయాలని మంత్రి సీఐఐని కోరారు. ముఖ్యంగా, భారతీయ ఉత్పత్తుల ప్రపంచ మార్కెట్లలో ఆమోదం పొందడానికి ప్రమాణీకరణ మరియు ధృవీకరణ పై దృష్టి పెట్టాలని, దేశవ్యాప్తంగా మరిన్ని టెస్టింగ్ మరియు ధృవీకరణ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని, అలాగే అంతర్జాతీయ అనుసరణ ప్రమాణాలపై పరిశ్రమకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రపంచ అవకాశాలను అనుసంధానం ఉత్పత్తి ప్రమాణాలను సమన్వయం చేయడం వలన భారతదేశ ఎగుమతి పోటీతత్వం గణనీయంగా పెరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు. "ఎక్సిమ్ - స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు), ప్రపంచ మార్కెట్ లభ్యత అవకాశాల నుండి భారతీయ ఎంఎస్ఎంఈలు గరిష్ట ప్రయోజనం పొందేలా మార్గనిర్దేశం చేయాలి" అని ఆయన అన్నారు.


**సాంకేతికత మరియు ప్రపంచ అనుసంధానం**

ముఖ్యంగా కృత్రిమ మేధస్సు లో వేగంగా జరుగుతున్న సాంకేతిక పురోగతిని హైలైట్ చేస్తూ, కొత్త సాంకేతికతలు గ్లోబల్ ఇంటిగ్రేషన్‌ను మునుపెన్నడూ లేనంతగా అందుబాటులోకి తెస్తున్నాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. "ప్రపంచం చిన్నదై, మరింత అనుసంధా నించబడింది, భారతీయ వ్యవస్థాపకులను ప్రపంచ అవకాశాలతో అనుసంధానించడానికి ఎంఎస్ఎంఈలు సాంకేతికతను వినియోగించుకోవాలి," అని ఆయన అన్నారు. మరింత లోతైన సహకారం కోసం పిలుపునిస్తూ మంత్రి ఇలా అన్నారు: "భారతదేశ ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడానికి, దేశీయ సామర్థ్యాలను విస్తరించడానికి, ప్రపంచ విలువల గొలుసుకట్టును నిర్మించడానికి ప్రభుత్వంతో కలిసి మరింత సన్నిహితంగా పని చేయాలని నేను సీఐఐని అభ్యర్థిస్తున్నానని తెలియజేశారు. మనం కలిసి భారత పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించవచ్చని అన్నారు.

**సమ్మిట్ వివరాలు**

సీఐఐ 22వ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్ 2025ను నవంబర్ 17, సోమవారం నాడు న్యూఢిల్లీలోని ది లలిత్ హోటల్‌లో "స్థానిక నుండి ప్రపంచానికి: ఎంఎస్ఎంఈలను స్థిరమైన విలువ గొలుసుకట్టులోకి చేర్చడం"అనే థీమ్‌తో నిర్వహించింది. ఈ సమ్మిట్‌లో డిజిటలైజేషన్, ఆటోమేషన్, ఏఐ, స్మార్ట్ ఫైనాన్సింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్, గ్రీన్ ట్రాన్సిషన్ మరియు మహిళా నేతృత్వంలోని ఎంఎస్ఎంఈల సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం వంటి ప్రభావవంతమైన సెషన్లు జరిగాయి. కేంద్ర హైకమిషన్ ఇన్ ఇండియా మంత్రి (కమర్షియల్) ఎడ్ జాగర్, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈఓ %ఆ% ఎండీ రజత్ కుమార్ సైనీ, సీఐఐ నేషనల్ ఎంఎస్ఎంఈ కౌన్సిల్ ఛైర్మన్ %ఆ% రాజ్ రతన్ గ్లోబల్ వైర్ లిమిటెడ్ సీఎండీ సునీల్ చోర్డియా, సీఐఐ నేషనల్ ఎంఎస్ఎంఈ కౌన్సిల్ కో-ఛైర్మన్ %ఆ% పోన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ ఎం పొన్నుస్వామి వంటి పలువురు ప్రముఖులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం మొదలుపెట్టిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం పలు మలుపులు తీసుకుంటూ ఇప్పటికీ రాజకీయంగా చర్చనీయాంశమవుతూనే ఉంది. అయితే కొంతకాలంగా కార్మికులు ఉద్యమాలు చేస్తుండటంతో ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం పరోక్షంగా మాత్రమే అడుగులు వేస్తోంది. కానీ తాజాగా వైజాగ్ లో సీఐఐ సదస్సు సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియా ప్రశ్నలకు సమాధానం ఇచ్చే విషయంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీంతో విపక్ష వైసీపీ రంగంలోకి దిగిపోయింది. ఉద్యోగులు తాము తీసుకుంటున్న వేతనాలకు న్యాయం చేయడం లేదని, ప్లాంట్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత వారిదేనంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దీంతో వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు మాటల్ని వైసీపీ వక్రీకరిస్తోందంటూ నిన్న వివరణ ఇచ్చారు. అయినా ఈ వివాదం చల్లారకపోవడంతో ఇవాళ నేరుగా ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యల నేపథ్యంలో తమ స్టాండ్ ఏంటో తేల్చేసింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో నెలకొన్న అపోహల నేపథ్యంలో ఏపీ సర్కార్ ఇవాళ కీలక ప్రకటన చేసింది. ఇందులో స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడం లేదని స్పష్టం చేసింది. స్టీల్ ప్లాంట్ ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని తెలిపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని పేర్కొంది. తద్వారా స్టీల్ ప్లాంట్ కు మరింత సాయం అందిస్తామని క్లారిటీ ఇచ్చింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ 17 నెలల్లో వైజాగ్ స్టీల్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రూ.15వేల కోట్ల సాయం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకి ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు వైజాగ్ స్టీల్ కు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. అలాగే ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్ ను సైతం ఈ 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు వెల్లడించింది.

## వణికిస్తున్న చలి వర్షం తోడు

### వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో చలి విపరీతంగా పెరిగింది. సాయంత్రం నుంచి ఉదయం 8 గంటల వరకు వీస్తున్న చలిగాలులతో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో గత రాత్రి అత్యల్పంగా 7.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రం సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో కనిష్ట ఉష్ణోగ్రత 9.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లో రానున్న రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అన్నారు. మరోవైపు బంగాళాఖాతం మీద వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన వ్యవస్థలు తెలుగు రాష్ట్రాలను మరోసారి ప్రభావితం చేస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే రెండు రోజులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఎక్కువగా ఏపీ పై ప్రభావం ఉండనుంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించిందని అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థ పశ్చిమ వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతుండటంతో వర్షాల మరింత విస్తరించనున్నాయని అంచనా వేశారు. రాగల రెండు రోజుల పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అన్నారు.

## టీడీపీలోకి బిజెపి ఎమ్మెల్యే?



శ్రీకాకుళం : ఆ సెగ్మెంట్ టీడీపీకి కంచుకోట.. ఎందరో ఉద్దండులైన నేతలను అసెంబ్లీకి పంపిన చరిత్ర. అలాంటి నియోజకవర్గంలో ఇప్పుడు టీడీపీకి నాయకత్వ లేమి తాండవిస్తోంది. ఇన్‌చార్జి కూడా లేకపోవడంతో క్యాడర్ అసంతృప్తితో రగిలిపోతోంది. అయితే, ఇదంతా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆడిన రాజకీయ చదరంగంలోని వ్యూహమేనని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని తీవ్ర వర్గపోరుకు చెక్ పెట్టి, పార్టీ మనుగడను కాపాడుకోవడానికి చంద్రబాబు ఎలా కొత్త పంథాను అనుసరిస్తున్నారు? మిత్రపక్షం బీజేపీ ఎమ్మెల్యేను టీడీపీలోకి ఆహ్వానించే ఆలోచన వెనుక ఉన్న అంతర్గత వ్యూహం ఏంటి? లెట్స్ వాచ్ దిస్.

**టీడీపీకి కంచుకోటగా ఎచ్చెర్ల**

శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం%ఆ% తెలుగుదేశం పార్టీకి కేవలం ఒక స్థానం కాదు, అదొక కంచుకోట. కళా వెంకట్రావు, ప్రతిభాభారతి వంటి సీనియర్ నేతలు ఇక్కడి నుంచే పలుమార్లు అసెంబ్లీకి వెళ్లారు. అలాంటి చరిత్ర ఉన్న ఈ స్థానం ఇప్పుడు సరైన నాయకత్వం లేక కొట్టుమిట్టాడుతోంది. నియోజకవర్గానికి కనీసం ఇన్‌చార్జి కూడా లేకపోవడంతో, క్షేత్రస్థాయిలోని టీడీపీ క్యాడర్ తీవ్ర అసంతృప్తికి లోనవుతోంది. అయితే, ఈ సంక్షోభం వెనుక చంద్రబాబు ఒక సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తున్నారని తెలుగు తమ్ముళ్లు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.


**వర్గపోరును నివారించే ఉద్దేశంతో బీజేపీకి కేటాయింపు**

ఎచ్చెర్లలో టీడీపీ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య వర్గ పోరు. 2024 ఎన్నికలకు ముందు నుంచే ఈ వర్గ పోరు నడిచింది. దాని కారణంగానే చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు వేశారని స్థానికంగా చర్చ నడుస్తోంది. ప్రధానంగా, కళా వెంకట్రావు వర్గం, కలిశెట్టి అప్పలనాయుడు వర్గం టికెట్ కోసం పోటీ పడ్డారు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గం సహకరించదని చంద్రబాబు భావించారు. అందుకే, బలమైన నియోజకవర్గమైనా సరే, వర్గపోరును నివారించే ఉద్దేశంతో ఆ స్థానాన్ని మిత్రపక్షమైన బీజేపీకి కేటాయించారు. బీజేపీ నుంచి పోటీ చేసిన ఈశ్వరరావు సునాయాసంగా గెలుపొందారు.

**క్యాడర్‌ను నడిపించే నాయకుడి కోసం వెతుకులాట**

ప్రస్తుతం కళా వెంకట్రావు చీపురుపల్లి ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం ఎంపీగా తమతమ పదవుల్లో బిజీగా ఉన్నారు. అయితే, నియోజకవర్గంలో వీరి రెండు వర్గాలకు చెందిన క్యాడర్ బలంగానే ఉన్నా, వారిని నడిపించే నాయకుడు లేక పార్టీ కార్యక్రమాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు ఇన్‌చార్జిని నియమించడానికి ఆసక్తి చూపించడం లేదు. రెండు వర్గాలకు చెందినవారిలో ఎవరిని ఇన్‌చార్జిగా నియమించినా మరో వర్గం సహకరించే అవకాశం లేదు. ఒకవేళ కొత్త వ్యక్తిని తెరపైకి తీసుకొస్తే 'మూడు ముక్కలాట' పరిస్థితి తయారవుతుందని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సంక్లిష్ట సమయంలోనే చంద్రబాబు తనదైన రాజకీయ ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే ఈశ్వరరావు సైతం తన రాజకీయ ప్రస్థానాన్ని టీడీపీ నుంచే మొదలుపెట్టారు. దీనికి తోడు ఎమ్మెల్యే సామాజిక వర్గం, చంద్రబాబు సామాజిక వర్గం ఒకటే కావడం వ్యూహాత్మక అంశంగా మారుతోంది.భవిష్యత్తులో ఈశ్వరరావుతోనే ఎచ్చెర్ల రాజకీయం నడిపించాలని చంద్రబాబు యోచిస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అవసరమైతే ఆయనకు టీడీపీ కండువా కప్పే ఆలోచన కూడా ఉందని తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.

**తమవైపు తిప్పుకునే వ్యూహం :** చంద్రబాబు స్వయంగా ఒకటిరెండుసార్లు ఎమ్మెల్యేపై ప్రశంసలు కురిపించారు. 2029లో కూడా ఈశ్వరరావు ఎమ్మెల్యే కావాలని అన్ని వర్గాలను కలుపుకుపోవాలని ఆ వేదిక పైనుంచే చెప్పడం ద్వారా, వచ్చే ఎన్నికల్లో ఎచ్చెర్ల టికెట్ దాదాపు ఆయనకే అనే స్పష్టమైన సంకేతం ఇచ్చారు. చంద్రబాబు తన చతురతతో వర్గపోరుకు చెక్ పెట్టి, గెలిచే అభ్యర్థిని సిద్ధం చేసుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారని టాక్. వర్గపోరు కారణంగా ఆ స్థానంలో పోటీకి దూరంగా ఉన్న టీడీపీ%ఆ% ఆ స్థానంలో సునాయాసంగా గెలిచిన ఎమ్మెల్యేను తమవైపు తిప్పుకునే ఈ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుంది? వర్గపోరుకు ఇది పూర్తిగా అరికట్టగలదా? అనేది చూద్దాం.



"మీరు నిద్రపోలేనప్పుడు మీరు ప్రేమలో ఉన్నారని మీకు తెలుస్తుంది ఎందుకంటే వాస్తవికత చివరకు మీ కలల కంటే మెరుగ్గా ఉంటుంది."
- డాక్టర్ స్యూస్



"మీరు ఒక్కసారి మాత్రమే జీవిస్తారు, కానీ మీరు దానిని సరిగ్గా చేస్తే, ఒక్కసారి సరిపోతుంది."
- మే వెస్ట్



"ఒక వ్యక్తి ఎలా ఉంటాడో మీరు తెలుసుకోవాలనుకుంటే, అతను తన సమాన వ్యక్తులతో కాకుండా తన తక్కువ వ్యక్తులతో ఎలా ప్రవర్తిస్తాడో బాగా పరిశీలించండి."
- జె.కె. రౌలింగ్

# దొరికిపోతామనే భయంతో సతీష్‌ని హత్య చేశారు

**● దోషులను ప్రజల ముందు నిలబెట్టాలి ● వారికి టీటీడీపై భక్తి భావం లేదు మంత్రి కొలుసు పార్థసారథి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల ఏడుకొండల వారిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తమ కష్టాలు తీరుతాయని స్వామి ఆశీస్సులు లభిస్తాయని నమ్మి భక్తులు కోట్లాది రూపాయల కానుకలను సమర్పిస్తారు. ఈ కానుకలు హిందూ ధర్మ వ్యాప్తికి, పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అందరూ భావిస్తారు. అయితే ఈ పవిత్ర క్షేత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కుట్రలు, దోపిడీ ప్రయత్నాలు భక్తులను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని పేర్కొన్నారు. గత పాలకుల నీచమైన పద్ధతులపై బాధ కలిగిందని తెలియజేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీటీడీలోని పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆశ్చర్యకరంగా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై 2023, ఏప్రిల్ 29 రాత్రి 11 గంటలకు నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 19/2023 కింద సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు అయినట్లు తెలిపారు. వందల కోట్ల చోరీ కేసు విషయంలో చిన్న దొంగతనాలకు కూడా పెద్ద సెక్షన్లు వేసే ప్రభుత్వం, ఈ భారీ కేసులో తగిన సెక్షన్లు నమోదు చేయకుండా వ్యవహరించడం కేసును దర్యాప్తు చేసిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ చర్యగా కాకుండా, దోపిడీ ముఠా పనిగా ఉందని ప్రశ్నించారు. సాధారణంగా చిన్న కేసుల్లో కూడా ఛార్జిషీట్ దాఖలు చేయడానికి నెలలు సమయం తీసుకునే పోలీస్ శాఖ, ఈ వంద కోట్ల ఫారిన్ కరెన్సీ చోరీ కేసులో కేవలం నెల రోజుల్లోనే (ఏప్రిల్ 29న కేసు ఫైల్ అయితే, మే 31న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ వేయడాన్ని ప్రశ్నించారు. ఇంత వేగంగా ఛార్జిషీట్ వేయడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయో ఆలోచించాలని కోరారు. అంతేకాకుండా 2023 జూన్ 1న ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టుకు వెళ్లి ఈ కేసును రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలకు, కానుకలకు సంబంధించిన కేసును రాజీ చేసుకోవడానికి సతీష్ కుమార్ లేదా వైసీపి నాయకులు ఎవరు అని మీరు ప్రశ్నించారు. ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ.14.5 కోట్లు విలువ చేసే ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లుగా చూపించి రూ.100 కోట్ల దోపిడీని మాఫీ చేయడానికి ప్రయత్నించారు. దీని వెనుక ఉన్న తతంగాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. విజిలెన్స్ రిపోర్టు కూడా ఉన్నత అధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీ చేసుకున్నారని చెప్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో వివేకానంద రెడ్డి కేసులో జరిగినట్లుగానే ఈ మరణాన్ని కూడా గుండెపోటు,ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని ఇది కూడా వాస్తవమే అని అన్నారు. సతీష్ కుమార్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్ రెడ్డి పోలీసుల కంటే ముందే ఇది ఆత్మహత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అంత ఉత్సాహం ఎందుకు చూపిస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. నాటి టీటీడీ చైర్మన్గా ఉన్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడటం, ఆయన చైర్మన్ అయిన నెల రోజుల్లోనే ఈ రాజీ వ్యవహారాలు జరగడంపై లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును వందల కోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన కేసుగా పరిగణించి




లోతుగా దర్యాప్తు జరిపి, దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. రాజీ చేసుకున్న తీరు ఛార్జిషీట్ దాఖలు చేసిన విధానంపై విచారణ జరగాలని కోరారు. గతంలో పరిటాల హత్య కేసులోనూ, వివేకానంద రెడ్డి హత్య కేసులోనూ సాక్షులు చనిపోయారని ఇప్పుడు పరకామణి కేసులో కూడా సాక్షులు చనిపోతారేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైఎస్ఆర్సీపీ నేతలు ఇప్పుడు ఈ కేసులో సీబీఐ దర్యాప్తును కోరడం వెనుక కారణాలు ఏమిటని, వాస్తవాలు బయటకు రాకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం తప్పకుండా ఈ దోషులందరినీ బయటపెడుతుందని తెలిపారు. నెయ్యి వ్యవహారం, పరకామణి వ్యవహారం వంటి అనేక విషయాలను చూస్తే గత ప్రభుత్వంలోని వారికి తిరుమల పట్ల నమ్మకం, గౌరవం, భక్తిభావాలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతుందన్నారు. వారికి టీటీడీ మీద భక్తిభావం లేకపోవడం కూడా ఇటువంటి దారుణాలకు ఒక కారణన్నారు. ఈకేసులో దోషులు ఎంతటి వారైనా సరే వారిని వదలకుండా ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటుదని తెలిపారు.

# ఉమ్రా యాత్రలో విషాదం దురదృష్టకరం

**ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పై ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పవిత్ర ఉమ్రా యాత్ర లో భాగంగా, సౌది అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి. మీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడంవల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటన లో హైదరాబాద్ తో పాటు,పలు తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వైద్యులు రోజుకు ఎంత మంది రోగులకు చికిత్స అందిస్తున్నారు?

**● విధుల్లో అలక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు ఉండాలి**
**● బాగా పనిచేసే వారిని ప్రోత్సహించే విధానాన్ని ప్రవేశపెట్టాలి**
**● ఉన్నతాధికారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు ● అసుపత్రుల పనితీరుపై సచివాలయంలో మంత్రి సుదీర్ఘ సమీక్ష**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : వైద్యులు ప్రతిరోజూ ఎంతమంది రోగులకు వైద్యం అందిస్తున్నారో పరిశీలించి మదింపు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారుల్ని అదేశించారు. రోగులకు సేవలు అందించడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వైద్యులు, ఇతర పారా మెడికల్ సిబ్బంది విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దని స్పష్టంచేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలపాటు ప్రభుత్వాసుపత్రులు, వైద్యుల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ అసుపత్రుల్లో వైద్యులు ఉండడంలేదని తన దృష్టికి నిత్యం వస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ పరిస్థితులు బోధనాసుపత్రులు, జిల్లా, సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. ఇలాగైతే రోగులకు మెరుగైన వైద్య సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. వైద్యులు ప్రతిరోజూ విధుల నిర్వహణలో భాగంగా ఎంతమంది రోగులను ఓపీ చూస్తున్నారో గమనించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.

**ఉత్తమ వైద్యులు, సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించాలి**

విధుల నిర్వహణలో స్ఫూర్తిగా నిలిచే వైద్యులు, ఇతర సిబ్బందిని నెలవారీగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్ యస్) విధానం అమలు చేస్తుండగా కొందరు తప్పుడు పద్ధతులు అనుసరించి విధులకు దూరంగా ఉంటున్నారన్నారు. సంజాయిషీ నోటీ సులు జాగీచేస్తున్నా ఇంకా మార్పు కనిపించడంలేదన్నారు. బాగా పనిచేసే వారిని గుర్తిస్తూ, పని చేయని వారిపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు.

**బోధనాసుపత్రులో అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదు**

భోధనాసుపత్రుల్లో పనిచేసే అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ఆసుపత్రుల్లోనే ఉండి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన వీరి విధుల నిర్వహణ సక్రమంగా లేదన్నారు. వీరి రోజువారి పనితీరును కూడా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం వైద్యులుగా పనిచేస్తూ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులు చేసిన వాలెంత మంది ఉన్నారని అధికారులను అడిగారు. బోధనాసుపత్రులు సూపరింటెండెంట్లు ఇతర కీలక హెూదాల్లో ఉన్న జాబ్ చార్టు కూడా పరిశీలించాలన్నారు.

**ఐపి కోసం చేరేవారికి ఓపీ కింద వివరాల నమోదు ఎందుకు?**

అసుపత్రుల్లో ఐపి కింద చేరే వారు ఓపీ కింద కూడా పేర్లు నమోదు చేసుకోవడం ఎందుకు సమయం వృధా కాదా? అని ప్రశ్నించారు. దీనిపై పరిశీలన జరిపి, సరైన నిర్ణయాన్ని తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అభా ఐడీల ద్వారా రోగులకు చికిత్స జరిగేలా చూడాలని పేర్కొన్నారు. దీనివల్ల వైద్య సేవల తీరుపై మరింత స్పష్టత వస్తుందన్నారు.

**ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే క్యాన్సర్ చికిత్స వివరాలు రిజిస్ట్రీలో నమోదు కావాలి**

క్యాన్సర్ వ్యాధులకు అందించే చికిత్స వివరాలు సైతం ప్రైవేటు ఆసుపత్రులు నోటిఫైబుల్ రిజిస్ట్రీ ద్వారా వెల్లడించాలన్నారు. అయితే ఇది ఆచరణలో జరగడంలేదన్నారు. ఈ విషయంలోనూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.యస్. గిరీశా, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి

**● సీఐఐతో నవ్యాంధ్రకు నూతన శకం ఆరంభం ● ఫలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మంత్రి నారా లోకేష్ కృషి... ● రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ● విశాఖ కేంద్రంగా వరాల వాన... ఐటీ సెక్టార్‌కు కొత్త ఊపిరి ● సీఐఐ సమ్మిట్ సక్సెస్ .. పెట్టుబడిదారులకు స్వర్గధామం ఆంధ్ర ప్రదేశ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విజయవంతంగా పూర్తైన విశాఖ సమ్మిట్ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్గా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ చేపట్టిన వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. గత ఐదేళ్లలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయని అన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ.3.65 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తొలి రోజు ఒక్కరోజే ?8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోదవడం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని అచ్చెన్నాయుడు గారు అన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండారాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఘన అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. "సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారతదేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుంది," అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం

**● లంబసింగి, తాజంగిలో ట్రయల్ రన్ ● విజయవంతం అయితే అక్కడే ఏర్పాటు చేసే యోచన**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కారవాన్ టూరిజం ప్రోత్సహిస్తోంది. అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం, కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ రన్‌లో భాగంగా హైదరాబాద్ నుంచి ఆదివారం లంబసింగికి కారవాన్ వాహనం చేరుకుంది. కారవాన్ ట్రయల్ రన్ సక్సెస్ అయితే భవిష్యత్తులో లంబసింగి, తాజంగిలో వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధి కోసం సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. హెూంస్టేలు, కారవాన్లు వంటి వినూత్న విధానాల ద్వారా సందర్శకులను కట్టిపడేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే హెూంస్టేలు, కారవాన్ టూరిజాన్ని అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు . హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ కారవాన్ ఆదివారం లంబసింగి చేరుకుంది. ఈ కారవాన్ వాహనంలో మూడు కుటుంబాలు ఉండేలా ఏర్పాట్లు చేశారు. అన్ని సౌకర్యాలు కల్పించారు. ట్రయల్ రన్‌లో భాగంగా కారవాన్ వాహనాన్ని హరిత రిసార్టు అధికారులు పరిశీలించారు. అలాగే అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజానికి ఉన్న అవకాశాలు, ప్రదేశాలు, వనరులను కారవాన్ నిర్వాహకులకు వివరించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతమైతే.. వచ్చే రోజుల్లో ఇలాంటి వాహనాలను లంబసింగి, తాజంగిలోనూ అందుబాటులోకి తేనున్నారు.మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లంబసింగి, తాజంగి ప్రాంతాల్లో కారవాన్ టూరిజ ప్రాజెక్టులు అమలుచేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతాల్లో అవసరమైన ప్రదేశాలను కూడా ఇప్పటికే ఎంపిక చేశారు. రెవెన్యూశాఖ కూడా అవసరమైన స్థలాలను గుర్తించారు. మరోవైపు కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రైవేట్ ఆపరేటర్లకు ప్రోత్సాహకాలు కూడా అందించనుంది. 2029 నాటికి ఏపీలో



150 కారవాన్ వాహనాలు, 25 వరకూ కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా కారవాన్ పాలసీని కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఏపీలో రిజిస్ట్రేషన్ చేసుకునేకారవాన్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపుకూడా ఇవ్వనున్నారు.

# రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు

**● లబ్ధిదారులకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్లనూ నాశనం చేశారు ● 25 ఏళ్లు వెనక్కెళ్లిన ఆంధ్రాను పునర్నిర్మిస్తున్నాం ● మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ**




అద్దంకి: అభివృద్ధి చేస్తారని నమ్మిన ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మిగిల్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణతో కలిసి అద్దంకిలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ద్వారకా నగర్ లో రూ.4.60 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అద్దంకి టౌన్ మొండితోక పాలెంలో రూ.7.25 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువలను మంత్రులు ప్రారంభించారు. అదే విధంగా అద్దంకి టౌన్ లోని పసుమర్తి పాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అద్దంకి జూనియర్ కళాశాలలో రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత అదే కళాశాలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నెడ్ క్యాప్, అసిస్ట్ సేవా సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి కుమార్ లు విద్యార్థులకు అందించారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ఆరోపించారు. పేదలకు అందించాల్సిన టిడ్కో ఇళ్లపైనా పగబట్టాడని వాపోయారు. 90 శాతం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన వేలాది టిడ్కో ఇళ్లను కూడా వారికి అందించకుండా నాశనం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. వీటిని మళ్లా పునరుద్ధరించడానికి రూ.50 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వ దెబ్బతో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లా పునర్నిమిస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రజల మంచిని కోరే కూటమి ప్రభుత్వం వచ్చిందని చెప్పారు. లిఅద్దంకి అభివృద్ధికి మంత్రి నారాయణ బాసట...లి అద్దంకి అభివృద్ధికి మున్సిపల్ మంత్రి నారాయణ అన్ని విధాలా సహకరిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించడంలో పూర్తి సహకారం అందించినట్లు స్పష్టం చేశారు. అవసరమైతే ఇంకా ఇస్తామని హామీ ఇచ్చారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. స్వయంగా స్కూల్స్ ఉన్న మంత్రి నారాయణ, ప్రభుత్వ పాఠశాలలను దత్తతకు తీసుకుని వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం గొప్ప విషయం అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో అద్దంకిలో విద్యుత్ కష్టాలు, లో ఓల్టేజ్ సమస్యలు ఉండవన్నారు. అద్దంకి పరిధిలోనే సుమారు 1800 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 60 విద్యార్థులకు పది రోజుల్లో ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నూతన బైపాస్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అదే విధంగా చెరువుకట్ట అభివృద్ధి చేస్తామని చెప్పారు. చెరువుకట్ట నిర్వాసితులకు ఒక్కొక్కరికీ రెండు సెంట్ల స్థలానికి సంబంధించిన పట్టాలు అందించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. లిఅద్దంకి తాగునీటి పరిష్కారానికి రూ.110 కోట్లు - మంత్రి నారాయణలి అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా



పరిష్కరించడానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ ప్రకటించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా అద్దంకి చెరువు అభివృద్ధికి కూడా రూ.6 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బైపాస్ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్త కుప్పల్ని తొలగించామని, త్వరలోనే అన్నింటినీ తొలగిస్తామని ప్రకటించారు. పేద ప్రజల కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పల్నాడులో రైల్వే సమస్యలను పరిష్కరించండి

**● సౌత్ సెంట్రల్ రైల్వే జిఎంను కోరిన టీడీపీ ఫ్లోర్ లీడర్ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ● సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం**


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా పరిధిలోని పలు రైల్వే సమస్యలను పరిష్కారించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు సోమవారం కోరారు. సికింద్రాబాద్ లో జిఎం ను కలసి ఎంపీ లావు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా కొన్ని అంశాలను ప్రస్తావించారు..పెదకూరపాడులోని ఎల్ సి నెం.27, సత్తెనపల్లిలోని ఎల్ సి నెం.40, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు వద్ద ఎల్ సి నెం. 81 వద్ద మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) నిర్మాణానికి టెండర్లు త్వరగా పిలిచి, ప్రాజెక్ట్ లను పట్టాలెక్కించాలని కోరారు. బెల్లంకొండలోని ఎల్ సి నెం.53 వద్ద ఆర్ఓబి ని మంజూరు చేయాలని



కోరారు.గిరిజవోలు , మేరికపూడి గ్రామాల మధ్య ఉన్న ఎల్ సి నెం.గేట్ 294 ను ప్రస్తుత స్థానం నుండి 150 మీటర్లు ప్రక్కకు తరలించాలని అభ్యర్థించారు. దీంతోపాటు మాచర్ల రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ఫుట్పాత్ నిర్మాణం చేయాలని, కాలువ నిర్మాణం, ఆర్అండ్ బి రోడ్ నుండి మాచర్ల రైల్వే స్టేషన్ వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు నిర్వహించాలని కోరారు. గురజాల, రెంటచింతల రైల్వే స్టేషన్లలో ప్రాథమిక సౌకర్యాలు, మాచెర్ల-విజయవాడ మెము రైల్ (నెం.67228)కు అదనపు కోచ్లను ఏర్పాటు చేయాలని కోరారు. పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ వద్ద రైలు నెం.12795/12796 (ఎంప్లాయిస్ రైలు), రైలు నం.17221/17222 ఎల్ టి టి ఎక్స్ప్రెస్, భవనగర్ ఎక్స్ ప్రెస్ (రైల్ నెం.12755/12756) లకు స్టాపేజ్ ఇవ్వాలని..పెదకూరపాడు రైల్వే స్టేషన్ లో పల్నాడు ఎక్స్ ప్రెస్ (ట్రైన్ నెం. 12747/12748) కు, డెల్టా ఎక్స్ప్రెస్ (రైలు నెం.17645/17646)కు స్టాపేజ్ ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారుపల్నాడు ప్రాంతంలో ఆలస్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే రైల్వే ప్రయాణీకులకు భద్రత సౌకర్యాలు పటిష్టం చేయాలని కోరారు. పెరేచర్ల రైల్వే స్టేషన్లో రైలు.నెం 17254 ఔరంగాబాద్ - గుంటూరు రైల్ ను ఆపాలని అభ్యర్థించారు.గుంటూరు - సికింద్రాబాద్ ఎక్స్ప్రెస్ (నెం.12705/76) పేరును అనవేమ ఎక్స్ప్రెస్ రైలుగా మార్చడం విషయంపై అభ్యర్థించారు. పల్నాడు జిల్లా ప్రజలను ప్రభావితం చేస్తున్న కీలకమైన ఈ రైల్వే సంబంధిత సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారానికి సహకరించాలన్న ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కోరిక మేరకు రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు.

# టీడీపీ ఎమ్మెల్యే భార్య డిజిటల్ అరెస్టు

**● సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు**
**● కేసు నమోదు చేసిన కడప పోలీసులు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డిజిటల్ అరెస్టు పేరుతో పలువురిని సైబర్ క్రిమినల్స్ ఇటీవల మోసం చేస్తున్నారు. సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులు పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను సైతం డిజిటల్ అరెస్ట్ చేశారు కేటుగాళ్లు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పుట్టా సుధాకర్ యాదవ్ . ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు. డిజిటల్ అరెస్ట్‌కు పాల్పడిన నిందితుల్లో ఢిల్లీకు చెందిన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ నుంచి సైబర్ నేరస్తులు రూ. 1.7 కోట్లు మోసం చేశారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మరోవైపు.. డిజిటల్ అరెస్ట్‌పై ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కూడా స్పందించారు. తమ కుటుంబంలో ఒకరు డిజిటల్ అరెస్ట్‌కు గురయ్యారని తెలిపారు. పోలీసులను ఆశ్రయిస్తే సమస్యను పరిష్కరించారని గుర్తుచేశారు. పైరసీని అరికట్టడంలో పోలీసుల కృషి అభినందనీయమని ప్రశంసించారు. సోమవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ని సినీ ప్రముఖులు కలిశారు. ఈ నేపథ్యంలోనే నాగార్జున ఈ వ్యాఖ్యలు చేశారు.



## కనిపించని ఆర్థిక సంస్కరణల జాడ

ఆధునిక ఆర్థిక ప్రపంచంలో డిజిటల్ ఆస్తులు కొత్త శకానికి నాంది పలికాయి. ప్రపంచ దేశాలు ఈ బ్లాక్ చెయిన్ సాంకేతికతను ఆయుధంగా మలచుకుని, తమ ఆర్థిక వ్యవస్థలను వేగవంతం చేస్తుండగా, భారతదేశం మాత్రం ఇంకా ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేని స్థితిలో ఉంది. సులభమైన వ్యాపారం, విదేశీ పెట్టుబడులు మరియు వేగవంతమైన అనుమతులు వంటి కీలక అంశాలపై భారత్ స్పష్టమైన సంస్కరణలు చేయకపోతే, ఈ రంగంలో ముందున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్ వంటి దేశాల కంటే మనం చాలా వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని ఇవ్వడానికి, యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించడానికి మరియు ప్రపంచ సాంకేతికతలో భారతదేశం అగ్రస్థానంలో నిలబడటానికి, క్రిప్టో రంగంలో ఎలాంటి ఆర్థిక సంస్కరణలు అత్యవసరం. డిజిటల్ ఆస్తులు మరియు క్రిప్టో సాంకేతికత పెరుగుతున్న ఈ తరుణంలో, భారతదేశం ఈ కొత్త ఆర్థిక విప్లవాన్ని అందిపుచ్చుకోవాలంటే కొన్ని కీలకమైన ఆర్థిక సంస్కరణలను తప్పక చేపట్టాలి. ప్రస్తుతం మన దేశంలో క్రిప్టో రంగంపై స్పష్టమైన విధానం లేకపోవడం వలన, కొత్త పరిశోధనలు దెబ్బతిం టున్నాయి మరియు విదేశీ పెట్టుబడులు రావడం లేదు. ఈ రంగంపై స్పష్ట మైన నియంత్రణ చట్రాన్ని రూపొందించడం అత్యవసరం. దీని ద్వారా క్రిప్టో సంస్థలకు, పెట్టుబడిదారులకు నమ్మకం, భద్రత కలుగుతాయి. లాభాలపై 30 శాతం పన్ను, ప్రతి లావాదేవీపై 1 శాతం టీడీఎస్ విధిస్తున్న ప్రస్తుత పన్ను విధానం మార్కెట్‌ను బాగా దెబ్బ తీసింది. నష్టాలను పూడ్చుకునే అవకాశం కూడా లేకపోవడం వలన చాలా మంది పెట్టుబడిదారులు, వ్యాపారులు ఇతర దేశాలకు తరలిపోతున్నారు. ఇతర వ్యాపారాల మాదిరిగానే పన్నుల విషయంలో సరళత తీసుకురావడం ద్వారా పెట్టుబడులను, వ్యాపారాలను ఆకర్షించవచ్చు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికిమరియు వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడానికి భారతదేశం ఇతర దేశాల నుంచి నేర్చుకోవాలి. ఉదా హరణకు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు సింగ పూర్ వంటి దేశాలు క్రిప్టో సంస్థల కోసం స్పష్టమైన, వేగవంతమైన అను మతి విధానాలను అమలు చేస్తున్నాయి. ఈ దేశాలు ఈ రంగంలోని వ్యవస్థాపకులకు, నిపుణులకు సుల భంగా నివాస అనుమతులు మంజూరు చేస్తున్నాయి. భారతదేశంలో కూడా క్రిప్టో సంబంధిత సంస్థలకు సులభంగా అనుమతులు లభించాలి. ఈ ప్రక్రియ ను డిజిటల్ చేయాలి. అలాగే, కొత్త వ్యాపారాలు సులభంగా స్థాపించడానికి, విదేశీ కంపెనీలు సులభంగా తమ కార్యాలయాలను నెలకొల్పడానికి వీలుగా ప్రభుత్వ విధానాలు ఉండాలి. ఈ వేగవంతమైన,పారదర్శకమైన విధానం వలన విదేశీ పెట్టుబడులు భారతదేశంలోకి వచ్చి, కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాయి.

కార్మిక సంస్కరణలు కూడా ఈ కొత్త డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా మారాలి. బ్లాక్ చెయిన్ మరియు క్రిప్టో సంస్థలకు ప్రపంచ స్థాయి నిపుణులు అవసరం. ఈ నిపుణులు తమ పనిని ఎక్కడి నుంచైనా చేసే (దూరం నుండి పనిచేసే) పద్ధతికి ప్రాధాన్యత ఇస్తారు. కాబట్టి, కార్మిక చట్టాలను, ఉద్యోగుల సామాజిక భద్రతా చట్టాలను కూడా ఈ కొత్త పని విధానానికి అనుగుణంగా మార్చాలి. అలాగే, భారతీయ యువతకు బ్లాక్ చెయిన్ సాంకేతికత మరియు కోడింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారిని ఈ రంగంలో ఉద్యోగాలు చేయడానికి సిద్ధం చేయాలి. చైనా క్రిప్టోను పూర్తిగా నిషేధించి, తమ సొంత డిజిటల్ కరెన్సీపై దృష్టి పెట్టినట్లుగా కాకుండా, భారతదేశం ఈ సాంకేతిక ఆవిష్కర ణలను స్వాగతించాలి. క్రిప్టోకరెన్సీని ఆస్తిగా పరిగణించి, దాని లాభాలను వాడుకుంటూనే, నల్లధనం చలామణి వంటి అక్రమాలకు తావు లేకుండా కఠినమైన, కానీ సానుకూలమైన నియంత్రణలను అమలు చేయడమే భారతదేశానికి ఉత్తమ మార్గం.

డిజిటల్ ఆస్తులు, బ్లాక్ చెయిన్ వంటి సరికొత్త ఆర్థిక రంగాలలో భారతదేశం దూసుకుపోవాలంటే, కేవలం పన్ను విధానాలను మార్చడమే కాకుండా, కార్మిక సంస్కరణలు కూడా అత్యవసరం. ప్రపంచవ్యాప్తంగా పోటీ పడే క్రిప్టో సంస్థలకు అత్యున్నత నైపుణ్యం ఉన్న ఉద్యోగులు అవసరం. కాబట్టి, ముఖ్యం గా ఈ ప్రైవేట్ టెక్నాలజీ సంస్థల్లో ప్రభుత్వ జోక్యం లేకుండా, కేవలం అభ్య ర్థుల ప్రతిభ మరియు పనితీరు (టాలెంట్ అండ్ పర్ఫార్మెన్స్) ఆధారంగానే నియామకాలు జరిగే విధంగా మార్పులు రావాలి. అత్యవసరంగా అవసరమైన ఈ నైపుణ్యం ఉన్న ఉద్యోగులను నియమించు కోవడంలో రిజర్వేషన్ల వంటి నిబంధనలు లేకుండా స్వేచ్ఛ ఇవ్వాలి. ఈ రంగం అభివృద్ధి చెందాలంటే, సామర్థ్యం ఒక్కటే కొలమానం కావాలి. నైపుణ్య అభివృద్ధి మరియు విదేశీ నిపుణులను ఆకర్షించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బ్లాక్ చెయిన్ రంగంలో పనిచేసే నిపుణుల కొరత ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఈ కొరతను తీర్చడానికి, భారతీయ యువతకు బ్లాక్ చెయిన్ సాంకే తికత, డేటా ఎనలిటిక్స్ వంటి వాటిలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రారంభించాలి. అదే సమయంలో, విదేశీ క్రిప్టో నిపుణులు భారత దేశంలో సులభంగా వచ్చి పనిచేసే విధంగా వీసా మరియు నివాస అనుమతు లను సరళీకృతం చేయాలి. ఈ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా తమ ఉద్యోగులను నియమించుకునే స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా, భారతదేశంలోని టెక్నాలజీ కేంద్రాలు ప్రపంచ స్థాయి ప్రతిభకు నిలయంగా మారతాయి. చివరగా, పని పద్ధతులలో సరళత తీసుకురావాలి. క్రిప్టో మరియు బ్లాక్ చెయిన్ సంస్థలు తరచుగా దూరం నుండి పనిచేసే (రిమోట్ వర్క్) పద్ధతు లను అనుసరిస్తాయి. ఈ కొత్త పని సంస్కృతికి అనుగుణంగా, ఉద్యోగుల సామాజిక భద్రత, పనిచేసే గంటలు వంటి అంశాలపై పాత కార్మిక చట్టాల ను మార్చాలి. ఉద్యోగులకు, యజమానులకు మధ్య ఉండే ఒప్పందాలను సులభతరం చేయా లి. ఉదాహరణకు, ఎమిరేట్స్ వంటి దేశాలు నైపుణ్యం ఉన్నవారికి గోల్డెన్ వీసా లు ఇస్తున్నాయి. భారతదేశం కూడా అటువంటి ఆకర్షణీయమైన విధానాలను అమలు చేయాలి. ఈ కార్మిక సంస్కరణల ద్వారా, భారతీయ క్రిప్టో రంగం విదేశీ పెట్టుబడులకు మరియు ప్రపంచ స్థాయి ప్రతిభకు ఒక అద్భుతమైన కేంద్రంగా మారుతుంది. భారతదేశం డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే, క్రిప్టో రంగం లో తక్షణ, సమగ్ర సంస్కరణలు తప్పనిసరి. పన్ను విధానంలో సరళత, వ్యాపార అనుమతులలో వేగం మరియు విదేశీ పెట్టుబడులకు స్వాగతం పలకడం వలన ఈ రంగం బలంగా ఎదుగుతుంది. అదే సమయంలో, ప్రైవే ట్ టెక్నాలజీ సంస్థల్లో ప్రతిభ మరియు పనితీరు ఆధారంగా నియామకాలు జరిగేలా కార్మిక సంస్కరణలు చేపట్టడం వలన ప్రపంచ స్థాయి నైపుణ్యం మన దేశానికి లభిస్తుంది. ఈ విధానాల ద్వారానే భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాధించి, డిజిటల్ ఆవిష్కరణలలో ప్రపంచా నికి నాయకత్వం వహించగలు గుతుంది. లేదంటే, ఈ సువర్ణావకాశాన్ని కోల్పోయి, కేవలం ఇతర దేశాలను అనుకరించే స్థితిలో మిగిలిపోతాము.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# కాంగ్రెస్ ... నీ అడ్రస్ ఎక్కడా?

● బీహార్ ఫలితాలతో పార్టీ పరిస్థితి అయోమయం ● విజయమాదేనని ప్రచారం చేసినా ఫలితం దక్కని మహాఘట్ బంధన్ ● కాంగ్రెస్ని మరింత దెబ్బతీసిన రాహుల్ ఓట్ చోరీ అతి ప్రచారం ● గెలిచే అవకాశం తక్కువ ఉన్న చోట్ల పోటీ చేయలేని పరిస్థితి ● బలమే లేని చోట్ల పోటీ చేసి తమని తామే దిగజార్చుకున్న వైనం

తేజస్విని
హైదరాబాద్

బీహార్ ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలపై పెను ప్రభావం చూపాయి. ఈ ఎన్నికలు, మరీ ముఖ్యంగా, దేశంలో వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని కళ్ల ముందుంచాయి. మహాఘట్ బంధన్ విజయం సాధించడంలో విఫలమైతే, దానికి ప్రధాన కారణం కూటమిలో కాంగ్రెస్ పాత్రేనని నివేదికలు చెబుతున్నాయి. పెద్ద సంఖ్యలో స్థానాల్లో పోటీ చేసి, చాలా తక్కువ సీట్లు గెలవడంతో,కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ స్థానాన్ని కాపాడుకోవడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే, భవిష్యత్తులో రాజకీయ తెరపై కాంగ్రెస్ మసకబారే ప్రమాదం ఉంది.

కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోవడానికి అనేక బలహీనతలు కారణమ య్యాయి. మహాకూటమిలో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు తీసుకున్నప్పటికీ, అవి చాలా వరకు బలం లేని స్థానాలు. గెలిచే అవకాశం తక్కువ ఉన్న చోట్ల పోటీ చేయడం వలన, పార్టీఓట్లు చీలిపోయి, ఓడిపోయింది. దీనికి బదులుగా, తక్కువ సీట్లలో పోటీ చేసిన వామపక్ష పార్టీలు మంచి ఫలితాలు సాధించాయి. సరైన ప్రణాళిక లోపం ఇక్కడ స్పష్టంగా కనిపించింది.అలాగే, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర స్థాయిలో బలమైన, ప్రజల్లో తిరిగే నాయకుడు లేకపోవడం పెద్ద లోపం. పార్టీ మొత్తం ఢిల్లీ నుంచి వచ్చే పెద్ద నాయకులపై మాత్రమే ఆధారపడింది. స్థానిక కార్యకర్తలకు, చిన్న నాయకులకు సరైన మద్దతు ఇవ్వకపోవడం వలన, ఎన్నికల సమయంలో క్షేత్ర స్థాయిలో ఉత్సాహం కొరవడింది. ఇది ఓటమికి ఒక ప్రధాన కారణంగా నిలిచింది. ప్రచారంలో కూడా కాంగ్రెస్ ప్రజలకు దూరమైంది. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఉద్యోగాలు, పేదరికం వంటి బీహార్ ప్రజల ముఖ్య సమస్యల గురించి గట్టిగా మాట్లాడాడు. కానీ, కాంగ్రెస్ పార్టీ తన ప్రచారంలో జాతీయ అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. బీహార్ ప్రజల రోజువారీ కష్టాలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రచారం చేయకపోవడంతో ప్రజలు పార్టీకి దూరమయ్యారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ స్థానాన్ని మళ్లీ బలోపేతం చేసుకోవాలంటే, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక లేదా ఉత్తర భారత రాష్ట్రాల్లో,సంస్థాగత మార్పు వ్యూహాన్ని కేవలం చిన్న పనిలా కాకుండా,పార్టీని ా మార్చే పెద్ద ప్రణాళికగా చూడాలి.

**1. సంస్థాగత మార్పు :** కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు నిర్ణయాలు తీసుకునే అధికారం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉంది. ఈ పద్ధతిని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉంది. జిల్లా మరియు మండల స్థాయిలోని చిన్న కమిటీలకు కూడా అభ్యర్థులను ఎంపిక చేసే, స్థానిక పొత్తులు పెట్టుకునే మరియు ప్రచారానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను నిర్ణయించే స్వేచ్ఛ ఇవ్వాలి. అప్పుడే స్థానిక సమస్యలపై త్వరగా స్పందించి, ప్రజలకు చేరువ కాగలుగుతారు.

రెండో ముఖ్యమైన విషయం, పని చేయని, నిద్రాణంగా ఉన్న పాత నాయకులను పక్కన పెట్టాలి. వారి స్థానంలో కేవలం పనితీరును బట్టి కొత్త, ఉత్సాహవంతులైన నాయకులకు అవకాశం ఇవ్వాలి. యువతను ప్రోత్సహించడానికి, 35% టిక్కెట్లను నలభై ఏళ్ల లోపు యువతకు కేటాయించాలి. వీరు నిజాయితీపరులై, ప్రజల్లో మంచి పేరు ఉన్నవారై ఉండాలి.రాష్ట్ర పార్టీ కమిటీలు (పీసీసీలు) కేవలం పేరుకే కాకుండా, నిజంగా పని చేసే కేంద్రాలుగా మారాలి. ఈ మార్పులు చేయడం వలన, పార్టీలో నిదానంగా ఉండే అంతర్గత సమన్వయం మెరుగుపడుతుంది. స్థానిక నాయకత్వ బలం పెరుగుతుంది. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడానికి, ఈ వేగవంతమైన ఓటీఎస్-శైలి సంస్కరణలు చాలా అవసరం.

**2.స్పష్టమైన సిద్ధాంతం:** కాంగ్రెస్ పార్టీ తాను దేనికోసం నిలబడుతుందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. లౌకికవాదం (సెక్యులరిజం), సామాజిక న్యాయం, ఆర్థిక సంక్షేమం (పేదలకు సహాయం), మరియు రాజ్యాంగ సంస్థలను కాపాడటం వంటి తమ ముఖ్య విలువలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. పార్టీ సిద్ధాంతాలలో నిలకడ ఉండాలి.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గందరగోళమైన సందేశాలు ఇస్తోంది. ఒక రోజు తాము మధ్యేవాదులం అని, మరో రోజు ఎడమ పక్షం వైపు మొగ్గు చూపినట్లుగా, ఇంకో రోజు మృదువైన హిందుత్వం గురించి మాట్లాడినట్లుగా అనిపిస్తుంది. ఈ అస్థిరత వలన ఓటర్లు కాంగ్రెస్ పట్ల నమ్మకం కోల్పోతారు. పార్టీ యొక్క నిజమైన ఉద్దేశం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు. ఒక ఓటరుకు, 'కాంగ్రెస్ పార్టీ దేనికోసం పోరాడుతోంది?' అనే ప్రశ్నకు సమాధానం తేటతెల్లంగా తెలియాలి. ఈ సమాధానం ప్రస్తుతం స్పష్టంగా లేదు. ఈ సిద్ధాంతపరమైన అస్పష్టతను తొలగించుకుంటేనే, వివిధ వర్గాల ఓటర్లు పార్టీ వైపు తిరిగి చూడగలుగుతారు.

**3) డిజిటల్ వార్ రూమ్ ఏర్పాటు:** బీజేపీ మరియు ప్రాంతీయ పార్టీలు సోషల్ మీడియాలో చాలా బలంగా ఉన్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడి ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి, కాంగ్రెస్ ఒక 24 గంటలు పనిచేసే డిజిటల్ విభాగాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. ఇది తప్పుడు వార్తలను వెంటనే నిజాలు చెప్పి తిప్పికొట్టాలి.ఈ విభాగం యొక్క ముఖ్యమైన పనులు - నిజ నిర్ధారణ, ప్రభుత్వ వ్యతిరేక కథనాలకు సమాధానాలు ఇవ్వడం, వీడియో సందేశాలు, మీమ్ల ద్వారా ప్రచారం, మరియు ప్రముఖ సోషల్ మీడియా ప్రభావశీలులతో పనిచేయడం. పాత పద్ధతిలో ఆలస్యంగా ఇచ్చే ప్రెస్ నోట్లను మానేయాలి. వేగంగా, ఆకర్షణీయంగా స్పందించాలి.ఈ డిజిటల్ విభాగానికి కేవలం పార్టీకి నమ్మకస్తులైన వ్యక్తులను కాకుండా, ఉత్తమ స్థాయి డిజిటల్ వ్యూహకర్తలను నియమించాలి. కథన పోరాటంలో (ఉన్న వేగం అంతరాన్ని కాంగ్రెస్ పార్టీ అధిగమించాలంటే ఇది అత్యవసరం. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలకు తక్షణమే జవాబివ్వాలి.

**4. అధికారం ఉన్నచోట మంచి పాలన ఇవ్వడం:** పాలన అనేది రాజకీయాల్లో ఒక శక్తివంతమైన ప్రకటన. కాబట్టి, కాంగ్రెస్ ఎక్కడైతే అధికారంలో ఉందో (ఉదాహరణకు, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో), అక్కడ 100 రోజుల్లోనే ఫలితాలను చూపించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు నేరుగా కనిపించే నిజాలుగా మార్చాలి.

పార్టీ ఇచ్చిన 'గ్యారెంటీలు' నేల మీదకు వచ్చి, ప్రజలకు సహాయం చేస్తున్నట్లు స్పష్టంగా కనిపించాలి. కేవలం మాటలు కాకుండా, పనుల ద్వారానే ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి. ఉదాహరణకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను వేగంగా అమలు చేయడం ద్వారా ప్రజల మద్దతును నిలబెట్టుకోవాలి.తమ ప్రభుత్వ విజయాలను సంఖ్యలతో మరియు కథల రూపంలో ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి. ఒక రాష్ట్రంలో పాలనలో విఫలమైతే, ఆ ప్రభావం దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని కాంగ్రెస్ పార్టీపై పడుతుంది. అందుకే, అధికారం ఉన్నచోట మంచి పాలన ఇవ్వడం రాజకీయ ప్రకటనలలోకెల్లా అత్యంత బలమైంది.

**5. డేటా ఆధారంగా అభ్యర్థుల ఎంపిక:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసే విధానంలో మార్పు రావాలి. దయ, జాలి వంటి మానసిక అంశాల ఆధారంగా లేదా గ్రూపు నాయకుల ఒత్తిడికి లొంగి టిక్కెట్లు ఇవ్వకూడదు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్, సర్వేలు, మరియు పోలింగ్ కేంద్రాల స్థాయి విశ్లేషణ వంటి వాటిని ఉపయోగించి అభ్యర్థుల బలాన్ని కొలవాలి.పార్టీ టిక్కెట్లను బలహీనంగా ఉన్న అభ్యర్థులకు, వయసు మళ్లినా పని చేయని నాయకులకు, కేవలం గ్రూపు రాజకీయాలు చేస్తూ గెలవలేని నాయకులకు నిరాకరించాలి. గెలిచే సత్తా ఉన్నవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వడం ద్వారా పార్టీ విజయావకాశాలు పెరుగుతాయి.ఈ విధానాన్ని అమలు చేయడం వలన, కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలు మరియు ఎన్నికల చివరి నిమిషంలో జరిగే ఓటమిని తప్పించుకోగలుగుతుంది. డేటా మరియు వాస్తవాల ఆధారంగా ఎంపిక చేస్తే, అభ్యర్థుల పట్ల ప్రజల్లో కూడా నమ్మకం పెరుగుతుంది.

**6. సరైన పొత్తులు పెట్టుకోవడం:** కాంగ్రెస్ పార్టీ పొత్తుల గురించి ముందే రాష్ట్రాల వారీగా ఒక స్పష్టమైన వ్యూహాన్ని నిర్ణయించుకోవాలి. బీహార్, ఉత్తర ప్రదేశ్లో పొత్తు బలం కావచ్చు. కానీ, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పొత్తు బలహీనత కావచ్చు. తెలంగాణలో కొన్ని అంశాల ఆధారంగా మాత్రమే సహకరించుకోవడం మంచిది.పొత్తుల విషయంలో గందరగోళమైన సంకేతాలు పంపకూడదు. ఇండియా కూటమి విషయంలో కాంగ్రెస్ వైఖరి ఏమిటో ప్రజలకు అర్థం కావాలి. పొత్తు యొక్క లక్ష్యం, నిర్మాణం ఏమిటో ముందుగానే నిర్ణయించుకుని, భాగస్వామ్య పక్షాలకు తెలియజేయాలి.పొత్తులు పెట్టుకునేటప్పుడు దూరదృష్టితో ఆలోచించాలి. కేవలం ఈ ఒక్క ఎన్నికకే కాకుండా, రాబోయే సంవత్సరాల రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, గెలుపు అవకాశాలు ఉన్న పొత్తులనే ఎంచుకోవాలి. అనవసరమైన, బలహీనమైన పొత్తులు పార్టీ బలాన్ని తగ్గిస్తాయి.

**7. ప్రజలతో సంబంధాన్ని పెంచుకోవడం:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమైందనే అభిప్రాయం ఉంది. దానిని పోగొట్టడానికి, భారత్ జోడో యాత్ర వంటి కార్యక్రమాలను రాష్ట్రాల వారీగా మళ్లీ ప్రారంభించాలి. తరచుగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడాలి, చిన్న సభలు నిర్వహించాలి, మరియు ప్రజా ఫిర్యాదుల శిబిరాలను ఏర్పాటు చేయాలి.

కాంగ్రెస్ పార్టీ తన ప్రధాన బలాలు అయిన ధరల పెరుగుదల, నిరుద్యోగం, మరియు రైతుల సమస్యలు వంటి అంశాలను బలంగా హైలైట్ చేయాలి. ఈ సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడాలి. అప్పుడే ప్రజలు కాంగ్రెస్ను వారి కష్టాలను తీర్చే పార్టీగా భావిస్తారు.కాంగ్రెస్ పార్టీ కేవలం టీవీలో మాట్లాడే నాయకుల ప్యానెల్గా కాకుండా, ప్రజల సమస్యలను వినిపించే వేదికగా పనిచేసినప్పుడే గెలుస్తుంది. ప్రజలతో నేరుగా, నిత్యం సంబంధాలు ఏర్పరుచుకోవడం ద్వారా మాత్రమే పార్టీ పట్ల నమ్మకం తిరిగి పెరుగుతుంది.

**8. బలమైన జాతీయ నాయకత్వం:** కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన నాయకత్వం లేకపోతే, రాజకీయాలపై నియంత్రణ కోల్పోతుంది. ముఖ్యంగా ప్రధానమంత్రి పదవికి సంబంధించిన నాయకత్వంపై ప్రజలకు స్పష్టత ఉండాలి. ఒక దూరదృష్టి ఉన్న జాతీయ నాయకుడిని చూపించకపోతే, ఎన్నికల ప్రచారంలో పార్టీ వెనుకబడుతుంది.నాయకత్వం విషయంలో కొన్ని మార్గాలు ఉన్నాయి: రాహుల్ గాంధీని సామాజిక న్యాయానికి సంబంధించిన నాయకుడిగా చూపించడంటీ ప్రియాంక గాంధీని ఎక్కువ మంది ప్రజలను ఆకర్షించగలిగే ప్రచార నాయకురాలిగా చూపించడంటీ లేదా కొంతమందిని కలిపి సామూహిక నాయకత్వం చూపించడం.కానీ, నాయకత్వం లేని ఖాళీ మాత్రం ఉండకూడదు. ఆ ఖాళీని ఇతర పార్టీలు తమకు అనుకూలంగా వాడుకునే అవకాశం ఉంది. ప్రజలకు ఒక నమ్మదగిన, బలమైన జాతీయ స్థాయి నాయకుడు ఉన్నప్పుడే, పార్టీ పట్ల ఆసక్తి పెరుగుతుంది.

**9. దేశభక్తిని పెంపొందించడం :** తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ తనను ఒకే మతంతో అనుసంధానం చేసుకునే ప్రమాదకర రాజకీయ చట్రంలోకి వెళ్లిపోయిందన్న భావన బలపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన "కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్" అనే వ్యాఖ్య పార్టీని నేరుగా ఒక మతపు పార్టీ అన్న భావన కలిగేలా చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్పై ఇప్పటికే ఉన్న మతపరమైన ఓటు బ్యాంక్ పార్టీ అనే విమర్శను మరింత బలపరుస్తాయి. ఇది హిందూ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి ఇతర పెద్ద వర్గాల ఓటర్లలో అనవసరమైన దూరాన్ని పెంచుతుంది. కాంగ్రెస్ ఎప్పటి నుంచీ చెప్పుకునే "సెక్యులర్ పార్టీ" భావనకు కూడా ఇలాంటి మాటలు తీవ్ర నష్టం చేస్తాయి. ఒక మతాన్ని పార్టీ యొక్క ప్రధాన గుర్తింపుగా ప్రాజెక్ట్ చేయడం వల్ల, కాంగ్రెస్ యొక్క విస్తరణ, మధ్యతరగతి చేరిక, యువ ఓటర్ల ఆకర్షణ అన్ని తగ్గిపోతాయి. ఇప్పుడు కాంగ్రెస్ కి ఒక సరిగ్గా నిర్వచించిన సమగ్రతా వ్యూహం. పార్టీ తనను ఒకే మతానికి పరిమితం చేసుకునే ప్రయత్నం కాకుండా, అన్ని వర్గాలను సమానంగా ప్రతినిధ్యపరచే, అందరి సమస్యలను అడ్రస్ చేసే విస్తృత రాజకీయ వేదికగా నిలబడాలి. కాంగ్రెస్ బలపడాలంటే దాని రాజకీయ సందేశం "ప్రతి వాడి పార్టీ"గా ఉండాలి,ఉద్యోగాలు, అభివృద్ధి, ప్రజాస్వామిక హక్కులు, సామాజిక న్యాయం వంటి సాధారణ సమస్యలపై దృష్టి పెట్టాలి. మతం ఆధారంగా పార్టీని నిర్వచించే వ్యాఖ్యలు తగ్గి, పాలన ఆధారంగా విశ్వాసం పెంచుకునే దిశగా నడవాలి. ఒకే మతం మీద ఆధారపడే రాజకీయాలు దీర్ఘకాలంలో కాంగ్రెస్కు హానికరం. విస్తృత ఓటు బ్యాంక్ను నిర్మించుకోవడం, అదే కాంగ్రెస్కు ఇప్పుడు అత్యవసర మార్గం.బీజేపీ చెప్పే జాతీయవాదానికి సమాధానంగా కాంగ్రెస్ పార్టీ ఒక నూతన, ఆధునిక దేశభక్తి సిద్ధాంతాన్ని నిర్మించాలి. ఇది బీజేపీని కాపీ చేయకుండా, సొంతంగా ఎదిగేందుకు సహాయపడుతుంది.కాంగ్రెస్ రాజ్యాంగబద్ధమైన దేశభక్తిని, అందరినీ కలుపుకొని పోయే దేశభక్తిని బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

(మిగతా రేపటి సంచికలో)

# ఉమ్మడి ఆస్తులపై అశ్రద్ధ వహిస్తే భారీ మూల్యం ఖాయం



- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

● ఉమ్మడి కుటుంబాలలో మిన్నంటుతున్న ఆందోళనలు ● ఆస్తులను తమ వశం చేసుకోవాలనే దుర్బుద్ధిలో కొందరు ●ద్రోహం చేసేందుకు కిరాతక,నయ వంచన,దుర్మార్గపు బుద్ధులు ●మానవత్వం మరచి మృగాళ్లుగా మారుతున్న కొంతమంది వ్యక్తులు ●నేటి సమాజంలో పొంచి వున్న అపాయక పరిస్థితులు

ఈ మధ్య కాలంలో ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న అన్యూహ ఘటనలు ఉమ్మడి కుటుంబాలలో ఒక ఆందోళనను, అలజడులను రేకెత్తిస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు.ఎందుకంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులు వున్న ఉమ్మడి కుటుంబాలలో పొరపాటున నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు వున్నారు అంటే ఆ ఇంటి కుటుంబసభ్యులు అందరూ కూడా ఎంతో అప్రమత్తం గా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. లేకపోతే వృద్ధులైన తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయితే అదే ఒక గొప్ప బలహీనతగా భావించి ఉమ్మడి కుటుంబాలలో వున్న అన్నదమ్ములలో ఎవరైనా ఆస్తులను తమ వశం చేసుకోవాలనే దుర్బుద్ధి కలిగిన వారు ఎవరైనా వుంటే వారి నుంచి మిగతా కుటుంబసభ్యులకు తీవ్ర ప్రమాదం పొంచి వుంది.అది ఎలాగంటే నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు ఎదోలా మభ్య పెట్టి, వారిని మాయ చేసి,వారిని పక్కదోవ పట్టించి మేము లోను తీసుకోవాలనే సాకు తోనే లేక మీకు పింఛను,రేషన్ కార్డు ఇస్తామనో వారి నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు తీసుకోని మరీ ఆస్తులను తమ వశం చేసుకొని మిగతా అన్నదమ్ములకు ద్రోహం చేసే కిరాతక,నయ వంచన,దుర్మార్గపు బుద్ధి గల, మానవత్వం మరచిన మృగాళ్ల లాంటి కొంతమంది వ్యక్తులు వున్న ఈ సమాజంలో ఉమ్మడి కుటుంబ సభ్యులు తమ ఆస్తుల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలి. అలాకాకుండా ఏ మాత్రం అశ్రద్ధ వహించిన తమ విలువైన ఆస్తులు కోల్పోవడమే కాదు, అందరూ అనుభవించాల్సిన ఆస్తులు కేవలం ఒకే ఒక్కరి పాలు మాత్రమే అయ్యే అపాయక పరిస్థితులు నేటి సమాజంలో పొంచి వున్నాయి అనే మాట సత్యదూరం కాదు. అంతేకాదు ' చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న ' చందనా జరిగిన నష్టం జరిగి పోయిన తరువాత అరచి గీ పెట్టిన కూడా పోయిన ఆస్తులు తిరిగిరావు.ఎందుకనో నిరక్షరాస్యులైన వృద్ధ తల్లిదండ్రులు తాము చేసినది తప్పు అని తెలుసుకొని అందరికి చెందాల్సిన ఆస్తులను ఒక్కరి పేరే తాము పొరపాటున రిజిస్ట్రేషన్ పత్రాలలో సంతకాలు చేసినాము అని పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చినప్పటికి అది ఒక సివిల్ కేసుగా పరిగణించి పోలీసు డిపార్ట్మెంట్ వారు ఈలాంటి కేసులను కోర్టుకు పంపుతున్నారు.


అయితే ఇరు పక్షాలు అంటే కక్షి, ప్రతి కక్షి దారులు కేసు వేసుకొని కోర్టుకు వెళితే అక్కడా వాదనల పేరుతో ఆ కేసులు సంవత్సరాలు సంవత్సరాలు వాయిదాలు పడుతూ తీరా దురదృష్టవశాత్తు చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఒక వేళ తప్పు చేసిన వారి పక్షానే,ఆస్తులను కొల్లగొట్టిన వారి తరపున తీర్పు వెలువడితే అన్యాయంగా ఆస్తులు కోల్పోయిన వారి పరిస్థితి దయనీయంగా మారే ప్రమాదం పొంచి వుంది.కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి కుటుంబసభ్యులు అందరూ కూడా తమకు చెందాల్సిన ఆస్తుల విషయంలో ఎలాంటి అశ్రద్ధకు తావు ఇవ్వకుండా ఎప్పటికప్పుడు ఎవరికివారు పంచుకొని రిజిస్ట్రేషన్ చేయించుకుంటే భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఉమ్మడి కుటుంబ సభ్యులు అందరూ అత్యంత ప్రశాంతంగా, సుఖప్రదంగా జీవించగలుగుతారు అనే మాట లో ఏ మాత్రం అవాస్తవం లేదు.

ఏదిఏమైన ఉమ్మడి కుటుంబసభ్యులు తమ ఉమ్మడి ఆస్తుల విషయం లో మోసపోకుండా ఉండాలంటే మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో నిద్రాణావస్థలో జోగాడకుండా త్వరితగతిన మేల్కొని తమ ఆస్తుల పరిరక్షణకు నడుం బిగిస్తే అది ఎంతో ఆరోగ్యకరం,సురక్షితమైనది కూడా.

ఏమైనా సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన,కొత్త పుంతలు తొక్కిన నేటి రోజుల్లో కూడా,ఆస్తుల రక్షణకు ఒక ఆయుధంగా నిలుస్తున్న ఆధార్ కార్డు వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇప్పటికి ఆస్తులు కాజేసే దుశ్చర్యలు అక్కడక్కడా,అడపాదడప జరుగుతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఓ సిగ్గుచేటైన వ్యవహారం,మాయను మచ్చను కలిగించే విషయం కూడా.కాబట్టి ఇలాంటి మోసాలకు వృద్ధ నిరక్షరాస్యులు అయిన తల్లిదండ్రులు బలవ్వకుండా ఉండాలంటే మాత్రం నేటి పోలీసు,న్యాయవ్యవస్థ వారు యుద్ధప్రాతిపదికన మరింతగా తీవ్ర కృషి చేయాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైన వుంది.లేకపోతే ' సొమ్ము ఒకడిది సోకు మరొకడిది' అన్న సామెత ప్రకారం చట్టం అంటే ఏ మాత్రం భయం లేకుండా చట్టం తమ చుట్టంగా భావించి నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను దగా చేసి వారిని ప్రక్క దోవ పట్టించి వారిచేత అడ్డదారిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని అందరికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులు ఒక్కరే తమ పాలు, హస్తగతం చేసుకునే అత్యంత దురదృష్టకరమైన పరిస్థితులు ఈ సమాజంలో మరింతగా పొడచూపే ప్రమాదం పొంచి ఉంది.కాబట్టి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే ఇలాంటి మోసగాళ్లపై పోలీసు,న్యాయ వ్యవస్థ వారు కొరడా ఝుళిపించి వారి భరతం పడే చర్యలకు పూనుకుంటే,నడుం బిగిస్తే మాత్రం మరెవ్వరూ కూడా వక్ర మార్గంలో తమ సొంత వారి ఉమ్మడి ఆస్తులను కొల్లగొట్టే దుస్సాహసానికి వడిగట్టరు,పాల్పడరు అనే మాట అక్షర సత్యం.

# జనజీవనంపై సామాజిక మాధ్యమం తీవ్రప్రభావం

సామాజిక మాధ్యమాలు ఆధునిక ప్రపంచంలో మనిషి జీవితంలో అనివార్య భాగంగా మారిపోయాయి. ఒకే క్షణంలో ప్రపంచం నలుమూలల నుంచి సమాచారాన్ని అందించగల ఈ వేదికలు వ్యక్తుల ఆలోచనలను, అభిరుచులను, జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ప్రతి సంఘటన, ప్రతి అభిప్రాయం, ప్రతి స్పందన ఇప్పుడు ప్రజల ముందుకు వేగంగా చేరే పరిస్థితి నెలకొంది.సామాజిక మాధ్యమాలు వినియోగదారులకు అభ్యాసం, అవగాహన, సమాచార వినిమయానికి విస్తృతమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. విద్యార్థులకు పాఠ్య సమాచారాన్ని తెలుసుకునే అవకాశాలు పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు, కొత్త నైపుణ్యాలపై అవగాహన కూడా పొందే వీలుంది. ఈ వేదికలు సృజనాత్మకతను ప్రపంచానికి చాటుకునేందుకు మంచి సాధనమయ్యాయి.మన సమాజంలో సామాజిక చైతన్యాన్ని పెంచడం లో కూడా ఈ మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వివిధ సమస్యలపై ప్రజల్లో చర్చలు, స్పందనలు, పరిష్కారాలపై ఆలో చనలు ఉద్భవించడం సామాజిక మాధ్యమాల కారణంగానే సాధ్య మైంది. ఎన్నో సేవా కార్యక్రమాలు, రక్తదాన పిలుపులు, విపత్తు సమయంలో సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి.రోజువారీ వాం_్తలు, ప్రభుత్వ పథకాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచా రాన్ని చాలామంది మొబైల్‌లోనే తెలుసుకోవడం అలవాటైపోయింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ వేదికలు జ్ఞాన ద్వారాలను తెరిచి పెట్టాయి. ప్రపంచం చిన్నదై చేతిలోకి వచ్చేసిన సమాజం ఇది.అయితే ఈ ప్రయోజనాలతో పాటు అనేక అనర్థాలు కూడా పెరు గుతున్నాయి. అపోహలు, అసత్య ప్రచారాలు, వదంతులు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించి సమాజంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. నిజం-అబద్ధం మధ్య తేడా తెలియక చాలామంది తప్పుడు సమాచారాన్ని నమ్మే పరిస్థితి ఏర్పడుతోంది.అనవసర వాదోప వాదాలు, వ్యక్తిగత దూషణలు కూడా పెరుగుతూ మానవ సంబంధాల బలహీనతకు




దారితీస్తున్నాయి. పిల్లలు, యువత చదువుపై దృష్టిని కోల్పోయి ఎక్కువ సమయం ఫోన్లలో గడపడం ఒక పెద్ద సమస్యగా మారింది. మానసిక ఆరోగ్యంపై కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపి స్తోంది.గోప్యతకు సంబంధించిన సమస్యలు కూడా తీవ్రమ వుతున్నాయి. వ్యక్తిగత వివరాలను అందరితో పంచుకోవడం వల్ల భద్రతా సమస్యలు తలెత్తే అవకాశాలు పెరుగుతున్నాయి. ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది.సమయ వృథా అనేది సామాజిక మాధ్యమాల వల్ల ఉద్భవిస్తున్న మరో పెద్ద సమస్య. రోజులో కొద్దిసేపు మాత్రమే ఉపయోగించాలని అనుకున్న వారు గంటలతరబడి అర్థరహిత స్క్రోలింగ్‌లో మునిగిపో తున్నారు. ఇది వారి పనితీరుపై, వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపు తోంది.ఈ మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి. ఎలాంటి సమాచారాన్ని చూసినా వెంటనే నమ్మకుండా ధృవీకరించుకునే అలవాటు పెంపొందించుకోవాలి. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు. గోప్యతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. పిల్లలు, యువత వినియోగాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించడం అత్యవసరం. చదువుకు, అభ్యాసానికి సహకరించే రీతిలో ఈ వేదిక లను వినియోగించే అలవాటు పెంచాలి. సమయ పరిమితి పెట్టుకుని ఉపయోగించడం మంచిది. ప్రతికూల ప్రభావాలకు దూరంగా ఉండేలా అవగాహన పెంపొందించాలి. సామాజిక మాధ్యమాలు మన చేతిలో ఉన్న శక్తి. అవి మన జీవితాన్ని మెరుగుపరచగలవు, అలాగే దిశాహీనత వైపు తీసుకెళ్లే సామర్థ్యమూ కలిగి ఉన్నాయి. బాధ్యతగా వినియోగిస్తే ఇవి సమాజ అభివృద్ధికి, వ్యక్తి పురోగతికి మహత్తర పాత్ర పోషించగలవు.సరైన అవగాహనతో, సానుకూల దృష్టితో ఈ వేదికలను ఉపయోగించడం నేటి తరానికి అత్యంత అవసరం. సమాజానికి ఉపయోగపడే సమాచారం, సృజనా త్మక ఆలోచనలను పంచుకోవడం ద్వారా మనం ఈ మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవచ్చు.ఈ వేదికలను ఉపయోగించే సమయంలో మన భావోద్వేగాలను, స్పందనలను నియంత్రించడం కూడా చాలా ముఖ్యం. కోపంతో, ఆవేశంతో, ఆలోచించకుండా ఇచ్చే స్పందనలు అనవసర సమస్యలకు దారితీస్తాయి. ప్రశాంతంగా, పరిశీలనతో వ్యవహరించడం మంచి అలవాటు.సామాజిక మాధ్యమాల్లో మన మాటలకు బాధ్యత ఉందనే విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. మనం పంచే ప్రతి సమాచారం మరెంతో మందిని ప్రభావితం చేయగలదు. కాబట్టి నిజాయితీ, నైతికత, సానుకూలతతో వ్యవహరించడం సమాజానికి మేలు చేస్తుంది.

భవిష్యత్తులో సామాజిక మాధ్యమాలు మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల వాటి వినియోగంలో విజ్ఞానంతో, సంయమనంతో ఉంటేనే ప్రయోజనాలను పొందగలుగుతాం. సరికొత్త ప్రపంచంలో సరికొత్త ఆలోచనలకు ఇవి వేదికలు కావాలి.

తరిగోపుల నారాయణస్వామి
94907 38499

# కొమాకి ఎలక్ట్రిక్ ఎంఎక్స్16 ప్రో కొత్త బైక్

విజయవాడ, నవంబర్ 2025: కొమాకి ఎలక్ట్రిక్ తన కొత్త ఎంఎక్స్16 ప్రో ఎలక్ట్రిక్ క్రూయిజర్ బైక్ ను ప్రారంభించింది. రూ. 1,69,999/- ప్రారంభ ధరతో లభించే ఈ బైక్ రోడ్లపై ఉన్నతమైన కమాండ్, బలమైన మెటల్ బాడీ, మరియు సౌకర్యవంతమైన డ్రైవ్ అనుభవాన్ని అందిస్తుంది. రెండు కలర్ వేరియంట్లుడ్యూయల్ టోన్ మరియు జెట్ బ్లాక్‌లో లభించే బైక్ అందం, స్థిరత్వం, మరియు దీర్ఘకాలిక నమ్మకాన్ని కలిగిస్తుంది.

ఎంఎక్స్16 ప్రో 5 కిలోవాట్ల బిఎల్‌డిసి హబ్ మోటార్ మరియు 4.5 కిలోవాట్ల బ్యాటరీతో పని చేస్తుంది, ఒక్క సారిగా చార్జ్ పై 160-220 కి.మీ. వరకు రేంజ్ ఇస్తుంది. చార్జ్ ఖర్చు కేవలం రూ.15-20, కాబట్టి ఇది పెట్రోల్ బైక్‌లతో పోలిస్తే సుమారు 5 రెట్లు ఆర్థికంగా ఉంటుంది. 80 కిమీ/గం గరిష్ఠ వేగంతో, 5 కిలోవాట్ల (6.7 హెచ్‌పి) హై-టార్క్ మోటార్ సమర్థవంతమైన డ్రైవ్ ను అందిస్తుంది, అన్ని రకాల భూముల్లో సులభంగా, స్థిరమైన హ్యాండ్లింగ్ తో రైడ్ చేయడానికి అనువుగా ఉంటుంది.

బైక్ ట్రిపుల్ డిస్క్ బ్రేక్ సిస్టమ్, డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు, అడ్జస్టబుల్ సస్పెన్షన్, విస్తృత సీటింగ్, తక్కువ వైబ్రేషన్, పూర్తి కలర్ టిఎఫ్‌టి డిస్ప్లే, బ్లూటూత్, క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ అసిస్టు, రీజనరేటివ్ బ్రేకింగ్, ఆటో రిపేర్ స్విచ్ మరియు పార్క్ అసిస్టు వంటి ఆధునిక ఫీచర్లు కలిగి ఉంది. కొమాకి కో-ఫౌండర్ గుంజాన్ మాల్హోత్రా మాట్లాడుతూ, "ఎంఎక్స్16 ప్రో ప్రతి రైడ్ ను స్మూత్, సౌకర్యవంతం మరియు మేము ఊహించిన దానికంటే ఎక్కువ ఆసక్తికరంగా మార్చే ఉద్దేశంతో రూపొందించబడింది" అన్నారు.



## జాట్ ప్రవేశ నమోదు చివరి తేదీ అత్యవసర ప్రకటన

జాట్ 2026 ప్రవేశ పరీక్షకు 5 డిసెంబర్ 2025 చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో, మూడేళ్ల బ్యాచిలర్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు లేదా చివరి సంవత్సరం చదువుతున్న వారు వెంటనే నమోదు పూర్తి చేయాలిబీ జూలై 10 నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియలో వ్యక్తిగత వివరాలు, విద్యా/పని సమాచారం, పరీక్ష నగర ఎంపిక, ఫోటో-సంతకం-ఐడి అప్‌లోడ్ వంటి దశలను జాగ్రత్తగా పూర్తి చేసి ఫీజు చెల్లించాలిబీ గడువు మిస్ అయితే 4 జనవరి 2026న జరిగే పరీక్షకు అర్హత కోల్పోతారుబీ భాషా నైపుణ్యం, తార్కిక ఆలోచన, నిర్ణయ సామర్థ్యం, పరిమాణాత్మక విశ్లేషణ, డేటా వ్యాఖ్యానం, సాధారణ జ్ఞానం వంటి అంశాలపై మూడు గంటల కంప్యూటర్ ఆధారిత పరీక్ష జరుగుతుందని గుర్తుంచుకుని, మాక్ పరీక్షలు మరియు పునర్విమర్శతో సిద్ధతను బలపరచాలని, డ్యాష్‌బోర్డ్‌లో అప్డేట్లు, ప్రవేశపత్రం సమాచారం, పరీక్షా సూచనలు తరచూ పరిశీలించాలని, సవరణ గడువు ముగిసినందున ఏ తప్పిదానికీ అవకాశం లేదని స్పష్టంగా తెలుసుకుని వెంటనే నమోదు పూర్తిచేయాలని సూచించబడుతుంది.

## టాటా ఆటోకాంప్ మూడో డెమింగ్ పురస్కారం దక్కించుకుంది




పుణె ఆధారంగా పనిచేస్తున్న టాటా ఆటోకాంప్ సిస్టమ్స్ సంస్థ రెండు సంవత్సరాల్లో మూడవసారి ప్రతిష్ఠాత్మక డెమింగ్ పురస్కారం అందుకుని టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ లో తన అగ్రస్థానాన్ని మరోసారి చూపించిందిబీ తాజా పురస్కారం టాటా ఆటోకాంప్ హెండ్రిక్సన్ సస్పెన్షన్స్ లిమిటెడ్ కు లభించి వాణిజ్య వాహనాల సస్పెన్షన్ వ్యవస్థలో ఈ గౌరవాన్ని పొందిన ప్రపంచంలోనే తొలి సంస్థగా నిలిచింది, దీనికి ముందు కంపోజిట్స్ విభాగం మరియు టాటా ఫికోసా 2024లో ఈ పురస్కారం పొందాయిబీ సంస్థ ఉపాధ్యక్షుడు అర్విందు గోయల్ మరియు ఎండి%-%సిఇఒ మనోజ్ కోల్హట్కర్ ఇద్దరూ నిరంతర మెరుగుదల, ప్రజల కేంద్రిత నాణ్యత ఉద్యమం, కస్టమర్ దృక్కోణం, స్థిరమైన అభివృద్ధి వంటి మూల్యాలపై ఆధారపడిన టిక్యూఎమ్ ఆచరణే ఈ విజయాల వెనుక అసలు శక్తి అని హైలైట్ చేస్తూ, ఇతర వ్యాపార విభాగాలను కూడా ఇదే మార్గంలో నడిపేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉందని పేర్కొన్నారుబీ 1951లో జపాన్ శాస్త్ర%-%ఇంజినీరింగ్ సంఘం స్థాపించిన డెమింగ్ పురస్కారం నాణ్యత ఆధారిత నాయకత్వం, వ్యవస్థలు, ఫలితాలపై కఠిన పరిశీలనతో ప్రదానం చేయబడే ప్రపంచస్థాయి ప్రమాణంగా గుర్తింపు పొందింది.

## ప్రిమితాన్ 2025 జాతీయ అవగాహనా యాత్ర ప్రారంభం




అంకురా హాస్పిటల్స్ మరియు ఆయూ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా "బోర్న్ టూ సూన్, బట్ ఇన్ ద సేఫెస్ట్ హ్యాండ్స్" ప్రచారం కింద ప్రిమితాన్ 2025 వాక్‌థాన్‌ను ప్రారంభించి ముందస్తు ప్రసవాలపై వైద్య, భావోద్వేగ, సామాజిక అవగాహన పెంపునకు ఆరు నగరాల్లో కార్యక్రమాలు నిర్వహించాయిబీ హైదరాబాదులో జరిగిన ప్రధాన కార్యక్రమానికి ఒలింపిక్ బ్యాడ్మింటన్ చాంపియన్ సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా హాజరై శరీర దృఢత, సంకల్పం, పునరుద్ధరణ వంటి విలువలను ప్రతిబింబించగా, తల్లిదండ్రుల విద్య మరియు శిశు ఆరోగ్యంపై అంకురా చేస్తున్న కృషిని ప్రశంసించారుబీ తెలంగాణ సర్కార్ సామాజిక ప్రభావ విభాగం మాజీ డైరెక్టర్ అర్చనా సురేష్ గౌరవ అతిథిగా పాల్గొని సమాజాల్లోనే అవగాహన ప్రారంభమవుతుందని, ముందస్తు శిశువుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఆందోళనలు అత్యంత కీలకమని పేర్కొన్నారుబీ అంకురా హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ప్రతి ముందస్తు శిశువు ఆశ మరియు వైద్య నైపుణ్యానికి ప్రతీక అని, సమయోచిత న్యోనేటల్ సంరక్షణ జీవితం మార్చగలదని వెల్లడించారుబీ ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన ఈ ప్రచారం ముందస్తు తల్లిదండ్రుల పోషణ, శ్రద్ధ, భావనాత్మక ఆదరణ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న అధునాతన లెవల్-3 ఎన్‌ఐసియూలు, నిపుణ న్యోనేటాలజిస్టులు, కుటుంబ కేంద్రిత సంరక్షణతో అంకురా వేలాది కుటుంబాలకు విశ్వసనీయ ఆరోగ్య భాగస్వామిగా ఉన్నదని, ఆయూ ఫౌండేషన్ తో కలిసి తల్లి-శిశువుకు గర్భధారణ నుంచే సురక్షిత, సహానుభూతి గల సేవలను అందించడమే తమ లక్ష్యమని ఠీవిగా తెలియజేసింది.

## గిఫ్ట్ సిటీలో అర్థ భారత్ నూతన పెట్టుబడి మోడల్ ప్రారంభం

గిఫ్ట్ సిటీ ఐఎఫ్‌ఎస్సీ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐఎఫ్‌ఎస్సీ ఎల్‌ఎల్‌పీ, ఐఎఫ్‌ఎస్సిఏ నుంచి తృతీయ పక్ష నిధి నిర్వహణకు అనుమతి పొందిన మొదటి సంస్థగా నిలిచి భారత గ్లోబల్ ఫైనాన్షియల్ హబ్‌లో పెట్టుబడి సంస్కృతి, ఆవిష్కరణలకు మార్గదర్శకుడయ్యిందిబీ సచిన్ సావ్రికార్ ఈ అనుమతి వల్ల ప్రతిభావంతులైన ఫండ్ మేనేజర్లు అర్థ భారత్ నిర్మించిన రిస్క్ మేనేజ్‌మెంట్, కంప్లైయన్స్ వ్యవస్థలను వినియోగించి భారతీయ%-%అంతర్జాతీయ పెట్టుబడిదారుల కోసం నియంత్రిత పెట్టుబడి పథకాలను ప్రారంభించవచ్చని తెలిపారుబీ ₹7,000 కోట్లకు పైగా ఏయూఎమ్‌తో ఇప్పటికే ఐదు స్వతంత్ర టీంలతో $5-$50 మిలియన్ మధ్య నిధులపై చర్చలు సాగుతుండగా, ఈ మోడల్ వేరు సంస్థ ఏర్పాటు భారాన్ని తొలగించి మేనేజర్లు పెట్టుబడి నిర్ణయాలకు కేంద్రీకృతం కావడానికి వీలు కల్పిస్తుందిబీ గిఫ్ట్ సిటీలో ఉద్యమశీల ఫండ్ మేనేజర్లకు మద్దతుగా ఐఎఫ్‌ఎస్సిఏ తీసుకున్న ఈ నిర్ణయం రంగానికి కొత్త దిశను చూపుతుండగా, అర్థ భారత్ ప్రస్తుతం ప్రైవేట్ క్రెడిట్-ప్రైవేట్ ఈక్విటీ అవకాశాలపై గ్లోబల్ అపార్ట్యునిటీస్ ఫండ్, యూఎస్ మార్కెట్లపై లాంగ్-షార్ట్ మల్టిప్లయర్ ఫండ్, యూఎస్‌డీ ఆధారిత అబ్సల్యూట్ రిటర్న్ ఫండ్ వంటి మూడు విభిన్న నిధులను నిర్వహిస్తోందిబీ మారిషస్, దుబాయ్, అబూదాబీ కార్యకలాపాలతో పాటు వేగంగా విస్తరిస్తున్న గిఫ్ట్ సిటీ ఉనికితో సంస్థ 2030 నాటికి ఏయూఎమ్‌ను $3 బిలియన్‌కు నాలుగింతలు పెంచే లక్ష్యంతో ప్రపంచ, ఎన్ఆర్ఐ పెట్టుబడిదారులకు ప్రముఖ ప్రత్యామ్నాయ పెట్టుబడి వేదికగా ఎదుగుతోంది.

## జియోఫైనాన్స్ ఆప్‌లో సమగ్ర ధన విశ్లేషణ నూతన ఫీచర్

ముంబైలో జియోఫైనాన్స్ ఆప్ తాజా నవీకరణతో వినియోగదారుల అన్ని బ్యాంక్ ఖాతాలు, మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ పెట్టుబడులను ఒకే భద్రమైన వేదికపై అనుసంధానించి చూసే సౌలభ్యాన్ని అందిస్తూ విడ ముక్కలుగా విభజించబడిన ఆర్థిక వ్యవస్థలో ఖాతాలపై నిత్య ట్రాకింగ్ సమస్యను పరిష్కరించిందిబీ ఇది నగదు ప్రవాహం, ఖర్చులు, పెట్టుబడులపై లోతైన అవగాహనతో పాటు దీర్ఘకాల లక్ష్యాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఆధారిత సూచనలు అందిస్తుందిబీ సమగ్ర డ్యాష్‌బోర్డ్ లోన్లు, డిపాజిట్లు, బాహ్య ఖాతాలు, పెట్టుబడులను రియల్‌టైమ్‌లో చూపిస్తుండగా, ఖాతా బ్యాలెన్సులు, ఖర్చుల నమూనాలు, మ్యూచువల్ ఫండ్-ఈక్విటీ-ఈటీఎఫ్ పనితీరు విశ్లేషణను అందించే ఆస్తి ట్రాకింగ్ విభాగం త్వరలో స్థిర-పునరావృత డిపాజిట్లను కూడా కలుపుకోనుందిబీ ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకంతో సరళమైన ధన నిర్వహణను ప్రారంభించేందుకు వినియోగదారులు 'ట్రాక్ యువర్ ఫైనాన్స్' ట్యాబ్ ద్వారా డ్యాష్‌బోర్డ్ సెట్ చేసుకోవచ్చుబీ జియో ఫైనాన్స్ ప్లాట్‌ఫాం అండ్ సర్వీస్ లిమిటెడ్ సిఇఒ సుర్భే ఎస్ శర్మ ఈ ఫీచర్ భారతీయుల ఆర్థిక జీవితాన్ని ఏకీకృతం చేసి తెలివైన నిర్ణయాలకు తోడ్పడుతూ కోట్లాది మందికి ఆర్థిక శ్రేయస్సు అందించేందుకు తమ నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు.

# లాభాల్లో ముగిసిన సూచీలు..

**నిఫ్టీ 26,013.45కి, సెన్సెక్స్ 84,950.95కి చేరి గ్రీన్‌లో ముగిశాయి**

**అంతర్జాతీయంగా బ్రెంట్ 64.20 డాలర్లు, బంగారం 4080 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతోంది**



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. పీఎస్‌యూ బ్యాంకుల్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఇటీవలి బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం ద్వారా విధాన నిర్ణయాలు కొనసాగింపు, మార్కెట్ స్థిరత్వానికి దోహదం చేస్తుందన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి కూడా కలిసొచ్చింది. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 26 వేల మార్కు దాటింది.

సెన్సెక్స్ ఉదయం 84,700.50 (క్రితం ముగింపు 84,562.78) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. చివరకు 388.17 పాయింట్లు లాభపడి 84,950.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు పెరిగి 26,013.45 వద్ద ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.64గా ఉంది. సెన్సెక్స్ 30లో ఎటెర్నల్, మారుతీ సుజుకీ, కోటక్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ ఎం, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టీఎంపీవీ, అల్ట్రా సిమెంట్, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ కంపెనీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.20 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4080 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఇండియాలో మొదటిసారి పాలీకాబ్ గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్

పాలీకాబ్, భారతదేశంలో ప్రముఖ కేబుల్స్ మరియు వైర్స్ తయారీదారు, హౌస్-వైర్స్ విభాగంలో పాలీకాబ్ గ్రీన్ వైరం కోసం సీఐఐ-ఐజీబీసీ గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ పొందిన తొలి కంపెనీగా నిలిచింది. ఈ గుర్తింపు పాలీకాబ్ యొక్క సుస్థిరత, భద్రత, పర్యావరణ అనుకూలత మరియు అధిక పనితీరు ఉత్పత్తులపై నిబద్ధతను సూచిస్తుంది. ఈ సర్టిఫికేషన్ ఉత్పత్తి యొక్క మొత్తం జీవన చక్రంలో పర్యావరణ అనుకూలతను ధృవీకరిస్తుంది, కాంచపదార్థాల నుండి తయారీ, వినియోగం, మరియు వ్యర్థాల పరిష్కారం వరకు. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ పొందిన వైర్స్ భవన నిర్మాణాలలో, ఇళ్ళలో మరియు వాణిజ్య ప్రాజెక్టులలో భద్రత మరియు పర్యావరణ రక్షణకు ప్రధాన పాత్ర పోషిస్తాయి.

పాలీకాబ్ గ్రీన్ వైరం 99.97% శుద్ధి కాపర్‌తో తయారు చేయబడింది మరియు 90°C వరకు అధిక వేడి తట్టే సామర్థ్యం కలిగినది. ఇవి లీడ్-రహితం, తక్కువ పొగ, తక్కువ విషపూరిత వాయు ఉత్పత్తితో, అత్యవసర సందర్భాలలో ఆరోగ్యహానిని తగ్గిస్తాయి. వైర్లు అధిక కరెంట్ సరఫరా సామర్థ్యాన్ని కలిగి, రాడెంట్‌లు, తేమ, మరియు ఘర్షణలకు రక్షణతో పాటు నిలకడైన పనితీరు ఇస్తాయి. ఫ్లేమ్‌స్టాప్ టెక్నాలజీతో, రీచ్ మరియు రోహెచ్‌ఎస్ ప్రమాణాల సరిపోలికతో, 250 పైగా హానికర పదార్థాల లేనివి, వినియోగదారులకు మరియు పర్యావరణానికి భద్రతను అందిస్తాయి. పాలీకాబ్ ప్రతిపాదనలో భద్రత మరియు సుస్థిరత లక్ష్యాలు మాత్రమే కాదు, బాధ్యతలుగా భావించడం, భద్రమైన ఇళ్లు మరియు పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుంది.




# మ్యూచువల్ ఫండ్ వృద్ధికి క్యామ్స్ సాంకేతిక మైలురాయి

క్యామ్స్ (కంప్యూటర్ ఏజ్ మేనేజ్మెంట్ సర్వీసెస్) తన మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫారమ్‌ను భవిష్యత్తుకు సిద్ధం చేస్తూ, కొత్త-యుగ సాంకేతికతలు మరియు ఏఐ సమ్మిళితాలను అమలు చేస్తోంది. ఈ ఆధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా క్యామ్స్ ప్రతి సంవత్సరం 8 కొత్త ఏఎంసిలను హోస్ట్ చేయగలదు మరియు ఎస్ఐఎఫ్లు మరియు గిఫ్ట్ సిటీ మ్యూచువల్ ఫండ్ పథకాలను సమర్థవంతంగా నిర్వహించగలదు.

క్యామ్నెన్స్ లాంచ్ తో క్యామ్స్ సిస్టమ్ రియల్-టైమ్ డాష్‌బోర్డ్స్, నియంత్రణలు మరియు రిస్క్ మానిటరింగ్ ద్వారా కొత్త నియంత్రణల అమలు, రియల్-టైమ్ విశ్లేషణలు,తరచుగా అడిగే ప్రశ్నలు మరియు శిక్షణ పరీక్షలతో పరిశీలనలను వేగవంతం చేస్తుంది. ఇది సెబీ, ఆర్‌బిఐ, ఐఆర్‌డిఏఐ, పిఎఫ్ఆర్‌డిఏ మరియు ఐఎఫ్‌ఎస్‌సిఏ వంటి వివిధ నియంత్రణలతో సమన్వయం సాధించడానికి సిద్ధంగా ఉంది.

క్యామ్స్ తన ఆపరేషనల్ ఎక్సలెన్స్ ద్వారా సివై2025 లో ఆరు కొత్త మ్యూచువల్ ఫండ్ హౌస్లను ప్రత్యక్షం చేసింది మరియు గత సంవత్సరంలో 900 మిలియన్ ఆర్థిక లావాదేవీలను నిర్వహించింది.

2025 సెప్టెంబర్ వరకు క్యామ్స్ ఎయుమ్ మేనేజ్‌మెంట్ ₹52 లక్షల కోట్లకు చేరింది, ది68% మార్కెట్ షేర్ తో భారతీయ మ్యూచువల్ ఫండ్ సెక్టార్‌లో లీడర్‌గా నిలిచింది.

క్యామ్స్ ప్రత్యేకమైన 4.3 కోట్ల ఇన్వెస్టర్‌లను కలిగి ఉంది, వార్షిక 17% వృద్ధి సాధించింది. క్యామ్స్ యొక్క ఏఐ సమ్మిళితాలు, క్లౌడ్ ప్లాట్‌ఫార్మ్‌లకు మార్పులు, మరియు ఆధునిక ఏపిఐలు, వ్యాపార పరిమాణాన్ని తదుపరి రెండు సంవత్సరాలలో 2 ఎక్స్ పెంచడానికి అవకాశం కల్పిస్తున్నాయి.

# ఐఐఎం రాంచి విజేత కమ్మిన్స్ బీస్కూల్ పోటీ


కమ్మిన్స్ ఇండియా నిర్వహించిన వార్షిక బీస్కూల్ కేస్ స్టడీ పోటీ " ,రెడాఫిన్ 2025"లో ఐఐఎం రాంచి జట్టు 'క్రో' విజేతగా నిలిచింది. భారతదేశంలోని 19 ప్రముఖ బీస్కూల్స్ నుండి 2151 జట్లు, 6453 మంది విద్యార్థులు పాల్గొని శక్తివంతమైన పోటీ జరిగింది. ఈ ఏడాది పోటీ "బ్యాకప్ నుండి బ్యాక్‌బోన్ వరకు: ఎనర్జీ మార్పును నడిపించాలి" అనే అంశంపై కేంద్రితమై, విద్యార్థులు ఎనర్జీ విలువా శృంఖలలో సుస్థైనబుల్, వినూత్న మోడల్స్ ప్రతిపాదించారు. ఐఐఎం రాంచి జట్టు చక్రంలో విజేతగా నిలిచి, ఫినాలేలో తమ ప్రాజెక్ట్ ప్రదర్శనతో ట్రోఫీ మరియు నగదు బహుమతి గెలుచుకుంది.

ఫినాలే రెండు రోజుల పాటు కమ్మిన్స్ ఇండియా ఆఫీస్ క్యాంపస్, పూణెలో నిర్వహించబడింది, ఇందులో లీడర్‌షిప్ సెషన్స్, నెట్‌వర్కింగ్ అవకాశాలు మరియు టెక్నికల్ సెంటర్ మరియు ఇంజన్ ప్లాంట్ వేదికల దర్శనాలు ఉన్నాయి. ఫైనల్‌లో జ్యూరీ మూల్యాంకనంతో పాటు ఉద్యోగుల లైవ్ వోటింగ్ ద్వారా ఫలితాలు నిర్ణయించబడ్డాయి. ప్రధాన పోటీతోపాటు, సోషల్ మీడియా పోటీ కూడా జరిగింది, ఇందులో ఐఐఎం రాంచి జట్టు 'క్రో' వారి వీడియో ద్వారా అత్యధిక ఎంగేజ్‌మెంట్ సాధించి విజేతగా ప్రకటించబడింది.

కమ్మిన్స్ ఇండియా నేతలుగా అనుపమా కౌల్, సుబ్రహ్మణ్యం చిదంబరన్ తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత మరియు సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని ప్రశంసించారు. ఫినాలిస్ట్స్ జట్లలో ఐఐఎఫ్‌టీ ఢిల్లీ, ఐఐఎం శిలాంగ్, ఐఐఎం తిరుచిరప్పల్లి, ఐఐఎం లక్నో మరియు ఐఎస్‌బీ మోహాలి పాల్గొన్నారు. ఈ పోటీ విద్యార్థులకు వాస్తవిక ప్రపంచ సమస్యలను విశ్లేషించి, భవిష్యత్తుకు సన్నద్ధమైన వ్యూహాత్మక వ్యాపార నమూనాలను రూపొందించే అవకాశాన్ని కలిగించింది.




# బయో-రిఫైనరీల ప్రాజెక్టుకు 54 వేలకోట్ల పెట్టుబడి



ఏపి సర్కారుతో ఏఎం గ్రీన్ గ్రూప్ అవగాహనా ఒప్పందం ఏపి ప్రభుత్వంతో ఏఎం గ్రీన్ గ్రూ ప్ ఒప్పందం కుదుర్చుకుంది సిఐఐ సహకారంతో విశాఖపట్నం వేదికగా జరిగిన ది పార్టనర్ షిప్ సమ్మిట్ 2025 లో , రెండు ముఖ్య ప్రాజెక్టు ల కోసం అవగాహన కుదుర్చుకున్నాయి:కాకినాడలో 1 మిలియన్ టన్నులు వవార్షిక సామర్థ్యంతో గల గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్స్ ( 44,000 కోట్లు )మరియు ఉత్తతర ఆంధ్రప్రదేశ్ లో 180 వేల టన్నులు వార్షిక సామర్థ్యం సుస్థిర ఏవియేషన్ ఫ్యూయల్ ప్లాంట్ తో కూడిన బహుళ 2జి బయో-రిఫైనరీలు (₹ 10,000 కోట్లు). ఇవి 54,000 కోట్ల సంయుక్త పెట్టుబడిని సూచిస్తున్నాయి.ఇక ఏఎం గ్రీన్ గ్రూ ప్ కర్నూల్ లో పంప్డ్ హైడ్రో స్టో రేజ్ ఆస్తులకు మార్గ దర్శకత్వం వహించింది మరియు కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్ ఎఫ్ ఎన్ బిఒఓ -అనుగుణ న్ అమ్మోనియా కాంప్లెక్స్‌లో ఒకటి స్థాపిస్తోం ది, ఇది

భారతదేశాన్ని నికర శుద్ధ శక్తి ఎగుమతిదారుగా నిలబెడుతోంది.గ్రీన్ అల్యూరీమినియం కాంప్లెక్స్ ప్రఖ్యాతి సాంకేతికత మరియు ఉత్పత్తి సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, కాకినాడలో 1 ఎంటిపిఏ గ్రీన్‌అల్యూమినియం కాంప్లెటక్స్ ఏర్పాటు చేయనుంది.ఇది 2 జిడబ్ల్యూ రీ-ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ) ఎనర్జీతో నడిచే , ఈ స్థాయిలో ఉన్నన ప్రపంచంలోనే మొట్టమొదటిది. .ఈ సందర్భంగా ఏపీ ఉప ముఖ్యయమంత్రి మాట్లాడుతూ, "ఈ మెగా పారిశ్రామి క ప్రాజెక్ట్ మన రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుం ది. ఈ మార్గం ద్వారా ఉత్పత్తి చేయబడిన గ్రీన్ మెటల్ కార్బబన్ ఉద్గారాలలో 80 శాతం లేదా అంతకంటే ఎక్కువ తగ్గిం పును అందిస్తుం ది. ఈ ప్రాజెక్ట్ 44,000 కోట్ల పెట్టుబడితో, ఒక్కొక్కటి 0.5 ఎంటిపిఏ సామర్థ్యం గల రెండు దశల్లో ఏర్పాటు చేయబడుతుంది, ఇది బహుళ అనుబంధ పెట్టుబడులను ఆకర్షిస్తుం ది మరియు గ్లో బల్ తక్కువ-కార్బబన్ అల్యూరీమినియం మార్కెట్ లో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలబెడుతుందన్నారు.

# ఐసిఎల్ ఫిన్కార్ప్ కొత్త ఎన్‌సీడీ 12.62% వడ్డీ

ఐసిఎల్ ఫిన్కార్ప్ 17నవంబర్ 2025 నుండి తన తాజా పబ్లిక్ ఇష్యూ సెక్యూర్డ్ రీడీమబుల్ నాన్-కన్వర్టిబుల్ డెబెంచర్స్ (ఎన్‌సిడిలు) ప్రారంభిస్తోంది. ఈ ఇష్యూ ద్వారా గరిష్ఠ ప్రభావవంతమైన వడ్డీ 12.62% వరకు లభిస్తుంది. ఈ అవకాశం 13, 24, 36, 60 మరియు 70 నెలల పదవ కాలాలు, నెలవారీ, వార్షిక మరియు క్యూములేటివ్ వడ్డీ ఆప్షన్లతో, కనీస ₹10,000 పెట్టుబడితో అందుబాటులో ఉంటుంది. ఈ ఎన్‌సిడిలు క్రిసిల్ బిబిబి-/స్టేబుల్ రేటింగ్ పొందాయి, మరియు ప్రతి ఎన్‌సిడి ముఖ విలువ ₹1,000.ఈ ఇష్యూ ద్వారా సేకరించిన నిధులు ఐసిఎల్ ఫిన్కార్ప్ యొక్క వృద్ధి కార్యక్రమాలకు, ఖాతాదారులకు మరియు భాగస్వాములకు అందించే సేవల నాణ్యతను పెంచడానికి ఉపయోగించబడతాయి.

34 సంవత్సరాల వారసత్వంతో, ఐసిఎల్ ఫిన్కార్ప్ కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బంగాల్ మరియు గోవా లో విస్తృతంగా సేవలందిస్తోంది. సేలమ్-ఏరోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ను సంతకం చేయడం ద్వారా కంపెనీ స్థిరమైన భరోసా మరియు నమ్మకాన్ని పెంచుకుంది.ఐసిఎల్ ఫిన్కార్ప్ గోల్డ్ లోన్స్, హైర్ పర్చేజ్ లోన్స్, బిజినెస్ లోన్స్ వంటి సేవలను అందిస్తూ, ట్రావెల్, ఫ్యాషన్, డయాగ్నోస్టిక్స్ మరియు చారిటబుల్ కార్యక్రమాల్లో కూడా విస్తరించింది. సీఎండీ అడ్వోకేట్ కె.జి. అనిల్ కుమార్ మరియు సిఇఒ మిస్ ఉమాదేవి అనిల్ కుమార్ నేతృత్వంలో, కంపెనీ ఆర్బిఐ ప్రమాణాలను పాటిస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని కొనసాగిస్తుంది. ఈ కొత్త ఎన్‌సిడి ఇష్యూ ద్వారా పెట్టుబడిదారులకు భద్రమైన, లాభదాయకమైన ఆర్థిక అవకాశాలు అందుతున్నాయి.




# కియా ఇండియా కస్టమర్ సంతృప్తికి సేవా శిబిరం



కియా ఇండియా తన కస్టమర్ల కోసం ఉత్తమ ఆఫ్టర్-సేల్ అనుభవాన్ని పెంపొందించేందుకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో 15-23 నవంబర్ 2025 వరకు 9-రోజుల ఓనర్‌షిప్ సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తోంది. ఈ శిబిరం 35 కియా అథరైజ్డ్ వర్క్‌షాప్స్‌లో జరుగుతుంది, కస్టమర్ల కోసం 36-పాయింట్ పూర్తి వాహన తనిఖీ, కార్ కేర్ సేవలపై 20% రాయితీ, ఫ్రీ కార్ ఎవాల్యుయేషన్, 10% వరకు కియా జెన్యూన్ యాక్సెసరీస్ డిస్కౌంట్, టాప్ వాష్ వంటి ప్రత్యేక సదుపాయాలను అందిస్తుంది.శిబిరంలో కియా ఆధునిక సాంకేతికత, బాధ్యతాయుత డ్రైవింగ్, వాహన నిర్వహణపై ఇంటరాక్టివ్ సెషన్స్ కూడా ఉంటాయి. వినియోగదారులు వాడిన వాహన మదింపు సేవలు మరియు ఆకర్షణీయమైన వాహన మార్పిడి ఆఫర్లను కూడా పొందవచ్చు. కియా ఇండియా ఈ ప్రయత్నాల ద్వారా తన ఆఫ్టర్-సేల్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, కస్టమర్లకు సుస్థిరంగా ప్రీమియం ఓనర్‌షిప్ అనుభవాన్ని అందిస్తుంది.

## రాంమ్కీ ఇన్‌ఫ్రా క్యూ2 ఎఫ్వై26లో బలమైన ఆదాయం

హైదరాబాద్‌లో రాంమ్కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా, నీటి-వ్యర్థ జల నిర్వహణ, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో అమలు సామర్థ్యం, క్రమశిక్షణాత్మక ఆర్థిక నిర్వహణతో క్యూ2 మరియు హెచ్1 ఎఫ్వై26 ఫలితాల్లో స్థిరమైన పురోగతిని ప్రకటించిందిబీ ఈ త్రైమాసికంలో హెచ్ఎంవ్యూఎస్ఎస్‌బీతో ఒప్పందం కుదుర్చుకుని గోదావరి నీటితో ఉస్మాన్ సాగర్-హిమాయత్ సాగర్ నింపే ₹2,085 కోట్ల ప్రాజెక్టును పొందింది, రెండేళ్ల నిర్మాణంతో పాటు పది సంవత్సరాల ఓఅండ్ఎం వ్యవధి కలిగిన ఈ పని ఆర్డర్ బుక్ బలోపేతానికి దోహదపడిందిబీ కలిపి ఫలితాల్లో త్రైమాసిక ఆదాయం ₹4,716 మిలియన్లకు పెరిగి, ఈబిటీడా ₹1,399 మిలియన్, పిఏటి ₹756 మిలియన్‌గా నమోదయ్యాయి, స్టాండలోన్ ఆదాయం ₹4,448 మిలియన్, ఈబిట్టిడా₹1,172 మిలియన్, పిఏటి ₹679 మిలియన్‌గా నిలిచాయిబీ సంస్థ సిఇఒ సునీల్ నాయర్ వ్యూహాత్మక లక్ష్యాల అమలు, పునర్వ్యవస్థీకరణ తరువాతి స్థిరత్వం ఈ ఫలితాల్లో ప్రతిఫలించిందని, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా, వాటర్, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో కొత్త అవకాశాలను లబ్ధి చేసుకునేందుకు సంస్థ సిద్ధంగా ఉందని అన్నారుబీ సిఎఫ్ఒ శ్రవంత్ రాయపూడి ఖర్చు నియంత్రణ, పనితీరు మెరుగుదలతో ఆదాయం బలపడిందని, శూన్య అప్పు స్థితి, శక్తివంతమైన నగదు ప్రవాహం భవిష్యత్ వృద్ధికి బలం ఇస్తున్నాయని తెలిపారుబీ ఈ త్రైమాసికంలో కొత్త ఆర్డర్లు ₹2,085 కోట్లతో ఆర్డర్ బుక్ ₹9,000 కోట్లను దాటగా, సమయపాలన, నాణ్యత ఆధారిత అమలుపై సంస్థ దృష్టి కొనసాగుతోంది.

## ఏషియన్ పెయింట్స్ క్యూ2 ఎఫ్వై26లో స్థిర వృద్ధి కొనసాగించింది

ఏషియన్ పెయింట్స్ ఆవిష్కరణ, ప్రాంతీయీకరణ, మార్కెటింగ్ బలోపేతంతో క్యూ2 ఎఫ్వై26లో బలమైన పనితీరును సాధించి, డెకరేటివ్ విభాగంలో 10.9% వాల్యూమ్ వృద్ధి, సుమారు 6% విలువ వృద్ధిని నమోదు చేసిందిబీ పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో ప్రాంతానుకూల కార్యక్రమాలు, సరికొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ, బ్రాండ్ నిర్మాణ చర్యలు డిమాండ్‌ను పెంచగా, బీటూబీ విభాగంలో ప్రభుత్వ-పరిశ్రమ ప్రాజెక్టులు రిటైల్ మాన్సూన్ మందగమనాన్ని సమతూకం చేశాయిబీ స్థూల మార్జిన్ మెరుగుదల, ఖర్చు నియంత్రణతో స్టాండలోన్ ఈబిటిడా మార్జిన్ 18.5%కి 230 బిపిఎస్ పెరిగి ఆరోగ్యకర లాభదాయకత సాధించగా, ముడి పదార్థ ధరల్లో స్థిరత్వం కారణంగా 18-20% మార్జిన్ మార్గదర్శకాన్ని సంస్థ కొనసాగిస్తోందిబీ బలమైన వివాహ సీజన్, పట్టణ ధోరణుల మెరుగుదల, అనుకూల డిమాండ్ సంకేతాలతో హెచ్2 ఎఫ్వై26పై సంస్థ సావధాన ఆశావాద దృక్పథంతో ఉందిబీ ఆటోమోటివ్-జనరల్ ఇండస్ట్రియల్ విభాగాలు ద్విగుణంక ఆదాయ వృద్ధిని కొనసాగించగా, అంతర్జాతీయ వ్యాపారం ఆసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికాలో 9.9% (స్థిర కరెన్సీలో 10.6%) వృద్ధి సాధించిందిబీ బ్రాండ్ బలోపేతం, ఆవిష్కరణలో దీర్ఘకాల పెట్టుబడి కొనసాగిస్తూ సంస్థ నిలకడైన పనితీరు, స్టేక్ హోల్డర్ విలువ సృష్టికి కట్టుబడి ఉంది.

## శరత్ ఇండస్ట్రీస్ క్యూ2 ఎఫ్వై26 వృద్ధి విశ్లేషణ

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ క్యూ2 ఎఫ్వై26 లో ఆదాయం మరియు లాభాలను గణనీయంగా పెంచింది. ఆ కంపెనీ వివిధ భూభాగాల్లో వ్యాపారం విస్తరించడం, కొత్త మార్కెట్లలో ప్రవేశించడం, మరియు ప్రస్తుత కస్టమర్ల కోసం కొత్త ఉత్పత్తులను పరిచయం చేయడం ద్వారా వృద్ధిని సాధించింది. రష్యా మరియు చైనా మార్కెట్లలో ఎగుమతులు పెరిగి, అమెరికా టారిఫ్ ప్రభావాన్ని తగ్గించాయి, అయితే అమెరికా ఎగుమతులు కొనసాగాయి. ఆదాయం పెరుగుదల నేరుగా మార్జిన్ పెరుగుదలగా అనువదించబడలేదు, ఎందుకంటే రా మెటీరియల్ ధరల అస్థిరత, షిప్‌మెంట్ ఆలస్యాలు మరియు ఇతర మార్కెట్లకు సరిపడే ప్రాసెసింగ్ ఖర్చులు ప్రభావితం చేశాయి. కంపెనీ ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచడం, సరఫరా శృంఖల భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మరియు ఉత్పత్తి ఆవిష్కరణ ద్వారా లాభదాయకతను కాపాడటానికి కృషి చేస్తోంది. గుజరాత్ భాగస్వామ్యంతో పాన్-ఇండియాలో ఉనికిని విస్తరించడంతో, భవిష్యత్తులో స్కేలబిలిటీ, సరఫరా శృంఖల బలవృద్ధి, మరియు వినూత్నతపై దృష్టి పెట్టి, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నిర్యాత ప్రోత్సాహన్ మరియు నిర్యాత దిశా పథకాల ద్వారా కొత్త మార్కెట్లలో ప్రవేశం మరింత సులభతరం అవుతుంది.

## ఆక్మే ఫిన్టేడ్ హెచ్1 ఎఫ్వై26 లాభం 17% వృద్ధి

ఆక్మే ఫిన్ట్రేడ్ (ఇండియా) లిమిటెడ్ హెచ్1 ఎఫ్వై26లో నికర లాభంలో 17.32% పెరుగుదలను నమోదు చేసింది, ₹19.65 కోట్లు సాధిస్తూ, గత సంవత్సరంలో ₹16.75 కోట్లు ఉన్న స్థితితో పోల్చగా. ఈ వృద్ధి ప్రధానంగా రుణాల పంపిణీ పెరగడం మరియు వడ్డీ ఆదాయం వృద్ధి కారణంగా సాధించబడింది. స్థూల వడ్డీ ఆదాయం 54.15% పెరిగి ₹63.57 కోట్లు కాగా, నికర వడ్డీ ఆదాయం 49.30% పెరుగుతూ ₹40.33 కోట్లు రాబట్టింది. రుణాల డిమాండ్, ముఖ్యంగా వాహన రుణాలలో, అర్ధ-నగర మరియు గ్రామీణ మార్కెట్లలో స్థిరంగా ఉంది. మొత్తం ఆస్తులు (ఓయుఎం) 54.80% పెరగడం ద్వారా ₹767.46 కోట్లు చేరుకున్నాయి. కంపెనీ యొక్క మేజర్ నికర నష్ట శాతం తగ్గింది (నికర ఎన్‌పిఎ 1.43%) మరియు పెట్టుబడి సామర్థ్యం 51.68% వద్ద నిలిచింది. సిఇఒ అక్ష్ జైన్ ప్రకారం, ఎంఎస్ఎంఈ మరియు వాహన రుణాల లోపాలను లక్ష్యంగా పెట్టుకుని, కంపెనీ రుణ పుస్తకాన్ని మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉంది. అదనంగా, గోల్డ్ లోన్ వ్యాపారంలో ప్రవేశానికి బోర్డు ఆమోదం లభించింది. మంచి వంర్షపాతం, వ్యవసాయ ఆదాయ పెరుగుదలు, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రభావం, మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులు రుణ వృద్ధి మరియు ఆస్తి నాణ్యతను మెరుగుపరిచాయి.

## గోడ్‌జ్ కన్స్యూమర్ ముచ్‌స్టాక్‌ను 450 కోట్లు దాఖలు




గోడ్‌జ్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ మెన్స్ గ్రూమింగ్ బ్రాండ్ ముచ్‌స్టాక్‌ను ₹450 కోట్లు విలువతో అక్వైర్ చేసింది. 2017లో భాయందర్‌లోని విషాల్ లోహియా, రోనక్ బగాడియా స్థాపించిన ముచ్‌స్టాక్ ప్రారంభంలో సుమారు ₹10 కోట్ల రివెన్యూ వరకు పెరిగింది, కానీ 2023లో ఫేస్ వాష్ ఎస్కెయుపై దృష్టి పెట్టి వ్యాపారాన్ని పివాట్ చేసింది, ఇది ఇప్పుడు మొత్తం రివెన్యూను 90% కలిగి ఉంది. టీవీ లేదా పెర్ఫార్మెన్స్ మార్కెటింగ్‌కు బదులుగా, మైక్రో-ఇన్ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ మోడల్ ద్వారా ప్రోమోట్ అవుతుంది. ఆన్‌లైన్‌లో మెన్స్ ఫేస్ వాష్‌లో నంబర్ 2 స్థానం పొందింది మరియు ఆఫ్‌లైన్‌ను కలిపితే మార్కెట్‌లో మూడవ స్థానంలో ఉంది. కంపెనీ ప్రారంభంలో ₹3 లక్షలు పెట్టి, తరువాత ప్రతి సంవత్సరం లాభంలో ఉంది. ఈ అక్విజిషన్ ద్వారా విషాల్ మరియు రోనక్ కు 15,000 గుణాల పైగా రిటర్న్ లభించింది. గోడ్‌జ్ సపోర్ట్‌తో వారు వ్యాపారాన్ని కొనసాగిస్తారు, మరింత వనరులు అందిన తర్వాత వ్యాపారం మరింత వేగంగా పెరుగుతుందనే అంచనాలున్నాయి.

## యాస్ ఐలాండ్‌లో "స్ట్రేంజర్ థింగ్స్: ఎక్స్‌పీరియన్స్" ప్రారంభం

యాస్ ఐలాండ్‌లో ఫ్యాన్స్ ఇప్పుడు "స్ట్రేంజర్ థింగ్స్" విశ్వంలో డూబ్ అయ్యే అవకాశం పొందారు. హాకిన్స్ ల్యాబ్ నుండి అప్‌సైడ్ డౌన్ వరకు ప్రతి కోణంలో 80ల నాస్టాల్జియా మరియు సస్పెన్స్ అనుభవించవచ్చు. లైవ్ యాక్టర్స్, అడ్వాన్స్ 4డి టెక్నాలజీతో, సందర్శకులు డెమోగార్గన్స్‌ని ఎదుర్కొని ఎలెవెన్, మాక్స్‌లతో కలసి కథలో ప్రధాన పాత్రలు అవుతారు. మిక్స్-టేప్ ప్రాంతంలో ఫోటో-ఆప్స్, ట్రీట్స్ మరియు ఎక్స్‌క్లూజివ్ మర్చండైజ్‌తో 80ల కలరింగ్ ప్రపంచంలో తిరిగి వెళ్ళవచ్చు. స్కూప్స్ అహోయ్, ప్యాలెస్ ఆర్కేడ్ వంటి ప్రియమైన ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు. యాస్ ఐలాండ్‌లో థీమింగ్ ప్యాకేజీల ద్వారా సందర్శకులు టిక్కెట్లు, థీమ్ పార్క్ మరియు హోటల్ సాటేను కూడా అనుభవించవచ్చు, ఫ్యాన్స్ కోసం ఇది అసాధారణ, సస్పెన్సుల్ అనుభవం అవుతుంది.






"నువ్వు లేని దాని కోసం ప్రేమించబడటం కంటే, నువ్వు ఉన్న దాని కోసం ద్వేషించబడటం మేలు."
ఆంద్రీ గైడ్



"అపరిపూర్ణత అందం, పిచ్చితనం మేధావి మరియు పూర్తిగా బోరింగ్ కంటే పూర్తిగా హాస్యాస్పదంగా ఉండటం మేలు."
మార్లిన్ మన్రో



"మంచి స్నేహితులు, మంచి పుస్తకాలు మరియు నిద్రాణమైన మనస్సాక్షి: ఇదే ఆదర్శవంతమైన జీవితం."
మార్క్ ట్వైన్



# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

● 45 మంది హైదరాబాద్ వాసులు మృతి ● ఒకే కుటుంబంలో 18 మంది దుర్మరణం ● ప్రమాదం నుంచి బయటపడ్డ ఒకే ఒక వ్యక్తి షోయబ్ ● ఘటన వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్ ● ప్రధాని మోదీ, కేంద్రమంత్రులతో సహా పలువురు దిగ్భ్రాంతి ● మృతుల కుటుంబాలకు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు సంతాపం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటు చేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి చెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు డీజిల్ ట్యాంకర్ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మక్కా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. "మొత్తం 54 మంది బృందం నవంబరు 9న హైదరాబాద్ నుంచి జెద్దాకు వెళ్లింది. నవంబరు 23 వరకు టూర్ ప్లాన్ చేశారు. వీరిలో నలుగురు వ్యక్తులు ఆదివారం కారులో మదీనాకు వెళ్లారు. మరో నలుగురు మక్కాలోనే ఉండిపోయారు. మిగతా 46 మంది మక్కా నుంచి మదీనాకు బస్సులో బయల్దేరారు. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో ఈ బస్సు చమురు ట్యాంకర్ను ఢీకొట్టింది. ప్రమాదంలో 45 మంది చనిపోయారు. అబ్దుల్ షోయబ్ అనే వ్యక్తి ఒక్కరే బయటపడ్డారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో ఉన్నాడు" అని సజ్జనార్ తెలిపారు.ప్రమాదం పై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి పూర్తి వివరాలు సేకరించాలని సీఎస్కు ఆదేశం సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు ఉన్నారన్న సమాచారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన సీఎం పూర్తి వివరాలు తెలుసుకోవాలని సీఎస్, డీజీపీని ఆదేశించారు. తెలంగాణకు చెందిన వారు ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలకు రంగంలోకి దిగాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు దిల్లీలో ఉన్న కో ఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్ను అప్రమత్తం చేశారు. అలాగే జెద్దాలో ఉన్న కాన్సులేట్ జనరల్, రియాద్లోని డిప్యూటీ అంబాసిడర్తో మాట్లాడారు.

**సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు :** బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగు సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు అధికారులు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు: o91 79979 59754, o91 99129 19545

**మృతుల వివర్యాలు :** ఫ్లైజోన్ ట్రావెల్స్ ద్వారా 16 మంది ఆసిఫ్ నగర్ వాసులు సౌదీ అరేబియా వెళ్లారు. రహీమ్ ఉన్నీసా (60), రెహ్మా తబ్బీ (80), షెహనాజ్ బేగం (41), గౌసియా బేగం (46), అబ్దుల్ ఖలీద్ మహమూద్ (58), మహ్మద్ మౌలానా (64), అబ్దుల్ షోయబ్ మహ్మద్ (24), సోహెల్ మహ్మద్ (22), మస్తాన్ మహ్మద్ (55), పర్వీన్ బేగం (35), జకియా బేగం (47), షౌకత్ బేగం (57), పర్వీన్ బేగం (46), జహీన్ బేగం (19), మహ్మద్ మంజూర్ (50), మహ్మద్ అలీ (56) వెళ్లారు.

ఒకే కుటుంబంలో 18 మంది మృతి సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్లోని విద్యానగర్కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. నజీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు–డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి బస్సు ప్రమాదంపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి సౌదీ అరేబియాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో మృతుల్లో హైదరాబాద్కు చెందిన వారు ఉన్నారన్న వార్త మరింత దిగ్భ్రాంతికి గురిచేస్తోందన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆమె ప్రార్థించారు.

**సౌదీ ఘటన పై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి :** సౌదీ అరేబియా లో జరిగిన ఘోర బస్సు ప్రమాదం పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల్లో హైదరాబాద్ వాసులు ఉన్నారని సమాచారం తెలుసుకొని సౌదీ అరేబియా లో ఉన్న ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎన్నారై కమిటీ తో సమన్వయం చేసుకుంటూ వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మృతులకు ప్రగాడ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి :** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పవన్ కల్యాణ్, లోకేశ్ సంతాపం :** సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియా దేశంలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 42 మంది భారతీయులు దుర్మరణం చెందడం బాధాకరం. మృతి చెందిన వారిలో అత్యధిక మంది హైదరాబాద్ కు చెందిన ముస్లిం యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. వారి మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

**మోద్ధీ దిగ్భ్రాంతి :** సౌదీ బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియా అధికారులతో భారత సిబ్బంది నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. రియాద్, జెద్దాలోని భారత రాయబార కార్యాలయాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.



**స్పందించిన విదేశాంగ మంత్రి :** ఈ దుర్ఘటనపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్లోని భారత రాయబార కార్యాలయం, జెద్దాలోని కాన్సులేట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం, ముఖ్యంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌదీలోని భారత రాయబార కార్యాలయం ఈ ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరించి వారి కుటుంబాలకు సమాచారం అందించేందుకు సౌదీ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. మరోవైపు పోలీసులు ప్రమాదానికి గల కారణాలు ఏంటనే దానిపై విచారణ జరుపుతున్నారు. మరోవైపు మృతుల్లో తెలంగాణ, హైదరాబాద్ వాసులు ఉండటంతో వారు ఏ ఏజెన్సీ ద్వారా యాత్రకు వెళ్లారు తెలుసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం డ్రైవర్ అశ్రద్ధ వల్ల జరిగిందా ? రోడ్డు పరిస్థితులు కారణమా ? అన్నకోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైన బస్సు పూర్తిగా దగ్ధమైందని, బాధితులను గుర్తించడం చాలా సవాలుగా మారిందని అధికారులు పేర్కొన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా ఎలాంటి అధికార ప్రకటన



వెలువడలేదు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదం ఉమ్రా యాత్రలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 'సౌదీ అరేబియా ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులు వస్తుంటారు. కానీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. 2023లో కూడా ఇలాంటి ఒక ప్రమాదంలో 20 మంది యాత్రికులు మరణించారు. రోడ్డు భద్రతా మార్గదర్శకాలు జారీ చేస్తూ, ట్రావెల్ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాగా ఈ దుర్ఘటన యాత్రికుల భద్రతను మరింత పెంచాలి' అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సీఎం పదవికి నీతీశ్ రాజీనామా

● 20న కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం
● ఐదో పర్యాయం ముఖ్యమంత్రి పీఠంపై నితీష్
● 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం



పట్నా : బిహార్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు నీతీశ్ సీఎం పదవికి రాజీనామా చేశారు. నవంబరు 20న నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆ రోజున నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నారు. 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం ఉందని కేంద్ర మంత్రి, హిందుస్తాన్ అవామీ మోర్చా–ఎస్ అధిపతి జితన్ రామ్ మాంఝీ చెప్పారు.బీజేపీ నుంచి 16 మంది మంత్రులు, జేడీయూ నుంచి 14 నుంచి 15 మంది, లోక్జనశక్తి రామ్ విలాస్ పార్టీ నుంచి ముగ్గురు ఉంటారని మాంఝీ వెల్లడించారు. హిందుస్తాన్ అవామీ మోర్చా–ఎస్ నుంచి ఒకరు, రాష్ట్రీయ లోక్ మోర్చ్ నుంచి మరొకరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశముందని కేంద్ర మంత్రి మాంఝీ వివరించారు. ప్రభుత్వ ఏర్పాటుపై బీజేపీ బిహార్ ఎన్నికల ఇన్చార్జ్ ఉన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్తో మాంఝీ ఇప్పటికే చర్చలు జరిపారు. రాష్ట్రీయ లోక్ మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా కూడా ధర్మేంద్ర ప్రధాన్తో సమావేశమయ్యారు."మంత్రివర్గంలో స్థానం కోసం మేము చర్చించలేదు. ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పగలను బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఎంపికవుతారు. మేము ఎప్పుడూ కేబినెట్ ర్యాంక్, శాఖల కోసం ఒత్తిడి చేయలేదు. మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ ప్రశాంతంగా ఉన్నాం. ఈరోజు మా పార్టీ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. అందులో ఎలాంటి మంత్రిత్వ శాఖలు కోరకూడదని నిర్ణయం తీసుకున్నాం. వారు ఏం ఇచ్చినా తీసుకుంటాం. 46ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఏ స్థానం కోసం డిమాండ్ చేయలేదు." అని హిందుస్తాన్ అవామీ మోర్చా–ఎస్ అధిపతి ఙితన్ రామ్ మాంఝీ, అన్నారు. బిహార్ ప్రస్తుత మంత్రివర్గం సమావేశమై తదుపరి చర్యలు తీసుకునేందుకు సీఎం నీతీశ్ కుమార్కు అధికారం ఇస్తూ తీర్మానం చేసింది. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు వీలుగా ముఖ్యమంత్రి, మంత్రులు గవర్నర్కు రాజీనామా సమర్పించారు. అటు నవంబరు 21 నాటికి ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ పూర్తవుతుందని బీజేపీ బిహార్ శాఖ అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ వెల్లడించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుందని జైస్వాల్ వివరించారు. తర్వాత కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకుల సమక్షంలో ఎన్డీయే శాసనసభాపక్షం సమావేశం అవుతుందని, అక్కడ ముఖ్యమంత్రి ఎంపికకు సంబంధించిన లాంఛనాలు పూర్తి చేస్తామని వివరించారు. గాంధీ మైదాన్లో ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ప్రణాళికలు వేస్తున్నట్లు తెలిపారు. 1985 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించినా, లోక్దళ్ పార్టీ తరఫున హర్నౌత్ నుంచి గెలుపొంది తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు నీతీశ్ కుమార్. ఐదేళ్ల తర్వాత ఎంపీగా ఎన్నికయ్యారు. బిహార్లో రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగుతోన్న నేపథ్యంలో జార్జ్ ఫెర్నాండెజ్తో కలిసి 1994లో సమతా పార్టీని ఏర్పాటుచేశారు. 2000లో తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఆయన కేవలం వారం రోజులే (2000 మార్చి 3– 10) కొనసాగారు. అనంతరం జనతాదళ్ (యునైటెడ్)ను ఏర్పాటుచేసి, రాష్ట్రంలో మిత్రపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

# కశ్మీర్ సమస్యలు ఎర్రకోట వద్ద ప్రతిధ్వనించాయి

● జమ్ముకశ్మీర్ను సురక్షితం ఉంచుతామన్న హామీ గాలికి
● మోడీ విధానాల వల్ల ఢిల్లీ కూడా అసురక్షితంగా మారింది
● ప్రాణాలు పోయాల్సిన డాక్టర్, ఆర్డీఎక్స్తో ఇతరులని చంపుతున్నారు ● ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్రాన్ని విమర్శించిన మెహబూబా ముఫ్తీ



న్యూఢిల్లీ : దిల్లీ పేలుడు ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని జమ్ముకశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ విమర్శించారు. కశ్మీర్ సమస్యలు ఎర్రకోట ముందు ప్రతిధ్వనించాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా పెరుగుతున్న అభద్రతా భావాన్ని, జమ్ముకశ్మీర్లోని కేంద్ర ప్రభుత్వ విధానాల వైఫల్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆరోపించారు. శ్రీనగర్లో జరిగిన వర్కింగ్ గ్రూప్ సమావేశంలో మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'కశ్మీర్లో అన్నీ బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రపంచానికి చెబుతోంది. కానీ సమస్యలు ఎర్రకోట దగ్గరే ప్రతిధ్వనించాయి. జమ్ముకశ్మీర్ను సురక్షితం ఉంచుతామని మీరు హామీ ఇచ్చింది. కానీ ఆ హామీని నెరవేర్చడం బదులుగా, మీ విధానాల వల్ల దిల్లీ కూడా అసురక్షితంగా మారింది. కేంద్రంలో ఎంతమంది నిజమైన జాతీయవాదలు ఉన్నారో నాకు తెలియదు. బాగా చదువుకున్న యువకుడు, ఒక డాక్టర్, తన శరీరానికి ఆర్డీఎక్స్ కట్టుకుని తనను ఇతరులను చంపుకునే స్థితికి వెళ్లాడు. అంటే దేశంలో భద్రత లేదన్న మాట' అని ముఫ్తీ ఆరోపించారు.జాతీయ భద్రత కంటే విభజన రాజకీయాలకే ప్రాధాన్యత పెరిగిందని మెహబూబా ముఫ్తీ అన్నారు. 'హిందూ–ముస్లిం విద్వేష రాజకీయాలతో మీరు ఓట్లు పొందవచ్చు. కానీ దేశం ఏ దిశలో వెళుతోంది. దిల్లీలోని కొంతమంది దీన్ని అర్థం చేసుకుంటారా? లేక హిందూ–ముస్లింల మధ్య ఉన్న విభేదాలు ఎక్కువైతే, రక్తపాతం పెరిగి, తమకే మరిన్ని ఓట్లు వస్తాయని అనుకుంటున్నారా? దిల్లీ ప్రజలు మళ్లీ ఆలోచించాలని భావిస్తున్నా. దేశం ఒక కుర్చీ కంటే చాలా పెద్దది. కశ్మీర్ యువత ప్రమాదకర దారులు ఎంచుకునేందుకు కూడా ఈ విషపూరిత వాతావరణమే కొంతవరకు కారణం. ఇలా చేసే యువతకు నేను మళ్లీ చెప్పాలనుకుంటున్నా. మీరు చేసేది అన్ని విధాలుగా తప్పు. మీరు మీ ప్రియమైనవారి జీవితాలను నాశనం చేస్తున్నారు. పెద్ద రిస్క్ తీసుకోవడం వల్ల చాలా మంది అమాయకుల జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇది నన్ను చాలా బాధపెడుతోంది. ఇది మీకు మాత్రమే కాదు, మీ కుటుంబానికి, జమ్ముకశ్మీర్, యావత్ దేశానికే ప్రమాదకరం' అని ముఫ్తీ తెలిపారు.మరోవైపు దిల్లీ ఉగ్రదాడి దర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకున్న యువకుడి తండ్రి బలవన్మరణానికి ప్రయత్నించిట్లు ముఫ్తీ పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్ పోలీసులు కుల్గాం జిల్లా వాన్పోరా గ్రామానికి చెందిన డ్రై ఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ కుమారుడు జాసిర్ బిలాల్, అతడి సోదరుడు నబీల్ను అదుపులోకి తీసుకున్నారు.దిల్లీ పేలుడు ఘటనలో ఇప్పటికే ఆరుగురి అరెస్ట్ చేసినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్పందించారు. ' ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ఎవరినీ వదలము. ఆర్డీఎక్స్ ఎప్పుడు, ఎలా తీసుకొచ్చారు అన్నది ఇప్పుడే చెప్పలేం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకోవడం, ఉగ్రవాదులను అరెస్ట్ చేయండ ఏజెన్సీల విజయం' అని పేర్కొన్నారు.ఫరీదాబాద్ క్రైమ్ బ్రాంచ్ కూడా ఈ కేసులో విచారణ ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తోంది. ఆదివారం అల్–ఫలా యూనివర్సిటీకి ఒక యువకుడిని తీసుకొచ్చింది. అంతకుముందు ఉమర్, ముజమ్మిల్, షాహీన్ ముగ్గురు డాక్టర్లకు చెందిన రూ.20 లక్షల నిధుల లావాదేవీలను నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ డబ్బును జైషే మహమ్మద్ హ్యాండ్లర్ హవాలా నెట్వర్క్ ద్వారా మళ్లించారని అనుమానిస్తున్నాయి. ఇందులో రూ.3 లక్షలు పంటలకు ఉపయోగించే 26 క్వింటాళ్ల ఎన్పీకే ఎరువుకు ఖర్చు చేసినట్లు తెలిసిందని అన్నాయి. ఇది వ్యవసాయంలో వాడుతున్నప్పటికీ పేలుడు పదార్థాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. నిధుల నిర్వహణపై డాక్టర్ ఉమర్–ఉన్–నబి డాక్టర్ షాహీన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయని అధికారులు వెల్లడించారు. కుట్ర వెనుక ఉన్న ఆర్థిక సంబంధాలను దర్యాప్తు అధికారులు సేకరించడంలో సహాయపడటానికి ముజమ్మిల్ నుంచి కీలక ఆధారాలు లభించాయని వర్గాలు తెలిపాయి.



# రష్యాతో వ్యాపారం చేసారో అంతే

● ఈదేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తాం ● అతి తీవ్ర ఆంక్షలు ఉంటాయన్న అమెరికా ● సెనెట్ పరిశీలనలోని బిల్లుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు ● టార్గెట్లో భారత్, చైనా, బ్రెజిల్ తదితర దేశాలున్నట్టు సమాచారం

రష్యాతో వ్యాపార,వాణిజ్యాలు చేస్తున్న అన్ని దేశాలపై అతి తీవ్ర ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. రష్యా నుంచి ముడి చమురును కొనే, దాన్ని రీసేల్ చేసే దేశాలపై 500 శాతం దాకా సుంకాలను విధిస్తామని ఆయన వెల్లడించారు. ఈమేరకు కఠిన ప్రతిపాదనలతో కూడిన ఓ బిల్లును అధికార రిపబ్లికన్ పార్టీ అమెరికా సెనేట్లో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఒకవేళ ఆ బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోద ముద్ర లభిస్తే, తాను స్వాగతిస్తానని ట్రంప్ చెప్పారు. 500 శాతం సుంకాలను ఎదుర్కొనే దేశాల జాబితాలో ఇరాన్ను చేర్చాలని తాను సూచించానని, తప్పకుండా ఆ దేశాన్ని జాబితాలో చేరుస్తారని పేర్కొన్నారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్కు బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్ 2025' :** రష్యా వాణిజ్య భాగస్వాములపై 500 శాతం సుంకాలను విధించే ప్రతిపాదనతో కూడిన బిల్లును అధికార రిపబ్లికన్ పార్టీ సెనెటర్ లిండ్సే గ్రాహం, విపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంథాల్ కలిసి అమెరికా సెనెట్లో ప్రవేశపెట్టారు.ఈ బిల్లు పేరు 'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్ 2025'. 85 మంది సెనెటర్ల కనీస మద్దతుతో ఈ బిల్లును సెనెట్లో చర్చకు పెట్టారు. దీనికి సెనెట్లోని అత్యంత కీలకమైన 'విదేశీ సంబంధాల కమిటీ' ఏకగ్రీవ మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయి. ఈ బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం లభిస్తే, రష్యా వాణిజ్య భాగస్వాములపై 500 శాతం సుంకాలను విధించే అధికారం ప్రెసిడెంట్ ట్రంప్ చేతికొస్తుంది. ఈ అధికారంతో ప్రధానంగా చైనా, భారత్లను ట్రంప్ లక్ష్యంగా చేసుకునే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక ఇరాన్, ఉత్తర కొరియాలాంటి దేశాలు ఎలాగూ ఆ జాబితాలో ఉంటాయి. ఇప్పటికే ఉక్రెయిన్లోని చాలా భూభాగాన్ని రష్యా ఆర్మీ ఆక్రమించుకుంది. ఇప్పుడు తూర్పు ఉక్రెయిన్లోని కీలకమైన రైల్వే హబ్ 'పొక్రోవ్స్క్'ను స్వాధీనం చేసుకోవడంపై పుతిన్ సేనలు ఫోకస్ పెట్టాయి. గత కొన్ని రోజులుగా ఉక్రెయిన్పై భీకర వైమానిక దాడులను రష్యా చేస్తోంది. మరోవైపు ఉక్రెయిన్ కూడా రష్యాలోని ముడి చమురు రిఫైనరీలపై దాడులు మొదలుపెట్టింది. ఈ యుద్ధం తీవ్రరూపు దాలుస్తున్న తరుణంలో రష్యా మిత్రదేశాలపై 500 శాతం సుంకాలను విధించే అధికార దండాన్ని సిద్ధం చేసుకోవడంపై ట్రంప్ ఫోకస్ చేస్తుండటం గమనార్హం.

**అలస్కా భేటీ తర్వాత కూడా ఆగని యుద్ధం :** కొన్ని నెలల క్రితమే అమెరికాలోని అలస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ట్రంప్ భేటీ అయ్యారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని, శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఈ భేటీ తర్వాత ఉక్రెయిన్పై రష్యా దాడుల తీవ్రత మరింత పెరిగింది. దీంతో రష్యాతో, రష్యా మిత్రదేశాలతో కఠినంగా వ్యవహరిస్తేనే పరిస్థితులు అదుపులోకి వస్తాయనే అభిప్రాయానికి ట్రంప్ వచ్చారని పరిశీలకులు అంటున్నారు. ఈక్రమంలోనే రష్యాను ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను వేగవంతం చేశారని చెబుతున్నారు. 500 శాతం సుంకాల అంశాన్ని ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

**చైన్యా, భారత్, బ్రెజిల్లపై భారీ సుంకాలు :** ఈ ఏడాది జులైలో సెనెటర్లు లిండ్సే గ్రాహం(రిపబ్లికన్ పార్టీ), రిచర్డ్ బ్లూమెంథాల్ (డెమొక్రటిక్ పార్టీ) ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. రష్యా వాణిజ్య భాగస్వాములుగా ఉన్న చైనా, భారత్, బ్రెజిల్లపై భారీ సుంకాలను విధిస్తేనే, రష్యా –ఉక్రెయిన్ యుద్ధం ఆగుతుందని వారు అభిప్రాయపడ్డారు. రష్యా మిత్రదేశాలను సుంకాలతో కట్టడి చేస్తేనే, ఉక్రెయిన్పై దాడులు చేస్తున్న రష్యా సైన్యానికి ఆర్థిక వనరుల కొరత ఏర్పడుతుందన్నారు. రష్యా ఆర్థిక మూలాలను బలహీనపరిస్తేనే ఉక్రెయిన్పై దాడుల తీవ్రత తగ్గుతుందనే భావనలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం పలు దేశాలు వాణిజ్యం ద్వారా రష్యాకు ఆర్థిక వనరులను సమకూరుస్తూ పరోక్షంగా ఉక్రెయిన్ యుద్ధంలో భాగస్వామ్యం అవుతున్నాయని అమెరికా సర్కారు ఆరోపిస్తోంది. ఇప్పటికే భారత్పై 50 శాతం దిగుమతి సుంకాలను అమెరికా విధిస్తోంది. ఇందులో 25 శాతం సుంకాన్ని, కేవలం రష్యా నుంచి ఆయిల్ను కొంటున్నందుకే విధిస్తోంది. అయితే ఈ ఏడాది అక్టోబరులో ట్రంప్ మరో కీలక ప్రకటన చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలును భారత్ చాలావరకు తగ్గించిందని ఆయన చెప్పారు. ఆ మేరకు భారత్పై విధించిన సుంకాలను తగ్గిస్తామన్నారు.ఓవైపు అమెరికా, మరోవైపు ఐరోపా దేశాలు రష్యాపై ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ ఉక్రెయిన్పై దాడులను రష్యా ఆపడం లేదు. ఆసియాలోని పలు పెద్ద దేశాలతో వాణిజ్య సంబంధాల వల్లే రష్యా ఆర్థిక మూలాలు ఇప్పటికీ బలంగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇప్పుడు ఆ వాణిజ్య సంబంధాలను అడ్డుకునే ప్రయత్నాల్లో అమెరికా ఉంది. ఈ దిశగా అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతాయో, కావో వేచిచూడాలి.

# బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు మరణ శిక్ష

● దోషిగా తేల్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ● మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలు ● తీర్పు గురించి ఎవరు భయపడవద్దని షేక్ హసీనా సందేశం ● అయినా ఆగని హింస - దేశ వ్యాప్తంగా పలు చోట్ల ప్రభుత్వ ఆస్తులు దగ్ధం

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ మరణ శిక్ష విధించింది. ఆమెపై దాఖలైన హత్యానేరం కేసుల్లో ఈ మేరకు తీర్పు వెలువరించింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల వాదనలు విన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ సోమవారం ఆమెను దోషిగా తేల్చింది. గత ఏడాది జులై–ఆగస్టుల్లో జరిగిన ఆందోళనల్లో 1400 మృతి చెందారని ఐసీటీ న్యాయమూర్తి వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వారిని చంపేయమని ఆమె ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.కాగా . మరోవైపు ఈ తీర్పు గురించి ఎవరు భయపడవద్దని షేక్ హసీనా ఆడియో సందేశం పంపించారు. బంగ్లాదేశ్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆందోళనకారులు కార్లకు నిప్పంటించారు. చెట్లను అడ్డుగా పెట్టి, ఓ జాతీయ రహదారిపై రాకపోకలకు ఆటంకం కలిగించారు. రోడ్లపైకి పెద్ద ఎత్తు చేరి ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్లోని యూనస్ ప్రభుత్వం సైన్యం, పోలీసులతోపాటు బోర్డర్ గార్డులను రంగంలోకి దించింది. ఎవరైనా ప్రాణహాని తలపెట్టేలా ఆందోళనలు చేస్తే వారిపై కాల్పులు జరపొచ్చని పోలీసులను ఆదేశించింది. ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. గత గురువారం నుంచి బంగ్లాదేశ్లో పేలుళ్లు జరుగుతూనే ఉన్నాయి.మరోవైపు తనపై వచ్చే తీర్పు గురించి ఎవరు భయపడవద్దని షేక్ హసీనా ఓ ఆడియో సందేశం పంపించారు. తమ పార్టీ అవామీ లీగ్ వెబ్సైట్లో అప్లోడ్ చేశారు. 'ఈ దాడులు, కేసులు కొత్తవి కావు. నాకు శిక్ష ఏమి వచ్చినా భయపడవద్దు. వాళ్లు నన్ను విచారిస్తే చేసుకోండి. నాకు ఫర్వాలేదు. ఇది దేవుడు ఇచ్చిన జీవితం. ఏదొక రోజు మరణించాల్సిందే. కానీ నేను ప్రజల కోసం పనిచేస్తున్నా. అలాగే చేస్తూనే ఉంటా. జాగ్రత్తగా వేసిన పథకం ప్రకారం నన్ను అధికారంలోనుంచి తొలగించినట్లు యూనస్ స్వయంగా చెప్పారు. ఆయన అధికార దాహి.మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 7 ప్రకారం, ఎవరైనా బలవంతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని తొలగిస్తే శిక్షార్హులు. యూనస్ అదే చేశారు. నా మీద పెట్టిన కేసులు పూర్తిగా తప్పుడు. కోర్టులో ఎవరైనా తప్పుడు ఫిర్యాదు చేస్తే వాళ్లపై కూడా శిక్ష ఉంటుందిఒక రోజు అది జరుగుతుంది' అని హసీనా తెలిపారు.తీర్పులోని కొన్ని అంశాలను ప్రభుత్వ యాజమాన్యంలోని బీటీవీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అధికారిక ఫేస్బుక్ పేజీలో ప్రసారం చేస్తామని పేర్కొన్నారు. హసీనాను అరెస్టు చేయకపోతే లేదా 30 రోజుల్లోపు లొంగిపోకపోతే ఆమె అప్పీల్ చేయడాన్ని చట్టం నిషేధిస్తుందని చెప్పారు. తీర్పు ఎలా ఉన్నా అమలు చేస్తామని అని ప్రభుత్వ తాత్కాలిక సలహాదారు జహంగీర్ ఆలం చౌదరి అన్నారు. దేశవ్యాప్తంగా భద్రతా దళాలు పై అలర్ట్లో ఉన్నాయి.

అంతకుముందు షేక్ హసీనా కుమారుడు, సలహాదారుడు సజీబ్ వాజెద్ , పార్టీపై నిషేధం కొనసాగితే ఆమె అవామీ లీగ్ మద్దతుదారులు వచ్చే ఫిబ్రవరిలో జరిగే



జాతీయ ఎన్నికలను అడ్డుకుంటారని హెచ్చరించారు. అలాగే ప్రత్యేక ట్రిబ్యూనల్ హసీనాకు మరణశిక్ష విధించే అవకాశం ఉందని అన్నారు. కానీ ఆమె తన భారత్లో సురక్షితంగా ఉంటుందని తెలిపారు.విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్ను వీడి భారత్కు వచ్చారు. నాటినుంచి ఆమె దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.నా మీద పెట్టిన కేసులు పూర్తిగా తప్పుడు. కోర్టులో ఎవరైనా తప్పుడు ఫిర్యాదు చేస్తే వాళ్లపై కూడా శిక్ష ఉంటుందిఒక రోజు అది జరుగుతుంది' అని హసీనా తెలిపారు.తీర్పులోని కొన్ని అంశాలను ప్రభుత్వ యాజమాన్యంలోని బీటీవీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అధికారిక ఫేస్బుక్ పేజీలో ప్రసారం చేస్తామని పేర్కొన్నారు. అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా పలు జాతీయ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆ హింస్మాతకక ఘటనల్లో 500మందికి పైగా మరణించారు.



# చంద్రబాబు - లోకేష్‌ల విజన్ ఫలితం

● రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాక ● సమ్మిట్ విజయం కావడంతో వైసీపీ నేతలకు మింగుడు పడటం లేదు
● శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ సీఐఐ సమ్మిట్ మూడు రోజుల పాటు దిగ్విజయంగా సాగి, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 17 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ సమ్మిట్ లో ఏకంగా 13.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దాదాపు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించింది. దీనికి హర్షించాల్సింది పోయి వైసీపీ దొంగల ముఠా, చంచల గూడ జైలు పార్టీ ఓర్వలేకపోతుంది. సాక్షి పాంప్లెయిట్ లో విషప్రచారం చేస్తుంది. 2014 – 19 మధ్య 5.5 లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగా కల్పించారు. పరోక్షంగా మరో 5 లక్షల ఉద్యోగాలు వచ్చాయని అప్పటి మంత్రి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. అందులో భాగంగానే లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకి, కియా వంటి పరిశ్రమలు రావడం జరిగింది. 2019–24 మధ్య పరిశ్రమలన్నింటిని జగన్ వెళ్లగొట్టాడు. పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో జగన్ విఫలమయ్యాడు. వారిని వేధించి కక్ష రాజకీయాలకు రాష్ట్ర యువత భవిష్యత్ ను దెబ్బకొట్టాడు. పరిశ్రమలకు కావాల్సిన అన్ని వసతులను సీఎం చంద్రబాబు కల్పించడంతో ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. పరిశ్రమలకు కావాల్సిన నీటి వసతి, ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తామని వారికి భరోసా కల్పించడంతోనే నేడు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పెట్టుబడుల కోసం తిరగని దేశం లేదు. ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను ఏపీకి తీసుకురావడంలో వారు కఠోరంగా శ్రమించారు. జగన్ హయాంలో మాదిరి పరిస్థితి ఉండదని పారిశ్రామిక వేత్తలకు హామీ ఇవ్వడంతోనే చంద్రబాబు, లోకేష్ లను నమ్మి మాత్రమే ఏపీకి పరిశ్రమలు వచ్చాయి. గతంలో ఏడు విమానాశ్రయాలు ఉంటే మరో ఏడు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. గతంలో 4 పోర్టులు ఉంటే... నేడు మరో నాలుగు మచిలీపట్నం, రామయపట్నం, కాకినాడ, శ్రీకాకుళంలో పోర్టులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. విశాఖ రైల్వే జోన్ కు రూ.10 వేల కోట్లు కేంద్రం నుంచి సాధించారు. రహదారుల అభివృద్ధికి రూ.70 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. పోలవరం పూర్తయితే 20 టీఎంసీల నీరు పరిశ్రమలకు అందించవచ్చు. వాటి నిర్మాణం ఎంటి ప్రాజెక్టుల పురోగతిని క్లియర్ గా వివరించడంతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చారు. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి తీసుకురావడంలో మంత్రి లోకేష్ విశేషంగా కృషి చేశారు. విశాఖను ఐటీ సిటీగా డేటా సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

**పరిశ్రమల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు**

వైసీపీ హయాంలో ఉద్యోగాలు లేవు. అన్ని నిరుద్యోగుల ఆత్మహత్యలే. 4100 మంది నిరుద్యోగులను జగన్ బలితీసుకున్నాడు. యువతను డ్రగ్స్, గంజాయిలకు బానిసలు చేసి యువత భవిష్యత్ ను నాశనం చేశాడు. వైసీపీ హయాంలో కదిరిలో గొడ్డలి పరిశ్రమ, పులివెందులలో బాంబుల పరిశ్రమలు పెట్టారు . కియా ప్రతినిధులను వైసీపీ నేతలు బెదిరించడంతో 19 కియా అనుబంధ సంస్థలు వెనుదిరిగాయి. వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రలో లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ కంపెనీలను వెళ్ళగొడితే నేడు అదే ఉత్తరాంధ్రకి గూగుల్ తో పాటు అనేక ఐటీ కంపెనీలను వేల కోట్ల పెట్టుబడులు లోకేష్ తీసుకొచ్చారు. వైసిపి హయాంలో రాయలసీమలో అమర్ రాజా, కియా అనుబంధ సంస్థలను వేధించి తరిమేస్తే... నేడు అదే రాయలసీమలో సోలార్ ప్లాంట్, డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తో పాటు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు. కోడిగుడ్డు అమర్నాథ్ పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. వైసీపీ హయాంలో చేపల మార్కెట్లు, అప్పడాల పరిశ్రమలను తీసుకొచ్చారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఒక్క అమరావతిలో రూ.48 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

నాడు అమరావతిలో క్యాపిటల్ స్టార్టప్ కోసం సింగపూర్ ప్రతినిధులు వస్తే... జగన్ పోలీసుల్ని సింగపూర్ పంపించి ఆంధ్రకు వస్తే అరెస్టు చేస్తామంటూ వారిని బెదిరించారు. నేడు అదే అమరావతిలో క్వాంటం వ్యాలీతోపాటు వేలకోట్ల పెట్టుబడులు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కింది. అన్నింటికి మించి స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యన భ్యసించిన నారా లోకేష్.. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే ఏం కావాలి సంపూర్ణ అవగాహన రీసెర్చ్, ఫ్యూచర్ తాట్ ప్రాసెస్, ఎనాలసిస్ వల్లే పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. రాష్ట్రం కోసం ఇంతలా శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ గారికి సెల్యూట్.

అన్ని జిల్లాల సమాన అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ విశాఖ సీఐఐ సమ్మిట్ లో అదే స్పష్టమైంది. దాదాపు 12 రంగాల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 613 ఎంఓయూలతో 16 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేశారు. కర్నూలులో డ్రోన్ సిటీ, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో స్పేస్ సిటీల ఏర్పాటుతో వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి చెందిన దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి.

గూగుల్ డేటా సెంటర్, ఇతర ఐటీ కంపెనీల ద్వారా ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఇలా అన్ని ప్రాంతాల ప్రజలకు సంక్షేమం అందిస్తూనే పరిశ్రమల ఏర్పాటుతో అన్ని జిల్లాల్లో సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. చంద్రబాబు, లోకేష్ కఠోర శ్రమ, పట్టుదల కారణంగానే ఏపీకి అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి వచ్చాయి. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారు.

# ఉండవల్లి వద్ద రెండో ఎత్తిపోతల పథకం

● రూ.595.01 కోట్ల వ్యయం ● వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు సూచనల మేరకు అంచనాలు
● ఈ రెండు ఎత్తిపోతల పథకాల సామర్థ్యం 12,350 క్యూసెక్కులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిని వరద ముంపు నుంచి కాపాడేందుకు పెద్ద ప్రయత్నమే జరుగుతోంది.తొలి విడత నిర్మించిన ఎత్తిపోతల పథకం అమరావతిని వరదల నుంచి పూర్తి స్థాయిలో రక్షణ కల్పించలేకపోవడంతో రెండో ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉండవల్లి వద్ద రూ.595.01 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు 8,400 క్యూసెక్స్ సామర్థ్యం కలిగి ఉంటుంది. మొదటి పథకంతో కలిపి మొత్తం 12,350 క్యూసెక్స్ వరద నీటిని కృష్ణా నదిలోకి పంపనుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ సూచనల మేరకు రూపొందిన ఈ పథకం అమరావతి సస్టైనబుల్ క్యాపిటల్ సిటీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కీలకమైనది.కొండవీటి వాగు (29 కి.మీ. పొడవు) వర్షాకాలంలో 470 క్యూమెక్స్ వరకు నీటిని తీసుకువచ్చి, పాలవాగు, కోటళ్ళ వాగులతో కలిసి రాజధాని ప్రాంతాన్ని ముంచెత్తుతుంది. 2018లో రూ.237 కోట్లతో నిర్మించిన మొదటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 5,000 క్యూసెక్కుల సామర్థ్యంతో పరిమితమైంది. 2024లో రెండుసార్లు సంభవించిన వరదలు కారణంగా రాజధాని ప్రాంతం ఆందోళనకు గురయింది. రూ.15,000 కోట్ల రుణాలు ఆమోదించిన ఈ బ్యాంకులు వరద నివారణ లేకుండా మిగతా పనులు ముందుకు సాగకూడదని హెచ్చరించాయి. ప్రకాశం బ్యారేజీ సమీపంలోని ఉండవల్లి వద్ద నిర్మించనున్న ఈ ఫడ్ పంపింగ్ స్టేషన్–2, 1/100 సంవత్సరాల వరద (222 మి.మీ./24 గంటలు)ను నిర్వహించగలదు. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చేపట్టిన పనులు డిజైన్, నిర్మాణం, టెస్టింగ్, కమిషనింగ్ తోపాటు 15 సంవత్సరాల మెయింటెనెను కలిగి ఉంటాయి. డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (%ఞూ=%) సిద్ధమై టెండర్లు పిలిచారు. ఈ పథకం వల్ల రాజధాని ఇన్ఫ్రాస్ట్రక్చర్ రక్షణతో పాటు వరద నష్టాలు తగ్గుతాయి. కృష్ణా నుంచి 0.35 టిఎంసీ నీటిని లిఫ్ట్ చేసి కాలువల మెయింటెనెన్స్కు కు ఉపయోగిస్తారు. అయితే నిర్మాణంలో 41.5 మిలియన్ క్యూబిక్ మీ. మట్టి తొలగింపు, 500–529 చెట్లు నరికివేత, 137 కుటుంబాల వలసలు సవాళ్లుగా



ఉన్నాయి. ఎన్విరాన్మెంటల్ మేనేజ్ మెంట్ ప్లాన్ ద్వారా ఈ ప్రభావాలు నియంత్రించనున్నారు. ఏపీ క్యాబినెట్ ఇటీవల అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఇచ్చింది. అక్టోబర్ లో రైతులు 40.25 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కు స్వచ్ఛందంగా ఇవ్వడం సానుకూల సంకేతం. ప్రపంచ బ్యాంకు రెండో ట్రాన్స్ (200 మిలియన్లు) డిసెంబర్ లో విడుదలైతే పనులు వేగం పుంజుకుంటాయి. 2026 నాటికి పూర్తయితే అమరావతి వరల్డ్ క్లాస్ సిటీగా మారనుంది.

# బాబా శతజయంతికి ఏర్పాట్లు పూర్తి

● నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక ● రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టపర్తికి ● 6000 కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలు మొహరింపు ● డ్రోన్లతో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షణ
● నేటి సత్య సాయి రథోత్సవానికి ఏర్పాట్లు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతోత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. శతజయంతోత్సవాలు కనీ విని ఎరుగని రీతిలో సత్య సయి ట్రస్ట్ ఏర్పాట్లు చేశారు. పుట్టపర్తి రహదారులు ప్రశాంతి నిలయం పరిసరాలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దారు. శత జయంతి వేడుకలు కేవలం ఆధ్యాత్మిక వేడుకగా కాకుండా పుట్టపర్తి చరిత్ర ప్రపంచానికి మరింతగా తెలిసేలా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

**నేడు చంద్రబాబు, వెంకయ్య నాయుడు, పవన్‌కళ్యాణ్ రాక....**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మంగళవారం సాయంత్రానికి పుట్టపర్తికి చేరుకోనున్నారు. చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం అనంతపురం చేరుకొని అక్కడ మీద కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం పుట్టపర్తి చేరుకుంటారు. అదేవిధంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మంగళవారం హైదరాబాదు నుంచి నేరుగా పుట్టపర్తి వస్తారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా విజయవాడ నుంచి నేరుగా పుట్టపర్తి చేరుకుంటారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం రాత్రి పుట్టపర్తి లోనే బస చేస్తారు. బుధవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే మహిళా దినోత్సవంతో పాటు సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

**రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీరాక....**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఉదయం ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి కి చేరుకుంటారు. మొదట సాయి కుల్వంతాలు నందు సత్యసాయి సమాధిని దర్శించుకుని అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. హిల్ వ్యూ స్టేడియం నందు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సత్య సాయి జయంతి వేడుకల్లో పాల్గొంటున్నట్లు సత్య సాయి ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్ కూడా బుధవారం నరేంద్ర మోడీ పాల్గొనే కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

**ప్రధాని పర్యటనకు పటిష్ట భద్రత....**

పుట్టపర్తిలో జరగనున్న ప్రధానమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని భద్రతా వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఏజెన్సీలు కూడా పటిష్టం చేశాయి. ఇటీవలనే ఢిల్లీలో ఉగ్రవాదుల దాడి జరిగిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత వ్యవస్థ




కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, దేశవ్యాప్తంగా పలువురు వివిధ వస్తున్న దృష్ట్యా కని విని ఎరుగని రీతిలో ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ప్రత్యేక రిజర్వు బలగాలను ఇంటలిజెన్స్ విభాగాల నుంచి 3,000 మంది పోలీసులు జిల్లాకు సంబంధించి మరో 2000 వేల మంది పైగా పోలీస్ యంత్రాంగం విధుల్లో పాల్గొంటుందన్నారు. వీరితోపాటు గ్రే హౌండ్స్, ప్రత్యేక పోలీసులు యాంటీ, సపోర్టేస్ విభాగాలు, బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**నేడు సత్య సాయి రథోత్సవం.....**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం సత్య సాయి రథోత్సవాన్ని సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే రథోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటివరకు వేణుగోపాల స్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తుండగా ఇకపై జయంతోత్సవాల నుంచి సత్య సాయి రథోత్సవం నిర్వహించేందుకు సత్యసాయి ట్రస్టు తీర్మానించిందని ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తెలిపారు. ప్రత్యేకంగా తయారు చేయించిన 30 అడుగుల వెండి రథంపై సత్యసాయి ఊరేగింపు ఉంటుందన్నారు. దేశ విదేశాలకు చెందిన లక్షలాదిమంది భక్తులు ఈ రథోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ప్రతి ఏటా నవంబర్ 18వ తేదీన జరిగే ఈ రథోత్సవాన్ని ఆలకించడానికి లక్షల్లో భక్తులు వస్తున్న సందర్భంగా పోలీస్ బందోబస్తు అణువణువునా నిఘా ఉంచారు. ఉగ్రదాడి నేపథ్యంలో అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీలు చేస్తూ పోలీసులు తనదైన రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి

● గిరిజనులకు సేవ చేసే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నా
● ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
● ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోళ్ల బొజ్జిరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఆదివాసి కుటుంబానికి చేరేలా నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ రోడ్డు లోని ఆర్ అండ్ బిల్డింగ్ లో గల ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నూతన చైర్మన్ గా సోళ్ల బొజ్జి రెడ్డి, కమిషన్ సభ్యులు గా జీ. సునీత, కె. లక్ష్మి, కె. మల్లేశ్వరరావు, కె. సాయిరాము, పి. వెంకటప్ప లు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలకు సేవ చేసేందుకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గిరిజన తెగలకు సేవ చేయాలనే నా సంకల్పం నెరవేరినందుకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఆదివాసీ ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో రహదారులు, త్రాగు నీరు వంటి మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెడతానన్నారు. గిరిజనులకు సంబంధించి తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానని ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

# కొత్త వరి సాగులో చిగురించిన ఆశలు..!

● తుపానును తట్టుకునే కొత్త వరి వంగడం ● ఆర్జీఎల్ 7034 ● ప్రయోగాత్మకంగా సాగును విజయవంతం చేసిన రైతు
● ప్రతిభ చూపిన వీర్లపాలెం రైతు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సన్న బియ్యం కొరతను అధిగమించేందుకు కొత్త వరి వంగడం ఆవిష్కరణ జరిగింది. ఆర్జీఎల్ 7034 పేరుతో వంగడాన్ని డాక్టర్ పీవీ సత్యనారాయణ రూపొందించారు. బీపీటీ కన్నా అధిక దిగుబడి, తెగుళ్లు, తుపానును తట్టుకునే సామర్థ్యం కలిగిన వంగడంగా గుర్తించారు. రైతు పొలంలో ప్రయోగాత్మక సాగు విజయవంతం చేసి రికార్డు సృష్టించారు ఆసక్తి కరమైన.వివరాలు ఇలా వున్నాయి. రాష్ట్రంలో సన్న బియ్యానికి రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఓ కొత్త వరి వంగడాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చారు. 'ఆర్జీఎల్ 7034' పేరుతో రూపొందించిన ఈ రకం.. అధిక దిగుబడి ఇవ్వడమే కాకుండా తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా తట్టుకుంటోంది. భవిష్యత్తులో సన్న బియ్యం కొరతను అధిగమించేందుకు ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ పరిశోధనా సంచాలకులు, ఎంఎస్ స్వామినాథన్ అవార్డు గ్రహీత డాక్టర్ పీవీ సత్యనారాయణ ఈ కొత్త వంగడానికి రూపకల్పన చేశారు. ఎన్ఎల్ఆర్ 34449 రకాన్ని చిట్టి ముత్యాలతో సంకరణం చేసి దీన్ని అభివృద్ధి చేశారు. 140 రోజుల పంట కాలం ఉండే ఈ రకం.. ఎకరాకు 35 నుంచి 40 బస్తాల దిగుబడిని ఇస్తుంది. ప్రస్తుతం రైతులు ఎక్కువగా సాగు చేస్తున్న బీపీటీ 5204 రకంతో పోలిస్తే ఇది ఎకరాకు 10–15 బస్తాలు అధికం. అంతేకాకుండా దోమ పోటు, ఎండాకు తెగులును తట్టుకోవడంతో పాటు ఇటీవల సంభవించిన మొంథా తుపాన్కు కూడా పంట పొలాల్లో పడిపోలేదని పరిశీలనలో తేలింది.గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం వీర్లపాలెంకు చెందిన రైతు ఆళ్ల మోహన్రెడ్డి తన పొలంలో ఈ వంగడాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేసి సత్ఫలితాలు సాధించారు. తుపాన్ సమయంలో తన పొలంలోని ఆర్జీఎల్ 7034 పైరు నిలబడగా, పక్కనే ఉన్న బీపీటీ రకం పూర్తిగా నేలకొరిగిందని ఆయన తెలిపారు. ఈ కొత్త వంగడంపై రైతు మోహన్రెడ్డి మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు 40 సన్న రకాలు సాగు చేశాను. ఆర్జీఎల్ 7034 నిజంగా ఓ గేమ్ చేంజర్. పెట్టుబడి, తెగుళ్లు చాలా తక్కువ. ఎకరాకు ఒక్క బస్తా యూరియా మాత్రమే వాడాను. ఒక్కసారే పురుగుమందు పిచికారీ చేశాను. తుపాను వచ్చినా పైరు పడిపోలేదు" అని తన అనుభవాన్ని వివరించారు. డాక్టర్ సత్యనారాయణ రూపొందించిన వరి వంగడాలు ఇప్పటికే దేశంలోని 16 రాష్ట్రాల్లో సాగవుతుండటం విశేషం.

## ప్రత్యేక పోలీసులు యాంటీ, సపోర్టేస్ విభాగాలు, బాంబు స్క్వాడ్ సిబ్బంది వైసీపీ

● మైనార్టీ నేత షేక్ జావీద్ అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు
● కన్నతల్లిపై కొడుకు దౌర్జన్యం.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
● 15 ఏళ్లుగా సాగుతున్న భూమి వివాదం.. దాడులు, బెదిరింపులు
● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
● గృహ నిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతపురానికి చెందిన జి. లక్ష్మీ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. సుమారు 25 ఏళ్లుగా అనంతపురం పట్టణంలో కూలిపని చేసుకోని జీవనం సాగిస్తున్నాం. అప్పటి తహసీల్దార్ సర్వే నెం. 1966–2 ప్లాన్ నెం. 18 నివాసం కోసం 1 1/4 సెంట్ల స్థలం డిఫారం పట్టా మంజూరు చేశారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన అప్పట్లో ఇళ్లు నిర్మించుకోలేదు. కుటుంబ జీవనాధారం కోసంణ బెంగుళూరుకు వలస వెళ్లాం. 2000 సంవత్సరంలో తిరిగి అనంతపురం వచ్చాం. తన పేరు ఉన్న స్థలం తనపేరుపై ఉందో లేదో తెలుసుకోవడానికి ఆర్టీఐ ద్వారా తహసీల్దార్ ను అడిగాను. సమాచార హక్కు చట్టం కింద ఎండార్స్ మెంట్ ద్వారా తమకు నకలు ఇంటి పట్టా మంజూరు చేశారు. తమ స్థలంలో షెడ్డు నిర్మించుకొని అందులో జీవనం సాగించాలని నిర్ణయించుకోని వెళ్ళగా మాజీ రౌడీషీటర్ అయిన షేక్ జావీద్ తమ తన అనుచరులతో దాడి చేసి తను వైసీపీ నాయకుడిని 37వ సచివాలయం కన్వీనరన్ గా ఉన్నాడు. ప్రస్తుతం నగర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. ఈ స్థలం అంతా తమదే తన భార్య అయిన బి. మౌనిక పేరుతో 0.03 సెంట్లు డిఫారం పట్టా వున్నాది. సంగాల నారాయణ స్వామితో 0.03 సెంట్ల స్థలం అనంతపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో తన భార్య బి. మౌనిక పేరుతో రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు రిజిస్టర్ చేసి పత్రాలు ఉన్నాయి. స్థలం అంతా తమదే అంటూ దౌర్జన్యం చేశాడు. ఈ విషయంపై అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్ధసారధి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకల్ల నారాయణలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్లు 450–1 (0.46 సెంట్లు), 450–9 (0.21 సెంట్లు)లో మొత్తం 0.67 సెంట్ల సొంత భూమి ఉంది. ఈ భూమిని తమ కుమార్తె సర్వేపల్లి వెంకటరమణమ్మ (భర్త వెంకట సురేష్)కు పసుపు కుంకుమ కింద మనస్ఫూర్తిగా రాసి ఇచ్చాను. కొడుకు కోటేశ్వరరావు ఎటువంటి చట్టపరమైన సంబంధం లేకపోయినా కూతురికి రాసిచ్చిన పొలంలోకి అలాగే అల్లుడు కష్టపడి కొనుక్కున్న సొంత పొలంలోకి కూడా దౌర్జన్యంగా ప్రవేశించి ఇబ్బందులు పెడుతున్నారు. 30 ఏళ్ల క్రితం కష్టపడి కట్టుకున్న సొంత ఇంటిపై కూడా దౌర్జన్యానికి ప్రయత్నిస్తున్నాడు. తనకు తెలియకుండా దొంగ పద్ధతిలో పట్టా పాస్ పుస్తకం (నెం: 539) చేయించి తన పేరు మీద 7.03 సెంట్ల భూమిని అక్రమంగా నమోదు చేయించాడు. కొడుకు దౌర్జన్యాన్ని అడ్డుకోవాలని బాలాయపల్లి తహసిల్దార్ ని, పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పొట్లూరి పద్మజ రాణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.133లోని మొత్తం య.7.45 సెంట్ల వ్యవసాయ భూమి కలదు. సరిహద్దు దారుల సమక్షంలో గతంలో ప్రభుత్వ అధికారులే ఈ భూమి తనదేనని ధృవీకరించారు. కానీ గత 15 ఏళ్లుగా 2.20 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన పొట్లూరి సత్యన్నారాయణ అన్యాయంగా ఆక్రమించుకొన్నాడు. గతంలో ఈ సమస్యపై ఫిర్యాదు చేయగా..గత సంవత్సరం సెప్టెంబరులో సర్వే నిర్వహించి భూమి తమదేనని అధికారికంగా ప్రకటించారు. అయినప్పటికీ ఇటీవల ఈ నెల 4వ తేదీ) ఆక్రమణదారులు మళ్లీ భూమిపై దాడులు చేసి పనులు ఆపేశారు. అదేవిధంగా ఈ నెల 7వ తేదీన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ రాత్రి సమయంలో పొలంలో అమర్చిన మోటారు పీకేసి తీసుకెళ్లడంతో పాటు పైప్ లైన్ కోసివేయడం, డీజిల్ దొంగతనం వంటి దాడులు చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం వరగాని గ్రామానికి చెందిన మణికుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.358–1%దీ%లో య.1.02 సెంట్లు పొలం ఉంది. డ్రోన్ సర్వేలో తమకు 0.05 సెంట్ల తగ్గింది. ఈ భూమి తమ సరిహద్దు దారులకు ఎక్కించారు. దీనిపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావునా తమయందు దయవంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామానికి చెందిన నతానియేలు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చిమటవారిపాలంలో రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 397లో య.2.50 భూమిని బాగు చేసుకోని సాగు చేసుకోని జీవనం సాగిస్తున్నాను. ఈ పొలానికి సంబంధించి పట్టా ఇవ్వలేదు. ప్రస్తుతం జూటు పంట వేశాను. కావునా తమకు పట్టా ఇప్పించి భూమిపై హక్కుల కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం చింతలగుంట గ్రామానికి చెందిన యశోదమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చెంచుగుడి గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 216, 216/1, 216/6 లలో ఉన్న మొత్తం 3 ఎకరాల 50 సెంట్లు భూమి కలదు. ఈ భూమిలో వరి, ఉలవలు, జొన్నలు, కంది వంటి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నాం. పక్క ఊరివారైన బాలుపల్లె గ్రామానికి చెందిన ముకుంద రెడ్డి, అతని తమ్ముడు పురుషోత్తమం అనే వ్యక్తులు భూమి వద్దకు వచ్చి తమ కుటుంబాన్ని దుర్భాషలాడుతూ తిడుతూ భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.కర్నూలు జిల్లా ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామానికి చెందిన రామలక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబరు 122లో య.1.50 సెంట్ల భూమిని తాము దాదాపు 45 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాం. అనేకసార్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఇంతవరకు పట్టా మంజూరు కాలేదు. పట్టా మంజూరు చేయించి ఆన్ లైన్‌లో నమోదు చేయించాలని అభ్యర్థించారు. అలాగే మాంత్రికి గ్రామానికి సంబంధించిన సర్వే నెంబరు 180/15లో మొత్తం 0.50 సెంట్ల భూమికి తమకు గతంలో డి. పట్టా మంజూరు అయింది. అయితే ప్రస్తుతం ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులలో తన పేరు మీద 0.16 సెంట్లు మాత్రమే నమోదై ఉంది. ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నందిగం వెంకటరత్నం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పోలసానపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే155లో మొత్తం 10 ఎకరాలు 03 సెంట్ల భూమి కలిగి ఉన్నాను. గ్రామ సర్వేయరు సర్వే నిర్వహించి తమ భూమి 10 ఎకరాలు 02 సెంట్లు ఉన్నట్లు తమకు అధికారిక సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఆన్‌లైన్ రికార్డుల్లో కేవలం 9 ఎకరాలు 91 సెంట్లే ఎక్కించారు దీని వల్ల మొత్తం 12 సెంట్ల భూమి రికార్డులో తగ్గిపోయింది. అందులో 12 సెంట్లు నా భూమి ఉత్తర సరిహద్దు దారుడు చలసాని శ్రీనివాసరావు భూమిలో పడినట్లు ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. సరిహద్దు దారులు చలసాని శ్రీనివాసరావు, చలసాని దామోదరరావు వారి పత్రాలు పరిశీలించి తమకు రావాల్సిన మిగతా భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు.

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పాపయిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నం. 122 లో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలు నిర్మించి గ్రామ దారిని పూర్తిగా మూసివేశారు. ఎస్ఎస్ మాప్ ప్రకారం అక్కడ ప్రభుత్వ మార్గం ఉన్నప్పటికీ సర్వే రాళ్లు తొలగించి అనధికార నిర్మాణాలు చేస్తున్నారు. దీనివల్ల గ్రామస్థులకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావునా అక్రమ కట్టడాలు తొలగించి సర్వే రాళ్లు పునరుద్ధరించి, ప్రభుత్వ మార్గాన్ని తిరిగి అందుబాటులోకి తేవాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# మళ్లీ సిఎం పీఠంపై
# నితీష్ కుమార్

## కూటమి ఏదైనా ముఖ్యమంత్రి ఆయనే

## 5 పర్యాయాల ఎన్నికలలో 10 సార్లు ప్రమాణ స్వీకారం



**జేడీయూ అధ్యక్షుడు నితీష్ కుమార్ నవంబర్ 20 (గురువారం)న బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు 'టైమ్స్ ఆఫ్ ఇండియా'కు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం పట్నాలోని గాంధీ మైదానంలో నిర్వహించనున్నారని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రధాన్, చిరాగ్ పాస్వాన్, జితన్ రామ్ మాంఝీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇతర ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ఎన్డీఏ అగ్ర నేతలు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారన్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

### ఇతర సుదీర్ఘకాల ముఖ్యమంత్రులు



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడంతో నితీష్ కుమార్ మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమమైంది. భారతదేశంలో అత్యధిక కాలం పనిచేసిన నాయకులలో ఒకరిగా ఆయన తన పదవీకాలాన్ని మరింత పెంచుక నున్నారు. ఇప్పటికే 2000 సంవత్సరంలో ఏడు రోజుల స్వల్పకాలంతో సహా తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నితీష్ కుమార్.. ఇప్పుడు మరొక పదవీకాలానికి సిద్ధంగా ఉన్నారు. అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వారి జాబితాలో నితీష్ కుమార్ ఒక్కరే లేరు. సిక్కిం నుండి నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతి బసు వరకు అనేక మంది నాయకులు అత్యధిక కాలం ముఖ్యమంత్రులుగా పనిచేశారు.

**సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్** ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన 24 సంవత్సరాలు (డిసెంబర్ 12, 1994– మే 26, 2019) ముఖ్యమంత్రిగా పనిచేశారు. దాదాపు 25 ఏళ్లు పాలించి, వరుసగా ఐదు సార్లు విజయం సాధించడం ఆయన ఘనత.

**నవీన్ పట్నాయక్ (ఒడిశా)** చామ్లింగ్‌కు చాలా దగ్గరగా వచ్చారు. ఆయన కూడా దాదాపు 24 సంవత్సరాలు (మార్చి 5, 2000– జూన్ 12, 2024) ముఖ్యమంత్రిగా పనిచేశారు. కానీ చామ్లింగ్ రికార్డును కేవలం నెల రోజుల్లో అధిగమించలేకపోయారు. 2024 ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో ఆయన సుదీర్ఘ పదవీకాలం ముగిసింది.

**పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతి బసు** 23 సంవత్సరాలు (జూన్ 21, 1977– నవంబర్ 5, 2000) ముఖ్యమంత్రిగా పనిచేశారు. భారత రాజకీయాల్లో దిగ్గజమైన ఈయన ఒకసారి భారత ప్రధానమంత్రి పదవిని కూడా తిరస్కరించారు.

**గెగాంగ్ అపాంగ్ (అరుణాచల్ ప్రదేశ్)** రెండు సుదీర్ఘ పదవీకాలాల్లో కలిపి దాదాపు 22 సంవత్సరాలు (జనవరి 18, 1980– జనవరి 19, 1999బీ ఆగస్టు 3, 2003– ఏప్రిల్ 9, 2007) ముఖ్యమంత్రిగా ఉన్నారు.

**లాల్ థన్హావ్లా (మిజోరం)** వివిధ పదవీకాలాల్లో మొత్తం 22 సంవత్సరాలు (1984–1986బీ 1989–1998బీ 2008–2018) ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**కాంగ్రెస్ నాయకుడైన వీరభద్ర సింగ్ (హిమాచల్ ప్రదేశ్)** కూడా అనేక పదవీ కాలాల్లో 21 సంవత్సరాలు (1983–1990బీ 1993–1998బీ 2003–2007బీ 2012–2017) ముఖ్యమంత్రిగా పనిచేశారు.

మాణిక్ సర్కార్ (త్రిపుర) వరుసగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి మొత్తం 19 సంవత్సరాలు (మార్చి 11, 19980 మార్చి 9, 2018) పదవిలో ఉన్నారు.

**ఎం. కరుణానిధి (తమిళనాడు)** ఐదు పదవీకాలాల్లో దాదాపు 18 సంవత్సరాలు (1969–1976బీ 1989–1991బీ 1996–2001బీ 2006–2011) ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు.

**ప్రకాష్ సింగ్ బాదల్ (పంజాబ్)** కూడా నాలుగు పదవీకాలాల్లో మొత్తం 18 సంవత్సరాలు (1970–1971బీ 1977–1980బీ 1997–2002బీ 2007–2017) ముఖ్యమంత్రిగా పనిచేశారు. దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ముఖ్యమంత్రులలో ఒకరిగా కూడా ఆయన గుర్తింపు పొందారు.

బిహార్ అంటేనే హార్రార్.. అనే ఒపీనియన్‌నే మార్చేశాడు.. గోడ మీద పిల్లి, అవకాశవాది అని కొందరు.. రాజకీయ కింగ్ మేకర్ అని మరికొందరు అంటారు. మొత్తానికి అధికారం కోసం ఎవడైతే నాకేంటి? అనే పంథా ఉన్నవాడు. ఒకానొక సమయంలో పీఎం నరేంద్ర మోదీనే ధిక్కరించిన వ్యక్తి నితీష్ కుమార్... ఈయన 1951 మార్చి 1వ తేదీ బిహార్‌లో కవిరాజ్ రామ్ లఖన్ సింగ్, పరమేశ్వరీ దేవీలకు జన్మించారు. 22 ఏళ్లుగా బిహార్‌లో చక్రం తిప్పుతున్న రాజనీతిషుడు. వ్యవసాయం, రైల్వే, రవాణా శాఖాలలో మంచి పోర్ట్‌ఫోలియో కలిగిన వ్యక్తి.

**ఎడ్యుకేషన్..** 1972లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టా బిహార్ కాలేజీ నుంచి పూర్తి చేశారు. బిహార్ ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో పనిచేసిన ఆయన ఆ తర్వాత రాజకీయాల్లోకి మారారు. ఆ తర్వాత నితీష్ మంజు సిన్హాను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఏకైక కుమారుడు నిశాంత్ ఉన్నాడు.


**రాజకీయ ప్రస్థానం..**సోషలిస్టు నేతగా తనను తాను పరిచయం చేసుకున్న నితీష్ కుమార్ ఆ తర్వాత రాజకీయల కోసం సోషలిస్టు సిద్ధాంతాలను వదిలేశారు. 19 సంవత్సరాల బిహార్ రాజకీయ ప్రస్థానంలో 9 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మన దేశంలో బిహార్ రాజకీయాలు భిన్నంగా ఉంటాయి. ఈరోజు శత్రువులు రేపు మిత్రువులుగా మారిపోతారు.. దానికి అనుకూలంగా మారుతూ దేశ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పాడు నితీష్. రెండు జాతీయ కూటములతో దోస్తీ చేస్తూ మన దేశ రాజకీయాల్లో కూడా కింగ్ మేకర్ అయ్యాడు.మొదటిసారి 1977, 1980 లో నితీష్ కుమార్ పోటీ చేసినా గెలవలేకపోయాడు. ఇక 1985లో మరోసారి లోక్‌దళ్ నుంచి పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

**నితీష్ అవసరం :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండు ఊత కర్రల సాయంతో నడుస్తోంది అన్నది అందరికీ తెలిసిందే ఒకటి ఏపీలోని టీడీపీకి ఉన్న 16 మంది ఎంపీల మద్దతుతో, రెండవది బీహార్ లో నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూకి ఉన్న 12 మంది ఎంపీల బలంతో. బీహార్ లో కనుక బీజేపీ ఏమైనా రాజకీయ ప్రయోగాలు చేస్తే కనుక ఆ ప్రభావం కచ్చితంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద పడుతుంది. వ్యూహాలలో నితీష్ ని సైతం ఎవరూ తక్కువ అంచనా వేయడానికి అయితే లేదు. ఆయన తిమ్మిని సైతం బమ్మిగా చేయగలరు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ విషయంలో బీజేపీ ఆచీ తూచీ అడుగులు వేయాల్సి ఉంది.

**బీజేపీ ప్లాన్స్ :** ఆ విధంగానే ప్రస్తుతం బీజేపీ ఆలోచనలు సాగుతున్నాయని అంటున్నారు. బీజేపీ ముఖ్యమంత్రి పదవిని తీసుకుంటే నితీష్ కుమార్ నుంచి ఏ రకమైన సహకారం దక్కుతుంది అన్నది ఒక ప్రశ్న. అందుకే ఆ రకమైన ప్రయత్నాలను ప్రస్తుతానికి పక్కన పెట్టి నితీష్ కుమార్ కే పగ్గాలు అప్పగించే యోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్లుగా చెబుతున్నారు. అయితే బీహార్ లో పాలన మొత్తం తమ అధీనంలో ఉండేలా తమ కనుసన్ననలో సాగేలా మాత్రం బీజేపీ పక్కా ప్లాన్ ని అయితే రెడీ చేస్తోంది.

**ఇవీ బలాలు :** బీహార్ విషయంలో తీసుకుంటే బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఆ పార్టీకి 89 సీట్లు దక్కాయి. జేడీయూకు 85 సీట్లు లభించాయి. ఇక మిత్ర పార్టీలు అయిన ఎల్జేపీకి 19, ఆర్ఎల్ఎంకు నాలుగు సీట్లు, హెచ్ఏఎం(ఎస్) కు అయిదు సీట్లు స్థానాలు లభించాయి. బీహార్ లో సర్కార్ ఏర్పాటు చేయాలీ అంటే 122 మ్యాజిక్ ఫిగర్. ఈ లెక్కన జేడీయూతో సంబంధం లేకుండా బీజేపీ ఇతర మిత్రులను కలుపుకుని సర్కార్ ని ఏర్పాటు చేయాలంటే ఈ బలానికి కేవలం అయిదు సీట్ల దూరంలోనే ఆగిపోతుంది అయితే బీజేపీ తలచుకుంటే ఆ అయిదారు సీట్లను పూడ్చుకోవడం ఏమంత కష్టం అయితే కాదు. కానీ ముందే చెప్పుకున్నట్లుగా నితీష్ కుమార్ ని పక్కన పెడితే అది కేంద్రంలోనే గట్టిగా సెగలూ పొగలూ రేగే చాన్స్ ఉంది. అందుకే ఆయనకే సీఎం పీఠం అప్పగించడం బీజేపీకి అనివార్యమే కాదు, రాజకీయ వ్యూహంలో భాగం కూడా అని అంటున్నారు.





**ప్రమాణస్వీకారం 20న**

2025 నవంబర్ ఎన్నికల్లో కూడా నితీష్ కుమార్ పదవసారి సీఎంగా ప్రమాణం చేయనున్నారు. కానీ, ఆయన పొలిటికల్ హిస్టరీలో ఎప్పుడూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఎన్డీఏ మాత్రం బిహార్లో దూసుకుపోతుంది. మహగట్బంధన్ ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసినా రానురాను ఎన్డీఏ కూటమి బలంగా మారుతోంది.

**గాంధీ మైదానంంలో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు**

పాట్నా జిల్లా మేజిస్ట్రేట్ నాలుగు రోజుల పాటు పాట్నాలోని గాంధీ మైదానాన్ని మూసివేయాలని ఆదేశించారు. నవంబర్ 20 వరకు గాంధీ స్టేడియంలోకి ప్రజల ప్రవేశంపై పూర్తి నిషేధం ఉంటుందని అన్నారు. నవంబర్ 20న గాంధీ మైదానంలో బిహార్ సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. కనుక జిల్లా మేజిస్ట్రేట్ గాంధీ మైదానంలోకి ప్రజల ప్రవేశాన్ని నిషేధించారు. నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారని జేడీయూ నేతలు తెలిపారు. నితీష్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. పాట్నాలోని గాంధీ స్టేడియం వేదికగా బిహార్ లో కొత్త ప్రభుత్వం నవంబర్ 20న కొలువుదీరనుంది. మరోసారి రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన కొనసాగుతుందని జేడీయూ, బీజేపీ నేతలు చెబుతున్నారు.

**బివి రమణ**
**94407 40015**

## ఇలా సిఎంగా...



**ఏడు రోజుల పాటు ముఖ్యమంత్రిగా :** మార్చి 3, 2000న నితీష్ కుమార్ తొలిసారి బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు మరియు అసెంబ్లీలో విశ్వాస పరీక్ష జరగడానికి ముందే మార్చి 10న రాజీనామా చేశారు.

**రెండోసారి :** 2005 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత, ఓబీసీ కుర్మి కులానికి చెందిన నాయకుడు కుమార్ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2000 సంవత్సరంలా కాకుండా నితీష్ కుమార్ పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేశారు (ఫోటో: ఏజెన్సీలు)

**బిజెపితో పొత్తుతో 3వ సారి :** 2010లో, కుమార్ పార్టీ భారతీయ జనతా పార్టీతో పొత్తుతో అధికారాన్ని నిలుపుకుంది మరియు ఆయన మరోసారి ముఖ్యమంత్రి పాత్రను చేపట్టారు. ఈ సంకీర్ణం మొత్తం 206 సీట్లను గెలుచుకోగా, ఆర్జెడి 22 సీట్లను గెలుచుకోగలిగింది. 2014 లోక్‌సభ ఎన్నికలకు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రి అభ్యర్థిగా బిజెపి ప్రకటించిందని చెప్పుకుంటూ నితీష్ కుమార్ 2013లో ఎన్డీఏతో సంబంధాలు తెగిపోయాయి.

**మాంఝీ రాజీనామా తర్వాత నాల్గవసారి :** జితం రామ్ మాంఝీ ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న తర్వాత, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నితీష్ నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికలకు నైతిక బాధ్యత వహించి నితీష్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

**మహాఘట్బంధన్ మెగా విజయంతో 5వ సారి :** 2015లో ఆర్‌జెడీ మరియు కాంగ్రెస్‌తో కలిసి మహాఘట్బంధన్ (మహాఘట్బంధన్) ఏర్పాటు చేసిన తర్వాత నితీష్ కుమార్ ఐదవసారి ప్రమాణ స్వీకారం చేశారు.

**మహాఘట్బంధన్‌ను విడిచిపెట్టిన తర్వాత 6వసారి :** 2017లో మహాఘట్బంధన్‌ను విడిచిపెట్టి, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ తో తిరిగి కలిసిన తర్వాత %జీ%జెడియు చీఫ్ ఆరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బీహార్ బిజెపి సీనియర్ నాయకుడు సుశీల్ మోడీని డిప్యూటీగా నియమించారు.

**2020లో బిజెపి మద్దతుతో నితీష్ 7వ సారి :** 2020లో బిజెపి మద్దతుతో నితీష్ కుమార్ ఏడవసారి ప్రమాణ స్వీకారం చేశారు, తార్కి షోర్ ప్రసాద్ మరియు రేణు దేవి డిప్యూటీలుగా ఉన్నారు. ఆ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీ జేడియు మూడవ స్థానంలో నిలిచింది.

**ఆర్‌జెడ్ మద్దతుతో 8వ పర్యాయం :** ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 2022లో భారతీయ జనతా పార్టీ ( తో తెగతెంపులు చేసుకుని ఆర్‌జెడి మద్దతుతో ఎనిమిదవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, తేజస్వి డిప్యూటీగా బాధ్యతలు చేపట్టారు.

**ఎన్‌డీఏలో చేరి 9వ సారి** : ఆర్‌జెడి కూటమి నుంచి బైటకు వచ్చిన సిఎం పదవికి రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే బిహార్ సీఎంగా నితీష్ కుమార్ మళ్ళీ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బీజేపీ, జేడీయూతో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. నితీష్?తో పాటు డిప్యూటీ సీఎంగా సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు. దీంతో తొమ్మిదవ సారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ కొత్త రికార్డును సృష్టించారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మంది మంత్రులు గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందుస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న సామ్రాట్ చౌదరి ఉపముఖ్యమంత్రిగా నియమించబడ్డారు

# ముగిసిన 'సబల మిల్లెట్స్' టోర్నీ




● తెలంగాణకు మూడు పతకాలు
● రెండు స్వర్ణాలు, ఒక రజతంతో సంయుక్త మూడోస్థానం

బెంగళూరు వేదికగా కర్ణాటక పికిల్బాల్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పికిల్బాల్ ఛాంపియన్షిప్లో తెలంగాణ క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ మూడు పతకాలను ఖాతాలో వేసుకున్నారు. ప్రియా 'సబల మిల్లెట్స్' ఈ టోర్నీకి స్పాన్సర్గా వ్యవహరించింది. ఆదివారం ముగిసిన ఈ పోటీల్లో రెండు స్వర్ణాలు, ఒక రజతంతో తెలంగాణ గుజరాత్తో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలోని 21 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నీలో మహారాష్ట్ర ఎనిమిది పతకాలతో అగ్రస్థానంలో నిలవగా, కర్ణాటక నాలుగు పతకాలతో రెండో స్థానంలో ఉంది.

విజయాలతో మెరిసిన చివరి రోజు :పోటీల చివరి రోజున వివిధ వర్గాల్లో క్రీడాకారులు కింది విధంగా విజేతలుగా నిలిచారు

70ం పురుషుల డబుల్స్: నటరాజ సుబ్రమణియన్ -ఎస్.ఎల్. రాజీవ్ రెడ్డి (తమిళనాడు)
మహిళల డబుల్స్: నోమి అమల్సాద్వివాలా-పెర్ల్ అమల్సాద్వివాలా
అండర్-18 బాలుర సింగిల్స్: ఆర్వి రాజ?న్నా
30ం మిక్స్డ్ డబుల్స్: వి.ఆర్. జాదవ్ -శ్రద్ధ దామిని
ఓపెన్ మెన్స్ డబుల్స్: ఆదిత్యసింగ్ - అర్జున్ సింగ్
50ం మిక్స్డ్ డబుల్స్:కిరణ్ సాలియన్ - శ్రుతి కెవ్రమణి
అండర్-18 మిక్స్డ్ టీమ్లో దేవ్ షా-నాగమోక్ష జంట విజేతలు

జాతీయ పికిల్బాల్ ఛాంపియన్షిప్లో శనివారం జరిగిన పోటీల్లో అండర్-18 మిక్స్డ్ టీమ్ విభాగంలో దేవ్ షా-నాగమోక్ష జంట అద్భుత ప్రదర్శనతో ఛాంపియన్గా నిలిచింది. విభిన్న కేటగిరీల్లో టైటిళ్లు సాధించారు క్రీడాకారులు. రోజంతా జరిగిన పోటీల్లో పలువురు క్రీడాకారులు తమ తమ విభాగాల్లో మెరిసారు. ఈ విజేతలకు కర్ణాటక పికిల్బాల్ సమాఖ్య సబల మిల్లెట్స్ ప్రతినిధులు పతకాలను అందజేశారు. వారెవరంటే

30ం పురుషుల విభాగం: రాహుల్ బెల్వాల్
50ం మహిళల విభాగం: గౌరిక చోప్రా
అండర్-14 బాలికల డబుల్స్:రవణశ్రీ - అశ్రిత
అండర్-12 బాలికల డబుల్స్: అశ్రిత - రితన్యశ్రీ
50ం పురుషుల విభాగం: అఖిల్ మాథూర్
అండర్-16 బాలుర సింగిల్స్: కియాన్
అండర్-18 బాలికల సింగిల్స్: నాగమోక్ష

**సబల మిల్లెట్స్ ఉత్పత్తులకు భారీ స్పందన**

పోటీల్లో సబల మిల్లెట్స్ అందించిన ఆరోగ్యకరమైన చిరుధాన్యాల రెడీ టు ఈట్ పదార్థాలు క్రీడాకారులు, విద్యార్థులు, ప్రేక్షకులు రుచి చూశారు. టోర్నీ వేదిక 'ద స్పోర్ట్స్ స్కూల్' పరిసరాల్లోని అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏరియాలో కూడా సబల ఉత్పత్తులకు మంచి ఆదరణ లభించింది. అన్ని వయసు వర్గాల్లోని క్రీడాకారులు మెరిసిన జాతీయ పికిల్బాల్ పోటీలు ఉత్సాహంగా ముగిశాయి.

**ఏంటీ సబల?**

సబల మిల్లెట్స్ "భారత్ కా సూపర్ ఫుడ్" భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న బ్రాండ్. ఇది రామోజీ గ్రూప్లో భాగం. ఆరోగ్యకరమైన, రుచికరమైన, ఆకర్షణీయమైన ఆహారాన్ని అందించడం దీని లక్ష్యం. శారీరకంగా, మానసికంగా రెండింటికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడాన్ని రామోజీ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ ఆహార పరిశ్రమలో అత్యం టోర్నీకి జాతీయ పికిల్బాల్ టోర్నీకి స్పాన్సర్గా వ్యవహరిస్తోంది.

# ఎస్మె టిపిజిఎల్ గ్రాండ్ ఫినాలేలో

### శ్రీనిధి థండర్బోల్ట్స్తో తలపడనున్న మీనాక్షి మావెరిక్స్



హైదరాబాద్, : ఎస్ మె టిపిజిఎల్ తుది పోరుకు చేరుకుంది, హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రాండ్ ఫినాలేలో మీనాక్షి మావెరిక్స్ మరియు శ్రీనిధి థండర్బోల్ట్స్ తలపడనున్నాయి క్వాలిఫయర్స్ అంతటా ఆధిపత్య ప్రదర్శనలతో రెండు జట్లు ఫైనల్స్లోకి ప్రవేశించాయి. మీనాక్షి మావెరిక్స్ అసాధారణమైన స్థిరత్వాన్ని ప్రదర్శించింది, వ్యాలీ వారియర్స్తో జరిగిన నిర్ణయాత్మక టై బ్రేకర్తో సహా కీలక విజయాలను సాధించింది - క్వాలిఫైయర్ 2లో శ్రీనిధి థండర్బోల్ట్స్ 5.5 పాయింట్ల సంచలన విజయంతో కమాండింగ్ స్టేట్మెంట్ను అందించింది, టోర్నమెంట్లో తమ అధికారాన్ని దృఢంగా స్థాపించింది. సీజన్లోని అత్యంత ఆధిపత్య జట్లలో రెండుఎస్ మె టిపిజిఎల్ కీర్తి కోసం పోటీ పడుతున్నాయి కాబట్టి ఛాంపియన్షిప్ మ్యాచ్ ఖచ్చితత్వం, వ్యూహం మరియు ఉత్సాహభరితమైన పోరాటానికి హామీ ఇస్తుంది. ఎస్ మె టిపిజిఎల్ 2025 టైటిల్ కోసం మావెరిక్స్ మరియు థండర్ బోల్ట్స్ పోటీ పడుతుండగా గోల్ఫ్ ఔత్సాహికులు అద్భుతమైన ముగింపును ఆశించవచ్చు.

# 'సైలెంట్ ఒలింపిక్స్

● విజిల్స్ ఉండవు, తుపాకీ పేలదు! లుసా? ● టోక్యోలో 25వ సమ్మర్ డెఫ్లింపిక్స్
● 100వ డెఫ్లింపిక్స్ వార్షికోత్సవం ● సౌండ్ లేకుండా డెఫ్లింపిక్స్ పోటీలు

ఒలింపిక్స్ అనగానే మనకు వివిధ రకాల పోటీలు గుర్తొస్తాయి. ఆ తర్వాత, దివ్యాంగుల కోసం పారాలింపిక్స్ కూడా జరుగుతాయని మనందరికీ తెలుసు. కానీ, వీటికి సమాంతరంగా, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ గుర్తింపు పొందిన మరో మెగా స్పోర్ట్స్ ఈవెంట్ గత 100 ఏళు ్లగా జరుగుతోందని ఎంతమందికి తెలుసు? అదే 'డెఫ్లింపిక్స్'. పారాలింపిక్స్ గురించి తెలిసినంతగా వీటి గురించి చాలా మందికి తెలియదు. ఈ క్రీడల్లో శబ్దానికి అస్సలు చోటు ఉండదు. విజిల్స్ ఊదరు, రేస్ స్టార్ట్ చేయడానికి తుపాకీ పేల్చరు. అయినా, పోటీలు హోరాహోరీగా జరుగుతాయి. ఇంతకీ ఏంటీ 'సైలెంట్ ఒలింపిక్స్'.

**పారాలింపిక్స్కు, డెఫ్లింపిక్స్కు తేడా ఏంటి?**

చాలా మంది పారాలింపిక్స్, డెఫ్లింపిక్స్ రెండూ ఒకటే అనుకుంటారు, కానీ కాదు. పారాలింపిక్స్ వివిధ రకాల శారీరక వైకల్యం ఉన్న అథ్లెట్ల కోసం. కానీ డెఫ్లింపిక్స్ కేవలం వినపడని, తక్కువ వినపడే వారికి మాత్రమే. ఇది వైకల్యం కంటే, మరొక సాంస్కృతిక సమూహంగా చూస్తారు. ఇందులో పాల్గొనాలంటే, 'మంచి చెవి'లో కనీసం 55 డెసిబెల్స్ () వినికిడి లోపం ఉండాలి. అన్నింటికంటే ముఖ్యమైన రూల్ ఏంటంటే, పోటీల సమయంలో ఎలాంటి వినికిడి యంత్రాలు లేదా కాక్లియర్ ఇంప్లాంట్లు వాడటానికి వీల్లేదు. అందరూ ఒకే స్థాయిలో, కేవలం కంటి చూపుతోనే పోటీ పడాలి.

**రూల్స్ అన్నీ 'సైలెంట్'- విజిల్స్ బదులు జెండాలు!**

ఈ క్రీడల్లో సౌండ్ ఉండదు కాబట్టి, రూల్స్ అన్నీ విజువల్గానే ఉంటాయి. 100 మీటర్ల పరుగు పందెం స్టార్ట్ చేయడానికి తుపాకీ పేల్చరు, దానికి బదులుగా ఫ్లాషింగ్ లైట్స్ వాడతారు. ఆ లైట్ వెలగగానే అథ్లెట్లు పరిగెత్తాలి. ఫుట్బాల్ మ్యాచ్లో రిఫరీ విజిల్ ఊదడు, దానికి బదులుగా జెండా ఊపుతాడు. స్విమ్మింగ్లో కూడా లైట్ సిస్టమ్స్ వాడతారు. "క్రీడల ద్వారా సమానత్వం" అనేది వీరి నినాదం. వీరికి ఉన్న ప్రత్యేక పాలకమండలి లో కూడా అందరూ చెవులు కూడా వినపడని వారే ఉండటం మరో విశేషం.

TOKYO 2025
25TH SUMMER DEAFLYMPICS

**100 ఏళ్ల చరిత్ర- టోక్యోలో ప్రస్తుతం ఇదే హడావుడి!**

పారాలింపిక్స్ కంటే ఈ 'సైలెంట్ గేమ్స్' చాలా పాతవి. వీటి చరిత్ర 1924లో ప్యారిస్లో మొదలైంది. అప్పట్లో వీటిని "అంతర్జాతీయ నిశ్శబ్ద క్రీడలు" అనేవారు. దివ్యాంగుల కోసం మొదలైన మొట్టమొదటి గ్లోబల్ స్పోర్టింగ్ ఈవెంట్ ఇదే. ఇప్పుడు, ఈ నవంబర్ 15 నుంచి 26 వరకు జపాన్లోని టోక్యోలో 25వ సమ్మర్ డెఫ్లింపిక్స్ జరుగుతున్నాయి. ఇది ఈ క్రీడల 100వ వార్షికోత్సవం (శతాబ్ది) కావడం చాలా స్పెషల్. జపాన్ ఈ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం కూడా ఇదే మొదటిసారి.

**టోక్యో 2025, 3000 మంది అథ్లెట్లు!**

ప్రస్తుతం టోక్యోలో జరుగుతున్న ఈ 25వ డెఫ్లింపిక్స్లో 80కి పైగా దేశాల నుంచి సుమారు 3,000 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, ఫుట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్ వంటి మొత్తం 21 క్రీడల్లో వీరు పోటీ పడుతున్నారు. ఈ క్రీడల పట్ల అవగాహన పెంచడానికి, వీటిని అధికారిక టోక్యో 2025 డెఫ్లింపిక్స్ వెబ్సైట్ యూట్యూబ్ ఛానెల్లో లైవ్ స్ట్రీమ్ కూడా చేస్తున్నారు. మన దేశం నుంచి కూడా పెద్ద బృందమే ఈ పోటీల్లో పాల్గొంటోంది. ఒలింపిక్స్ అంటే కేవలం సమ్మర్ గేమ్స్, పారాలింపిక్స్ మాత్రమే సాధిస్తున్న విజయాలు ఎందరికో స్ఫూర్తిదాయకం.

# క్రీడాకారులకు గెలుపుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమే

### క్రికెట్ దిగ్గజం లెజెండ్ రాహుల్ ద్రవిడ్



ఇటీవలి బ్రేక్ ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ ఎపిసోడ్లో, దిగ్గజ క్రికెటర్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ అథ్లెటిక్లుగా తమను తాము తీర్చిదిద్దుకునే సమయంలో తరచుగా విస్మరించబడే ఒక అంశం: ఓరల్ హెల్త్ గురించి మాట్లాడి విమర్శకుల దృష్టిని ఆకర్షించారు. పోటీ ఉన్న క్రీడలో అత్యున్నత స్థాయిలో తన అనుభవాన్ని ఉపయోగించి, 'చిన్న విషయాలకు' ఇప్పుడు శ్రద్ధ చూపడం అనేది శ్రేష్ఠత సాధనను ఎలా నిర్వచిస్తుందో ద్రవిడ్ హైలైట్ చేశారు. క్రీడల్లో అత్యుత్తమ పనితీరును సాధించడంలో, నిర్వహించడంలో నోటి ఆరోగ్యం ఒక ముఖ్యమైన అంశమని త్వరగా గుర్తిస్తున్నారని ధ్రువీకరించారు.ఆధునిక, అధిక విలువ ఉన్న పోటీలలో, విజయం స్వల్ప ప్రయోజనాన్ని లేదా '1% మార్జిన్లను' పొందడంపై ఆధారపడి ఉంటుందని ద్రవిడ్ వివరించి చెప్పారు. శారీరక స్థితికి అంకితభావం ఇప్పుడు అథ్లెట్ శ్రేయస్సు ప్రతి డిటెయిల్కు, ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి విస్తరించిందని ఆయన వివరించారు.ద్రవిడ్ ఎలైట్ గ్లోబల్ క్రీడ ఉదాహరణను ఉదహరిస్తూ, ఎఫ్సీ బార్సిలోనా కోచ్ హన్సీ ఫ్లిక్ తమ అథ్లెట్లకు వారి శారీరక అవసరాలతో పాటు నోటి ఆరోగ్య తనిఖీలను తప్పనిసరి చేశారని గుర్తు చేశారు. ఈ నిర్ణయం నోటి సంరక్షణను ప్రాథమిక పరిశుభ్రత నుంచి పనితీరు ఇంధనంలో ఒక అనివార్యమైన భాగంగా పెంచే పెరుగుతున్న ప్రపంచ ధోరణిని నొక్కి చెబుతుంది. "మీరు దీన్ని తప్పనిసరి అని ఆలోచించరు. కానీ, నేను దాన్ని చదివి, దాని చుట్టూ ఉన్న పరిశోధనలను చదివినప్పుడు, అది పూర్తిగా అర్థవంతంగా ఉంటుంది. మీరు ఒక ప్రొఫెషనల్ అథ్లెట్గా మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటే, మీరు మీ నోటి ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.

# ధనుశ్ శ్రీకాంత్కు బంగారం, రికార్డు




న్యూఢిల్లీ: భారత బధిర షూటర్, తెలంగాణకు చెందిన ధనుశ్ శ్రీకాంత్ డెఫ్ ఒలింపిక్స్లో ప్రపంచ రికార్డుతో పసిడి పతకం నిలబెట్టుకున్నాడు. టోక్యోలో ఆదివారం జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్లో 23 ఏళ్ల ధనుశ్ శ్రీకాంత్ 252.2 ప్రపంచ రికార్డు స్కోరుతో అగ్ర స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో గతంలో అతనే నెలకొల్పిన 251.7 స్కోరును తాజా బధిరుల ఒలింపిక్స్లో అధిగమించాడు. ఇదే ఈవెంట్లో పోటీపడిన భారత సహచరుడు మొహమ్మద్ ముర్తజా వానియా 250.1 స్కోరుతో రెండో స్థానంలో నిలిచాడు. దీంతో ముర్తజా రజత పతకంతో సరిపెట్టుకోగా... దక్షిణ కొరియా బధిర షూటర్ బెక్ సెంగ్హక్ (223.6) కాంస్యం నెగ్గాడు. హైదరాబాద్కు చెందిన శ్రీకాంత్ ఒలింపిక్ పతక విజేత గగన్ నారంగ్కు చెందిన 'గన్ ఫర్ గ్లోరీ' అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ముందుగా 630.6 స్కోరుతో శ్రీకాంత్ ఫైనల్కు అర్హత సాధించగా, ముర్తజా (626.3) కూడా మెరుగైన స్కోరుతో తుది పోరుకు చేరుకున్నాడు. 2022లో కాక్సియస్ డొ సుల్ (బ్రెజిల్)లో జరిగిన డెఫ్ ఒలింపిక్స్లో ధనుశ్ శ్రీకాంత్ వ్యక్తిగత, మిక్స్డ్ టీమ్ ఈవెంట్లలో బంగారు పతకాలు సాధించాడు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్లో మహిత్ సంధు బంగారు పతకం గెలుచుకుంది. ఆమె 250.5 స్కోరుతో రజతం గెలుచుకోగా, సహచర షూటర్ కోమల్ వాఘ్మారె (228.3) కాంస్యంతో సరిపెట్టుకుంది.

**రూ.1.20 కోట్ల నజరానా...**

డెఫ్ ఒలింపిక్స్లో స్వర్ణం గెలుచుకున్న రాష్ట్ర షూటర్కు తెలంగాణ ప్రభుత్వం భారీ నజరానాను ప్రకటించింది. శ్రీకాంత్కు రూ. 1 కోటి 20 లక్షల నగదు బహుమతిని అందజేయనున్నట్లు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఘనత గురించి సమాచారం తెలుసుకున్న శ్రీహరి ఈ ప్రకటన చేశారు.


# బంగారు పతకాలు సాధించింది వీరే

### 15 నుండి 17 వరకు భూటాన్ ఇంటర్ నేషనల్ మాస్టర్ గేమ్స్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భూటాన్ ఇంటర్ నేషనల్ మాస్టర్ గేమ్స్ నవంబర్ 15 నుండి 17 వరకు భూటాన్లోని తింపూ భూటాన్లో జరిగాయి. ఈ క్రీడలలో భాగంగా తెలంగాణకు చెందిన పలువురు బంగారు పతకాలను గెలుచుకున్నారు. విజేతలలో డాక్టర్ వై. రామారావు, వై. శైలజ, ఎం. సత్యాదేవి, ఎం రఘు, ఎం. భాస్కర్ రెడ్డి, భాస్కర్ రావు ఉన్నారు. ఈ క్రీడలలో భారతదేశం తో పాటు భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాలు కూడా పాల్గొన్నాయని ఎంజిఎటి కార్యదర్శి డాక్టర్ వై రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా "భూటాన్ ఇంటర్నేషనల్ మాస్టర్ గేమ్స్" అనేది నవంబర్ 14-17, 2025 వరకు భూటాన్లోని థింపులో జరిగిన ఎస్బికేఎఫ్ 12వ అంతర్జాతీయ గేమ్స్ 2025ని సూచిస్తుంది. సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో "మాస్టర్స్" (30ం) మరియు "స్టూడెంట్స్" (30 ఏళ్లలోపు) వయస్సు లోపు వారు పాల్గొన్నారు. ఇక్కడ వివిధ ఇండోర్, అవుట్డోర్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమం నిన్న సోమవారం నాడు సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు వేడుక తో ముగిశాయి.

# సిన్నర్ ఫైనల్స్ విజయం




నవంబర్ 16 ఆదివారం నాడు ఇటాలియన్ జానిక్ సిన్నర్ కార్లోస్ అల్కరాజ్ను వరుస సెట్లలో ఓడించి ఫైనల్స్ టైటిల్ను నిలబెట్టుకున్నాడు. ఈ ఇటాలియన్ ఆటగాడు ఈ సంవత్సరం అద్భుతమైన పరుగును సాధిస్తూ, బహుళ గ్రాండ్ స్లామ్ టైటిళ్లు మరియు టైటిళ్లను గెలుచుకున్నాడు, కానీ అల్కరాజ్ నిరంతరం అతనికి కఠినమైన సవాలును విసిరాడు. ఇద్దరు ఆటగాళ్ళు కోర్టులో అత్యుత్తమ టెన్నిస్ను ప్రదర్శించడం అభిమానులకు సరైన విందుగా మారింది. కఠినమైన పోరాటం తర్వాత, సిన్నర్ 7-6, 7-5 స్కోరుతో విజయం సాధించి తన టైటిల్ను నిలబెట్టుకున్నాడు.అల్కరాజ్ మొదటి సెట్లో ఆధిక్యంలోకి వెళ్లే అవకాశం వచ్చింది కానీ గోల్ను గోల్గా మార్చడంలో విఫలమయ్యాడు మరియు సిన్నర్ టై-బ్రేకర్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి మొదటి సెట్ను గెలుచుకున్నాడు. రెండవ సెట్లో, అల్కరాజ్ తిరిగి వచ్చే అవకాశం ఉందని సూచించాడు, ప్రత్యర్థి సర్వీస్ను ముందుగానే బ్రేక్ చేశాడు. కానీ, ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు విషయాలను తిరిగి సమం చేశాడు మరియు మ్యాచ్ను గెలవడానికి ఒక సెట్ను కూడా బద్దలు కొట్టాడు.జానిక్ సిన్నర్ చరిత్ర సృష్టించాడు %ఋ్యూ% ఫైనల్స్ 2025 ఛాంపియన్షిప్ మ్యాచ్లో విజయం సిన్నర్ చరిత్రను లిఖించడానికి సహాయపడింది. క్లీన్ విజయంతో, అతను వరుసగా అనేక సంవత్సరాల్లో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా %ఋ్యూ% ఫైనల్స్ గెలిచిన ప్రపంచంలోనే మొదటి ఆటగాడిగా నిలిచాడు."ఇది (ఒక) అద్భుతమైన సీజన్... ఈ సంవత్సరం, నాలుగు గ్రాండ్ స్లామ్ ఫైనల్స్ చేయడం, ఇక్కడికి రావడం, ఇక్కడ గెలవడం, సంవత్సరం చివరిలో ఇంత పెద్ద వరుసను కలిగి ఉండటం అద్భుతంగా ఉంది" అని సిన్నర్ మ్యాచ్ తర్వాత అన్నాడు."కానీ ఎక్కువగా నేను గత సంవత్సరం కంటే మెరుగైన ఆటగాడిని అని భావిస్తున్నాను, ఇది చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. ఇదంతా ప్రక్రియలో భాగం. మీరు పని చేస్తూ, మెరుగైన ఆటగాడిగా ఉండటానికి ప్రయత్నిస్తూ ఉంటే, ఫలితాలు వస్తాయని నేను ఎల్లప్పుడూ చెబుతాను మరియు నమ్ముతాను. ఈ సంవత్సరం అది ఇలాగే ఉంది."ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్పై విజయంతో సిన్నర్ ఈ సంవత్సరాన్ని ప్రారంభించాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్ చేతిలో అతను ఓటమి పాలయ్యాడు కానీ వింబుల్డన్ ఫైనల్లో అతన్ని ఓడించడం ద్వారా అవకాశాలను సమం చేశాడు.రోజర్ ఫెదరర్ మరియు నోవాక్ జొకోవిచ్ తర్వాత ఒక సంవత్సరంలో నాలుగు గ్రాండ్ స్లామ్ ఫైనల్స్ మరియు %ఋ్యూ% ఫైనల్స్లో ఫైనల్ ఆడిన అతి పిన్న వయస్కుడిగా సిన్నర్ నిలిచాడు.

# అఖండ 2- తాండవం నుంచి అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ 'జాజికాయ'

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్స్, ఫస్ట్ సింగిల్ తాండవం అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు సృష్టించాయి. మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. అఖండ2 సెకండ్ సింగిల్ 'జాజికాయ' నవంబర్ 18న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ సాంగ్ అదిరిపోయే డ్యాన్స్ నెంబర్‌గా ఉండబోతోంది. తమన్ థియేటర్స్ దద్దరిల్లే పాటని కంపోజ్ చేశారు. గ్రాండ్ సెట్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లో బాలకృష్ణ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఫ్యాన్స్‌ని అద్భుతంగా అలరించనున్నాయి. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో బాలయ్య ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంది. వైజాగ్ జగదాంబ థియేటర్‌లో గ్రాండ్‌గా జరగనున్న సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి బాలకృష్ణ తో పాటు చిత్ర యూనిట్ హాజరుకానున్నారు. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, సంతోష్ D Detakae సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. 'అఖండ 2: తాండవం' 2, రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# ఆకట్టుకుంటోన్న 'దండోరా'

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 25న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ విడు



దల చేసింది. అసలు టీజర్‌లో దర్శకుడు ఏం చెప్పాడు.. సినిమా ఎలా ఉండబోతుందనే విషయాల కోసం టీజర్‌ను గమనిస్తే.. ప్రేమికుడు ప్రేయసితో మాట్లాడుతూ ఆమెను ముద్దు పెట్టుకుంటా నని అంటాడు. 'ఏం చేద్దామనుకుంటున్నావ్.. పిచ్చిపిచ్చిగా ఉందా' అంటూ ఆ అమ్మాయి రివర్స్ అయ్యే సీన్ కామెడీగా ఉంటుంది. అలా మొదలైన టీజర్‌లో నెక్ట్స్ రెండు పాత్రలను పరిచయం చేశాడు. ఓ పాత్ర సర్పంచ్.. ఈ పాత్రలో నవదీప్ నటించాడు. కూలింగ్ గ్లాసెస్ వేసుకుని అందరూ నమస్కారం పెడుతుంటే తను కూడా వారికి విష్ చేస్తూ దర్పంగా ఉండే పాత్రలో నవదీప్ కనిపించాడు. మరో పాత్రను పరిచయం చేశారు.. అందులో నటుడు శివాజీ కనిపించారు. 'హైదరాబాద్ పో..అమెరికా పో.. యాడికైనా బో.. చస్తే ఇడీకే తేవాలె' అని చెబుతుంటాడు. మేం తంతే లేవనోళ్లు.. అయినొచ్చి గొకితే లేస్తరని ఎందివయా ఇది' అని వెటకారంగా నవదీప్ చెప్పే డైలాగ్.. పల్లెటూర్లు కొన్ని సీన్స్ కామెడీ టచ్‌తో సాగేలా ఉన్నాయి.

# "రాజు వెడ్స్ రాంబాయి" ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు.



**నిర్మాత వేణు ఊడుగుల మాట్లాడుతూ**

ఖమ్మం, వరంగల్ జిల్లాల మధ్య జరిగిన ఓ వాస్తవ ఘటన ఆధారగా దర్శకుడు సాయిలు "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాకు స్క్రిప్ట్ చేశాడు. అతను నా దగ్గర వర్క్ చేస్తుండేవాడు. ఒకరోజు ఈ కథ నాకు నెరేట్ చేశాడు. వినగానే నన్ను కలచివేసింది. పరువు హత్యల గురించి మనం విన్నాం, ఇంకొన్ని విధాలుగా పరువు హత్య ఘటనలు జరగడం చూశాం. కానీ ఇలాంటి దుర్మార్గం ఏ ప్రేమకథ లోనూ జరగలేదు అనిపించింది. ఇది వాస్తవ ఘటన నేపథ్యంగా సాగే సినిమా అయినా దర్శకుడు మెయిన్ స్ట్రీమ్ అప్పీల్ ఉండేలా స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాడు. సినిమా ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది.

ఈ సినిమాకు నేను ప్రొడ్యూసర్ అయితేనే న్యాయం జరుగుతుంది అనిపించింది ప్రొడ్యూసర్‌గా మారాను. అప్పటికే ఈటీవీ వాళ్లు నన్ను ఏదైనా ప్రాజెక్ట్ ఉంటే అసోసియేట్ కమ్మని అడిగారు. నేను "రాజు వెడ్స్ రాంబాయి" మూవీ గురించి చెప్పాను. వాళ్లు ఈ సినిమా చేస్తామంటూ ముందుకు వచ్చారు. ఆ తర్వాత వంశీ నందిపాటి, బన్నీవాస్ లాంటి రెప్యుటెడ్ ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మా మూవీతో అసోసియేట్ అయ్యారు. వీళ్లంతా కలిసి చేతులు కలపడం వల్ల మా సినిమా ప్రేక్షకుల దగ్గరకు సరైన విధంగా రీచ్ అవుతోంది.

ఈ సినిమా ట్రైలర్ లో అమ్మాయిపై హీరో చేయి చేసుకోవడం చూపించాం. వాస్తవ ఘటన ఆధారంగా సినిమా చేసినా, మూవీలో డ్రామా లేకుంటే ప్రేక్షకులకు సినిమాటిక్ ఫీల్ కలగదు. ఈ మూవీలో విషాధకరమైన ముగింపు ఉండదు. ఒక మంచి ఫీల్‌తో థియేటర్స్ నుంచి ఆడియెన్స్ బయటకు వస్తారు. "రాజు వెడ్స్ రాంబాయి" లాంటి సినిమా చూసి కొందరైనా అమ్మాయిల తండ్రులు ఆమె ప్రేమ విషయంలో పాజిటివ్ గా ఆలోచిస్తారని నమ్ముతున్నాం.సినిమాలో ఎక్కడా ఈ ఘటన జరిగిన ఊరు పేరు, బాధితులైన ఆ వ్యక్తుల పేర్లు చెప్పడం లేదు. సురేష్ బొబ్బిలి, నేను, మిట్టపల్లి సురేందర్ ఇండస్ట్రీలో స్ట్రగుల్స్ పడుతున్నప్పటి నుంచి స్నేహితులం. సురేష్ బొబ్బిలి అయితేనే ఇలాంటి రా అండ్ రస్టిక్ స్క్రిప్ట్ కు మంచి మ్యూజిక్ ఇవ్వగలడు అనిపించింది. నేను రూపొందించిన విరాటపర్వం సినిమా కూడా వాస్తవ ఘటనల నేపథ్యంగానే సాగుతుంది. అయితే ఆ సినిమాకు ఏం జరిగిందో ఓపెన్‌గా చెప్పగలం. వారి కుటుంబ సభ్యులు కూడా మా అమ్మాయికి అన్యాయం జరిగిందని బయటకు వచ్చి మాట్లాడారు. కానీ ఈ ఘటన గురించి ఓపెన్‌గా మాట్లాడుకోలేం.

# రాజ్ తరుణ్ "టార్టాయిస్" ప్రారంభం

"పగలు రాత్రి కలవకూడదు అన్నది దైవ నిర్ణయం అయితే, కత్తితో చావును కలపాలన్నది మానవ నిర్ణయం. రాత్రి జరిగే హత్యలకి సాక్ష్యం ఈ చంద్రుడు. వాడు ఎప్పటికి సాక్షిగా రాడు. కష్టాల్లో వున్న వాళ్ళని కాపాడే వాడే కథానాయకుడు. కానీ ఆ కాపాడే వాడే చంపడం మొదలు పెడితే "ప్రశ్విత ఎంటర్‌టైన్మెంట్, ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్, ఎన్ వి ఎల్ క్రియేషన్స్ పతాకం పై రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్‌గా శ్రీనివాస్ అవసరాల ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలో రిత్విక్ కుమార్ దర్శకత్వంలో శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు గార్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "టార్టాయిస్". ఈ చిత్రం హైదరా బాద్ ప్రసాద్ ల్యాబ్‌లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం అయింది. అలాగే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందించగా అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు.



ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ ""టార్టాయిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. చాలా డిఫరెంట్ కథ, దర్శకుడు రిత్విక్ కుమార్ కథ చెప్పిన విధానం చాలా బాగుంది. ఇంత మంచి కథతో వస్తున్నా మా నిర్మాతలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి మరియు రామిశెట్టి రాంబాబు గార్లకి కంగ్రాట్స్. ఈ చిత్రం నా కెరీర్‌కి మంచి కిక్ ఇస్తుంది" అని తెలిపారు.

# ప్రేక్షకుల ముందుకు రానున్న "నా తెలుగోడు"

హరినాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వ నిర్మాణంలో డ్రీం టీం ప్రొడక్షన్స్ పై హరినాథ్ పోలిచర్ల హీరోగా తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నిధి పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ తదితరులలో ప్రేక్షకుల ముందుకు రానున్న "నా



తెలుగోడు". మల్లీ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి శివ సంగీతాన్ని అందించగా రమణ ఎడిటింగ్ చేశారు. చంద్ర బోస్, గడ్డం వీరు ఈ చిత్రంలోని పాటలు రచించారు. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న "నా తెలుగోడు" సినిమాకు సంబంధించిన విషయాలు హరినాథ్ పోలిచర్ల మీడియాతో పంచుకోవడం జరిగింది. నా తెలుగోడు అనే సినిమా షూటింగ్, సెన్సార్ పూర్తిచేసుకుని డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాము. సమాజానికి ఉపయోగ పడే ఒక విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని వెళ్ళాలి అనే ఉద్దేశంతో చేసాము. ఒక సైనికుడు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేస్తారు. వారి జీవితం పై, ఆడపిల్లలను కాపాడటంపై, డ్రగ్స్ నుండి సమాజాన్ని కాపాడే కొన్ని అంశాలను ఈ సినిమాలో చూపించాలి అనే ప్రయత్నం చేశాము. నందమూరి తారక రామారావు వల్ల తెలుగు వారికి మంచి గుర్తింపు వచ్చింది. ఆనయ నాకు ఇన్స్పిరేషన్. అన్నగారి సినిమాలు అంటే చాలా ఇష్టం. నా తెలుగోడు అనే టైటిల్ పెట్టడం గర్వంగా ఉంది. సినిమాల ద్వారా మనం చెప్పాలి అనుకునేది ప్రేక్షకులకు అర్థమయ్యే విధంగా చెప్పొచ్చు అని సినిమా చేశాము.

# డిఫరెంట్ పొలిటికల్, సస్పెన్స్ థ్రిల్లర్ "ఆపరేషన్ పద్మ"

నరేష్ మేడి, రాగ్, రజిత శాండీ, రణధీర్ బీసు, రాఘవ మందలపు, పెద్ది రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఆపరేషన్ పద్మ". ఈ చిత్రాన్ని క్రిషవ్ సినిమాస్, కేవీఎం ఆర్ట్స్ ఎల్ఎల్పీ బ్యానర్స్ పై ఘట్టమనేని అరవింద్ బాబు, రాఘవ మందలపు, రాంబాబు మందలపు నిర్మిస్తున్నారు. కార్తీక్ మందలపు కో ప్రొడ్యూసర్‌గా, కె టి మల్లికార్జున క్రియేటివ్ హెడ్ గా వ్యవహరిస్తున్నారు. కార్తికేయ.వి. దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఆదివారం "ఆపరేషన్ పద్మ" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైలాగ్ రైటర్ ప్రేమ్ రాజ్ ఎనుముల మాట్లాడుతూ - "ఆపరేషన్ పద్మ" సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. డైరెక్టర్ కార్తికేయ నాలుగు మూవీస్ రూపొందిస్తే అందులో మూడు సినిమాలకు నేను డైలాగ్స్ రాశాను. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.



# 'పాంచ్ మినార్' ఫ్యామిలీతో చూడదగ్గ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్



యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. రాశిసింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. డైరెక్టర్ సాయి రాజేష్ ట్రైలర్ ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. నాకు సపోర్టుగా నిలిచిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నిన్న మహేష్ బాబు సినిమా వీడియో చూశాను. అద్భుతంగా ఉంది. అది చూసిన తర్వాత ఇంకా ఏది కూడా ఆనదు అనిపించింది. ఇప్పుడు మా ట్రైలర్ రిలీజ్ చేశాం. కొంచెం ఓపెన్ మైండ్‌తో చూడమని కోరుకుంటున్నాను. చాలా మంచి ఎంటర్టైన్మెంట్ ఇది. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేసి వెళ్లే సినిమా. మా ప్రొడ్యూసర్ మాధవి చాలా పాషన్‌తో తీశారు. గోవింద్ ఈ సినిమాని తన భుజాల మీద వేసుకుని నడిపించారు. డైరెక్టర్ రామ్ చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. అద్భుతమైన డైరెక్టర్ అవుతాడు. శేఖర్ చంద్రతో ఇది నాకు నాలుగో సినిమా. తనతో వర్క్ చేయడం ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది. మా డిఓపి ఆదిత్య అద్భుతంగా ఈ సినిమాను తీశాడు. అజయ్‌కి నేను పెద్ద ఫ్యాన్ని రాశి అద్భుతమైన నటి. తనకి తెలుగు వచ్చు.

# హృదయాన్ని హత్తుకునే ఇండియన్ అనిమేషన్ "కికీ & కోకో"

ఇటీవల అనిమేషన్ చిత్రాలు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఆపాదిస్తున్నాయి. ప్రత్యేకంగా బాలల చిత్రాలు నిర్మించడానికి ఎవరు ముందుకు రావడంలేదు. కాని వారికి అర్థమయ్యేలా వినోదాత్మకంగా చిత్రాలు అందిస్తే తప్పక ఆదరిస్తారు. ఇండియన్ స్క్రీన్‌పై లయన్ కింగ్, అలాద్దిన్, వంటి కొన్ని అనిమేషన్ చిత్రాలు విమర్శకుల ప్రశంసలు పొందుతూ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధిస్తున్నాయి. అంతఎందుకు జూలైలో విడుదల అయిన 'మహా అవతార్ నరసింహ' అనిమేషన్ చిత్రం, పిల్లలని, పెద్దలని విశేషంగా ఆకట్టుకుని రికార్డు స్థాయి వసూల్లతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే! ప్రస్తుతం ప్రేక్షకుల హృదయాన్ని హత్తుకునే ఓ ఇండియన్ అనిమేషన్ సినిమా "కికీ & కోకో" త్వరలో విడుదల కాబోతుంది. ప్రపంచవ్యాప్తంగా ఎల్లలు దాటి, పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కాబోతుంది. పూర్తిగా భారత సినీ ఇండస్ట్రీ నుండి ఇక్కడి సాంకేతిక నిపుణులతో విభిన్న తరహాలో తొలి సారిగా పీ.నారాయణన్ దర్శకత్వంలో రూపొందించిన అనిమేషన్ చిత్రం కికీ & కోకో. ఈ సందర్భాగా దర్శకుడు పీ. నారాయణన్ మాట్లాడుతూ...."ఇది పిల్లలకే పరిమితం కాదు పెద్దల్లోనూ చిన్నప్పటి మధురానుభూతులను మరోసారి గుర్తు చేసే మాయా శక్తి ఇందులో ఉంది. చిన్నారుల వినోదం, విద్యకు కొత్త నిర్వచనం చూపే వినూత్న చిత్రం ఇది. కికీ అనే చాలా ప్రేమికమైన పెంపుడు జంతువు, కోకో అనే చిన్నారి మధ్య ఉన్న అపూర్వమైన బంధాన్ని ఈ చిత్రం చెబుతుంది.



# 'వసుదేవసుతం' నుంచి 'ఏమైపోతుందో' మెలోడీ

బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మాతగా మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను తెరకెక్కిం చిన చిత్రం 'వసుదేవసుతం'. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక రీసెంట్‌గా ఈ చిత్రం నుంచి హీరో ఆకాష్ జగన్నాథ్ రిలీజ్ చేసిన టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు మరో మెలోడీ గీతాన్ని ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ రిలీజ్ చేశారు. 'ఏమైపోతుందో' అంటూ సాగే ఈ పాటకు మంచి మెలోడీ ట్యూన్ ను అందించారు మెలోడీ బ్రహ్మ మణిశర్మ. శ్రీ హర్ష ఈమని అందించిన సాహిత్యం, పవన్-శృతిక సముద్రాల గాత్రం అందరినీ కట్టి పడేసేలా ఉంది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ మధ్య కెమిస్ట్రీ, వారి లవ్ ట్రాక్‌ను అందంగా చూపించారు. ఇక లొకేషన్స్ కూడా ఎంతో సహజంగా కనిపిస్తున్నాయి.





# 'మై డియర్ సిస్టర్' ఫస్ట్ లుక్

అరుళ్ నిథి మమత మోహన్‌దాస్ ప్రధాన పాత్రల్లో "మై డియర్ సిస్టర్" చిత్రాన్ని అద్భుతమైన విజువల్ ప్రొమోతో ప్రకటించారు. ఈ అన్‌స్క్రిప్టెడ్ టగ్-ఆఫ్-వార్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్యాషన్ స్టూడియోస్ ఎప్పటిలానే విభిన్న జానర్స్‌లో కుటుంబం మొత్తం చూడగలిగే నాణ్యమైన సినిమాలను అందిస్తూ తమ ప్రత్యేకతను మరొకసారి చాటుకుంది. అన్నాచెల్లెళ్ళ బంధం ఎన్నాళ్లుగానో ముఖ్యమైన భావోద్వేగ అంశం. పాసా మలర్ నుంచి వేదాళం వరకూ అన్నాచెల్లెల్ల అనుబంధం తరతరాలుగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూనే ఉంది. ఈ ఎమోషన్‌ని మరోసారి ముందుకు తీసుకువెళ్తూ, ప్యాషన్ స్టూడియోస్ "మై డియర్ సిస్టర్" పేరుతో ఓ మనసుని తాకే భావోద్వేగపూరితమైన కథను అందిస్తోంది. ఈ చిత్రాన్ని ప్యాషన్ స్టూడియోస్ సుధన్ సుందరం, గోల్డ్‌మైన్స్ టెలిఫిలిమ్స్ మణీష్ షా కలిసి నిర్మిస్తున్నారు. ఎన్నంగా సార్ ఉంగా సట్టంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ప్రభు జయరామ్ ఈ చిత్రానికి దర్శకుడు. కంటెంట్ బేస్డ్ పాత్రలతో ప్రత్యేకత సాధించిన అరుళ్ నిథి, మల్టీ టాలెంటెడ్ మమత మోహన్‌దాస్ అన్నాచెల్లెళ్ళుగా కనిపించబోతున్నారు. వీరి అనుబంధం సినిమా భావోద్వేగానికి కేంద్ర బిందువుగా ఉండనుంది. ఇటీవల బైసన్ తో సంగీత ప్రపంచంలో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నివాస్ ప్రసన్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. "మై డియర్ సిస్టర్"లో మొత్తం ఏడు పాటలు ఉండగాఇవన్నీ సంగీత ప్రేమికులను ఆకట్టుకునేలా వుంటాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044